REGISTERED No. 1118 Post Box No. 212. Telephone No. 2544.

# ఆంధ్రపత్రిక

# ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ అక్టోబరు నెల 27-వ తేది బుధవారము
(ఈశ్వరనామ సంవత్సరము ఆశ్వయుజ మాసము బహుళ అష్టమి)
MADRAS WEDNESDAY 27th OCTOBER 1937

సంచిక ౧౭౩ No. 173

ఏజంట్లు కావలెను

నుంచి ఆగ్రగణీయమైన బొమ్మలు క్యాలండర్లకు ఆర్డర్లు సంపాదించుటకు గాను ఏజంట్లు కావలెను. రకరకాల డిజైనులు అమెరికా యిండియన్ యింగ్లీషు దృశ్యములు సినిమా తారల బొమ్మలు గలవు. నెలకు 50/-లు సంపాదించుకొనవచ్చును. శాంపిల్ బుక్కు తెప్పించుకొనుడు.

ORIENTAL CALENDAR MFG. Co.
Section (51) P. B. No. 11422, Calcutta.

వసంతకుసుమాకరము

అతిమూత్రము, మధుమేహము, తెల్లకారుమ, జీర్ణసుఖ వ్యాధులను, శుక్లనష్టమును, పోగొట్టును, క్యాటలాగుచితము.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
— ఏలూరు —

జ్యోతిషము.

జనన తేదీ, జనకాల ఘడియలుగాని ప్రస్తుతపు వయస్సుతో 2 అరచేతి ముద్రలుగాని పంపినచో, మీయొక్క రూపలక్షణములు, ఆయురారోగ్యములు, పితృ, మాతృ, సోదర, కళత్ర, సంతానశాపములు, ఉద్యోగము, ధనసంపాదన, మొదలగు 24 ఫలములు, శాస్త్ర ప్రమాణములతో వ్రాసి రు 2-4-0 అక్కు వి. పి గా పంపబడును. మా పవారీ, 1 సంవత్సర ఫలములకు రు 1-4-0 5 ప్రశ్నలకు 1-4-0. కేటలాగు వుచితము.
ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురము కొత్తపేట పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
No. 1.

ఆర్గనాన్

అను
హోమోపతి సిద్ధాంతశాస్త్రము.
వెల. రు 3-0-0
అనువాదకులు:—డాక్టర్ నరసింహశాస్త్రి కామేశ్వరరావు, హెచ్. యస్. డి ఆంధ్ర హోమోపతి సంఘమువారి ఆధిపత్యమున ప్రచురింపబడిన సుప్రసిద్ధ తెలుగుగ్రంథము. ఈగ్రంథము తించి ప్రతి వ్యక్తియు శాస్త్రీయమైనచికిత్స నేర్చుకోవచ్చును. ఆర్గనా 6-వ ప్రచురణకు తెలుగు.
వలయువారు:— గ్రామపునర్నిర్మాణ హోమోపతి దాతవ్యాలయము, ఆం మూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఫోల్డింగు అండు బాక్సు కెమేరా



పవరుగల లెన్సు అమర్చబడినది. చేతకానివారుగూడ ఫోటోలు దీయవచ్చును. నిరుద్యోగులు రోజూకు రు. 5/-ల వరకు సంపాదింపగలరు. ఫిలింకార్డు, ఫ్రేము, కెమికల్సు, వాడు విధము తెలుపు పుస్తకము ఉచితము. ఫోల్డింగు కెమేరా రు 4-0-0 బాక్సు కెమేరా నెం. 2, రు. 2-12-0 నెం. 1 రు. 3-12-0 లు. ప్యాకింగు పోస్టేజి వేరు.
NATIONAL TRADING Co.,
P. O. Beadon St., Calcutta.

మానసోల్లాసినీ మాత్రలు
30 మాత్రలు రు 0-10-0
బొ॥ స్టుఖర్చులు రు. 0-9-0
జలసులభము! గుణ మధికము!
శరీరములో తక్కువధర్మముచే కలిగిన వైద్యశాస్త్రరహస్య రహస్యాలను విద్యావృతము. అజీర్ణము, అతిది, అపులింతలు, అగ్నిమాంద్యము, అతిజాడ్యము) పెక్కిళ్లు, పళ్ళాంగములయందు అలక్షియము, పిర్కలు, పార్శ్వపుబలు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగు తానియందు కలిగిన కొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు తెచ్చును.
ఈ మాత్రలు మేహవాత కొప్పులను పెంటనే తూర్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుధర కొమధ మగుటచేత సమతాంసక్రియ యని చెప్పవచ్చును. ఒక్కసారి వాడినమాత్రన నిజము తెలియగలదు.
లిదువారూ:—
ఆయుర్వేద వైద్యనిలయము, ఎలుపట్టు, నిదుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యాంజనము

"పాగరొప్పు సూర్పు నడ్డెడు
నెగరొప్పును గొప్పరోగ మెలసిన నెంతే
జిగురొప్పు నిన్ను నిడఁ బా
యఁగ రొప్పవె? దానిహేల నమృతాంజనమా!"

సర్వామృతము
రిజిస్టర్డు

మధుమేహము, అతిమూత్రము, పాండువు, పక్షవాతము, గుండెవ్యాధులు, ఉన్మాదము. అజీర్ణము, నరముల బలహీనత, నంజు మొదలగు మహావ్యాధులను గూడ శీఘ్రకాలములోనే శాంతింపజేయును. బలవర్ధకౌషధములలో అద్వితీయమైనది. 1 సెలకు 1 తులం రు 4-0-0 లు.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి,
బెజవాడ.
2

మా సక్సెస్ పాలసీ మూలముగా.....

మీ కుమారునకు-
అతనికి 21 యేండ్ల వయసు వచ్చునప్పటికి వైద్యపరీక్ష లేకుండ, లాభములతో గూడిన ఎండోమెంటు పాలిసీ చౌకగా లభించును.

ఇంతేకాకుండ మీకు గూడ
అతడు ఎదుగుచుండగా మీకు సంపూర్ణముగా భీమారక్షణము యేర్పడును. రేట్లు మొదలైన పూర్తి వివరములు గల కరపత్రములకు వ్రాసి తెప్పించుకొనుడు.

నేషనల్ యిన్సూరెన్సు కంపెని లిమిటెడ్.,
నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగ్సు,
యెస్ప్లనేడ్, మదరాసు.

ఆంధ్రవాఙ్మయ సూచిక
(ముద్రితాముద్రితగ్రంథముల పట్టికలు)

ఈ పుస్తకము ౧౯౩౭-వ సంవత్సర చివరనరకు అచ్చయిన తెలుగుపుస్తకముల పట్టిక ఒకటి, ఆ పుస్తకములు వ్రాసినవారి పట్టిక ఒకటి, విషయానుబట్టి విభజించి ఆయా విభాగపు క్రింద వచ్చిన పుస్తకముల పట్టికలు, ఇంకా కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు లైబ్రరిలోను, తంజావూరు సరస్వతీ లైబ్రరిలోను, చెన్నపురిమున ఓరియంటల్ లైబ్రరిలోను ఉండే వ్రాతపుస్తకములలో ఇప్పటికి అచ్చుకాకుండ ఉన్న తెలుగుపుస్తకముల పట్టికలును, ప్రత్యేకము అకారాదిగా ఉన్నవి. ఆంధ్రవాఙ్మయ యవనికోద్ధరణరూపమయిన ప్రకాశపులపీఠిక ౧౦౦ పుటల పరిమితి గలది యీ పుస్తకమున ఉన్నది.
తెలుగు భాషలో పుట్టిన పుస్తకములకు, వానిలో ఈ పుస్తకము ఎయినప్పటికి అచ్చయినవానిని, కానివానిని తెలిసికొనుటకు ఈ సూచిక చాల ఉపయోగకరము.
భారతిసైజు పుస్తకము, పుటలు ౬౨౦, మంచికాగితములు.
వెల రూ. ౧-౦-౦ మాత్రమే.
ఆంధ్రగ్రంథమాల,
నెం. 7, తంబుశెట్టివీథి, మదరాసు.

ఇండో కమర్షియల్ బ్యాంక్
లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: మాయవరం. సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.

| | |
|---|---|
| అనుమతి పొందిన మూలధనము | రు. 25,00,000—0—0 |
| జారీచేసి, చందావేయబడినది | ,, 14,37 500—0—0 |
| చెల్లించిన మూలధనము, రిజర్వులు | ,, 12,86,594—14—0 |
| పెట్టుబడి సొమ్ము | ,, 171,00,000—0—0 |

లోకల్ ఆఫీసులు:
ఆర్మీనియన్ వీధి, చైనాబజారు, మాంబలం, మైలాపూరు, ట్రిప్లికేను.
బ్రాంచీలు:

| | | | |
|---|---|---|---|
| అనకాపల్లి | కరైకుడి | సేలం | తిరుపత్తూర్ |
| అనుదాలవలస (వికాకోల్ రోడ్) | కుంభకోణము | సియాలి | తిరువూర్ |
| చిదంబరము | మధురై | షేవకేట | తిరువారూర్ |
| కంశీవరము | పాలఘాటు | తాడేపల్లిగూడెం | తిరుచునాపల్లి |
| యేలూరు | పుదుకోట్టై | తంజావూరు | టూటికోరిన్ |
| యీరోడు | బరంపురం | తిరునల్వేలి | విజయనగరం |
| | | | విజయవనగరము |

భవాని, గోబిచెట్టి పాల్యం, పార్వతీపురం, సాలూరు
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము నిర్వహింపబడును.
మదరాసు. 9-7-1937.
యస్. యన్. యన్. శంకరలింగఅయ్యర్,
మేనేజింగ్ డైరెక్టరు.

Dr. Paul's Vim Pills Will Keep You Young, Active & Strong!
Rs. 2 per Phial. Treatment for 15 days.
Sold by all Leading Chemists.

దోవదొరకినది
కండపుష్టి, బలము, ఆరోగ్యము, నరములపటుత్వము, వీర్యవృద్ధికలిగించునది ఈశ్వర్గ్ర రత్న పురుష తేజ్యాయి మాత్రమే. ఇచ్చా 1-0-0.
ఈశ్వరఫార్మసీ, పాలకొల్లు 1

క్షయారిష్ట తేజ్యము
వాత దగ్గు, కఫము, ఉబ్బసము, జ్వర మొదలగువాటిని ఖండించును. డబ్బి 1 కి రు 1-0-0. వి. పి. 0-7-0. పి. శి. ఏ అండ్ కో,
(8) ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

ఆయుర్వేదవైద్యశాలల యజమానులకు ఆయుర్వేదవైద్యపత్రికలయందు

కొక్కోకము
64 చిత్రపటములతో 280 పేజీలు గల పెద్ద పుస్తకము ధర 1-0-0. పోస్టు ఖర్చులు అ. 5. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు గలవు. మహారాజ బుక్ డిపో, 18 బీటు, జి. టి. మదరాసు.

కావలెను.
డిస్ట్రిక్టు మేనేజర్లుగా పనిచేయుటకు సమర్థులైనవారు కావలెను. రు 3000/-లకు పైగా వరుమానము లభించును. క్లాక్ యన్యూటెన్సు స్కీము ప్రత్యేక విశేషము. 35-36 లో 12% చొప్పున యున్యూటీ 36-37 లో 15% చొప్పున యున్యూటీ డివిడెండు డిక్లేరు చేయబడినది.
వివరములకు:— కురుక్షేత్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ. (3

పెనుగంటి
నరముల బలము మీద దివ్యమూలము
ఉపయోగించు విధానము
197

శ్రీదుర్గా కళామందిరము
బెజవాడ.
28-10-37 గురువారము మొదలు
కమలా మూవిటోన్‌వారి హిందీ టాకీ
మోహకల్లోలము
MAJNU - 1935
మిస్ ముక్తార్ బీగం, అమీరుబీగం, వగైరా నటించిరి.

1-11-37 తేది సోమవారం మొదలు
గోల్డెన్ యీగిల్ మూవిటోనువారి హిందీటాకీఫిల్ము
నవయౌవనము

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు
వారి యపూర్వప్రచురణములు
వైయ్యాకరణపారిజాతము:— వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రిగారు, ఆంధ్రవిశ్వకళాపరిషత్పండితులు. (వెల రూ 3-0-0)
ఇందు తద్భవశబ్దములందలి వైకృతపద్ధతులకు శబ్దతత్వశాస్త్రానుకూలము లగు నుపపత్తులు విపులముగ రూపొందినవి. ప్రాతిశాఖ్యులలోని విషయములం జేర్చి యాంధ్రభాషావర్ణోత్పత్తి చరిత కవి యెట్లుపయోగించునో స్పష్టముగ తెలుపబడినది. అనుస్వారతత్వము, రేఫ, కకలరేఫ నిర్ణయము మొదలగునవి ద్రావిడభాష లన్నిటితోడ పోల్చి సరిచూపబడినవి.
సంగమేశ్వరక్రోడమ్ (సంస్కృతము)- జగదీశుని సిద్ధాంతలక్షణం- కర్త: జి సంగమేశ్వర శాస్త్రిగారు. (వెల రూ 0-12-0)
ఈ గ్రంథములయొక్క ప్రతులను తదితర ప్రచురణములయొక్క పూర్తి వివరములు రు తలయువారు: ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు, వాల్తేరు, అని వ్రాయుడి. (2)

# రాయలసీమ ఆంధ్రదేశంలో సగము-భాగము

## వారి సంపూర్ణసహకారం లేనిదే మనకోరిక సిద్ధించదు

### డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి అభిప్రాయము

(మా ప్రత్యేక ప్రతినిధి)

బెజవాడ, అక్టోబరు 26:—

నేటిదినము మధ్యాహ్నము 2 గంటలకు ఆంధ్రమహాసభ దుర్గాకళామందిరమున తీర్మానములపై చర్చజరుప కోటిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమయ్యెను. నిన్నటిదినము వచ్చిన ప్రముఖులందరూ ఈదినవ కేర్కొనబడినవారు కూడ నేటిదినము సభనలంకరించిరి:—అసెంబ్లీసభ్యులు మాగంటి బాపినీడు, కె. వరదాచారి, రామకృష్ణరాజు, కళా వెంకటరావుగార్లు, ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు యం. తిరుమలరావుగారు, ఉన్నవ లక్ష్మీనారాయణ, ఎన్. వి. యల్. నరసింహారావు, దంటు సుబ్బారావు, కరణం రామస్వామిచౌదరి, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, అత్మకూరి గోవిందాచారి, శనివారపు సుబ్బారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, జి.వి. పున్నయ్యశాస్త్రి, పిల్లలమర్రి ఆంజనేయులు, నాదిలాల గోపాలకృష్ణయ్య, కేతి చలపతి మున్నగువారనేకులు సభకువచ్చియుండిరి. మందిరమంతయు ప్రేక్షకులతోను ప్రతినిధులతోను క్రిక్కిరిసిపోయెను.



### విషయనిర్ణయసభ

నిన్నటిదినము రాత్రి 9 మొదలు 12 గంటలవరకు చల్లపల్లి రాజాగారిభవనమున విషయనిర్ణయ సభ సమావేశము జరిగినది. రాష్ట్రనిర్మాణము విషయమున రాయలసీమప్రతినిధులు తమకష్టములను ఇబ్బందులను వివరించి వాటిని సమన్వయ మొనర్చు తీర్మానమును గావింపవలెననికోరి, డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు ఒకవిపులమగుతీర్మానమును తయారుచేసిరి. ఈ వక తీర్మానము తయారుచేయునప్పటికి 12 గంటలయ్యెను. ప్రతినిధులు తమతీర్మానములు అధ్యక్షునకు పంపవలయుననియు, అధ్యక్షుడు తనకు అవసరమగు తీర్మానములను సభలో చర్చకు చేర్చి మిగిలిన తీర్మానములను స్థాయిసంఘమువారికి వదలివేయవలయుననియు విషయనిర్ణయ సభయందు తీర్మానింపబడెను.

### కీర్తిశేషులైనవారిసంస్మరణ

నేటిదినము మధ్యాహ్నము మహాసభ ప్రారంభమగుటకాగానే అధ్యక్షుడు ఈక్రింది తీర్మానము సమర్పించిరి.

ఆంధ్రప్రముఖులగు త్రియుతులు నెమలి పట్టాభిరామారావు, డాక్టరు సుబ్రహ్మణ్యం, పింజల సుబ్రహ్మణ్యంశెట్టి, మోటర్ల రామచంద్రరావు, గోనాల రామమూర్తి, చల్ల శేషగిరిరావు మున్నగువారి మరణమునకు ఈ సభవారు విచారము తెలుపుచున్నారు." సభ్యులందరును లేచి నిలిచికొని తీర్మానమును ఆమోదించిరి.

### రాష్ట్రతీర్మానము

పిమ్మట అధ్యక్షుడు లేచి ఇట్లు చెప్పిరి:—

ఆంధ్రరాష్ట్రనిర్మాణము విషయమై చర్చ సలుపవలయునను ముఖ్యోద్దేశముతో ఈ మహాసభ సమావేశపరుపబడినది. నిన్నటిదినము రాత్రి కూడ విషయనిర్ణయసభలో ఒకరాష్ట్ర తీర్మానము గురించియే సమగ్రమగు చర్చ సంభవించినది. నేడు కూడ రాష్ట్రతీర్మానమునకే ప్రాముఖ్యమివ్వవలయునని నా ఉద్దేశము. వ్యవధియున్న ఇతర తీర్మానముల పైచర్చ జరిపెదము లేకున్న వాటిని స్థాయిసంఘమువారికి పంపెదము. ప్రధానతీర్మాన ముపపాదింపవలయు నని డా॥ పట్టాభి సీతారామయ్యగారిని కోరుచున్నాను.

### పట్టాభిసీతారామయ్యగారు

సభ్యుల కరతాళధ్వనులు చెలరేగ డాక్టరు పట్టాభిసీతారామయ్యగారిక్రింది తీర్మానము నుపపాదించిరి:—

తీర్మానమునుపపాదించుచు డా॥ పట్టాభిసీతారామయ్యగారిక్రింది విధమున ఉపన్యసించిరి.

ఆంధ్రరాష్ట్రంవిషయమై మాట్లాడడం చర్విత చర్వణంగావుంటుంది. ఎందుకంటే ఈఉద్యమం 1913 సంవత్సరం ప్రారంభమైనది. అన్ని ఆంధ్ర జిల్లాలలోను కనీసము రెండు పర్యాయములు ఈ సభలు జరిగినవి. అన్ని సభలలోను ఆంధ్రరాష్ట్ర నిర్మాణ తీర్మానముపై సమగ్రమగు చర్చలు జరిగి అన్ని సభలు యిందుకు ఈ తీర్మానం ఆమోదింపబడినది. సాధారణంగ ఒకకొత్త ఉద్యమము ప్రారంభమైనదంటే ప్రథమదశలో ఇతరులు దానిని అనుమానంతో చూస్తారు. కొంతకాలం జరిగినపిమ్మట దానిని వేళాకోళం చేస్తారు. అనుమానం వేళాకోళాలను సమర్థించుకొని ఉద్యమం నిలవబడినంటే దానిని నిరోధించడానికి ప్రతిహాలోద్యమాలు లేవదీస్తారు. ఇది ప్రపంచంలో లక్షణం. ఇప్పుడు ఈముూడోస్థితిలో మనఉద్యమం వున్నది. మొదటిరోజులలో మన ప్రతిపత్తులు మన ఉద్యమానిని ఆక్షేపించుచు ఆంధ్రులంటే ఎవరు అని ప్రశ్నించారు. నేను ఆంధ్రుడను అని చెప్పుకొనే ప్రతిమనిషీ ఆంధ్రుడని గర్వపడే ప్రతివ్యక్తి ఆంధ్రుడని నేనుచెప్పేవాడిని. క్రమేణ ఈ ఉద్యమంపాకింది. కాని ఈ 25 సంవత్సరాల ఫలితంగ నిర్మింపబడిన ఈసౌధం కొన్నిలోపాలున్నాయి. మనరాయలసీమ సోదరులలో కొంతమంది అనుమానాలు భయాలు తెలుపుచున్నారు. వారిభయాలను తొలగించి వారికి తృప్తికలుగజేసి మాకు సమానభాగం రాలేదని ఈ ఉద్యమము ప్రారంభించడం లేదు. మనజాతికాసాభివృద్ధికయి యీఉద్యమం ప్రారంభింపబడినది.

### రాయలసీమలో సభజరుపవలెను

ఈ తీర్మానమున సూచింపబడిన ఉపసంఘమువారు తగునూదసలను గావించిన పిమ్మట రాయలసీమలో త్వరలో అవగా ఒకటి రెండు మాసములలో ప్రత్యేక ఆంధ్రమహాసభను సమావేశపరచి రాయలసీమవారి సంపూర్ణామోదముతో రాష్ట్రవిభజన తీర్మానము గావింపవలసియున్నది. (కరతాళధ్వనులు)

### హరిసర్వోత్తమరావుగారు

పిమ్మట గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు తీర్మానమును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—

మొదటినుండియు రాయలసీమలో ఒకపక్షం వారు ఈ ఉద్యమానికి వ్యతిరేకం వుండేవారు. నేను వారి వైఖరిని ఆక్షేపిస్తూ ఆంధ్రరాష్ట్రోద్యమము ఆంధ్రులందరికి క్షేమంకలుగజేయునని యు రాయలసీమవారే నాయకత్వం వహించి ఈఉద్యమము జరుపవలెననియు, అట్లుచేయజాలకున్న ఉద్యమము పాగించుచున్న ఉత్తరసర్కారు వారికి అడ్డుపడకూడదనియు చెప్పుచుండెడివాడను. రాయలసీమవారు స్వశక్తిపై ఆధారపడి తమబలమును వృద్ధిచేసికొనినరాష్ట్రి మేర్పడిన పిమ్మట తమసీమకు కావలసిన అవసరములను సంపాదించుకొనవచ్చునని నా అభిప్రాయము. కాని నిజమాలోచించిన పరాక్రమశాలి ప్రజలు నాయకులు రాయలసీమ విషయమై కొంత ఉపేక్ష, ఉదాత్తత చూపుటవల్లనే ఈ ప్రతిహాలోద్యమమునకు కొంత బలమేర్పడినది. కాని నిన్న నేను జరిగిన ఈసభనుచూస్తే ఒకవిధమగు హృదయపరివర్తనం ఏర్పడిన దని స్పష్టమగుచున్నది. కేవలము తీర్మానాలతో గాక, క్రియయందు ఈపరివర్తనమును ప్రకటింపవలెనని కోరుచున్నాను. ప్రభుత్వమువారు ఖద్దరుకై 2 లక్షలు గ్రాంటు ప్రత్యేకించియున్నారు. ఈమొత్తములో ఎక్కువభాగము రాయలసీమ ప్రజలకు చేరునట్లుగను ఆవిధమున వారి దారిద్ర్యము కొంతవరకైనను తీరునట్లుపట్టుబట్టుటకు మన విధిమని హెచ్చరించుచున్నాను. రాయలసీమలో వయోజన విద్యను వ్యాపింపజేయ ప్రభుత్వమువారు పూనుకొనునట్లు మీరు ఒత్తిడి కలుగజేయవలెను. ఆంధ్రరాష్ట్రం సిద్ధించినతర్వాత మనలో మనము మనతగాదాలు పరిష్కరించుకొనవచ్చునని యు, రాష్ట్రపంపాదనకై సర్కారులవారు రాయలసీమవారు కలసిపనిచేయవలయునని విన్నవిస్తూ నా ఉపన్యాసం ముగిస్తున్నాను.

### న్యాపతిసుబ్బారావు

పిమ్మట న్యాపతి సుబ్బారావుపంతులుగారు ఉపన్యసించిరి. మొపలికంటి తిరుమలరావుగారు సుబ్బారావుగారు చెప్పిన వాక్యములను సభవారికి విడ్డగచెప్పి వినిపించిరి:—పంతులుగారు ఈ క్రిందివిధమున ఉపన్యసించిరి:—

నేను ఈసభకు మాట్లాడవలెననే ఉద్దేశంతో రాలేదు. ఈసుహృత్సంఘాన్ని చూచి ఆనందించవలెననే ఉద్దేశంతో వచ్చినాను. రాష్ట్రసమస్య విషయమై అధ్యక్షుడు డాక్టరు పట్టాభిగారు సమగ్రంగా చెప్పినారు ఉద్యమం ప్రారంభించి ఇప్పటికి 25 సంవత్సరాలైనది. ఇంకా మన ఈప్సితం నెరవేరలేదు. ఇందులకు కారణము ఆలోచించాలి. 1914సంవత్సరము బెజవాడలో జరిగిన రెండవ ఆంధ్రమహాసభలో నేను ఇట్లా చెప్పాను "రాయలసీమ చిత్తూరుకలసి ఏకీభావంతో ఈఉద్యమాన్ని సాగిస్తేగాని మనమురాష్ట్రం పొందలేము. రాయలసీమలో (లీచ్చి) స్థాపించవలెను. గొప్పప్రచారము చేయవలెను"అని నేను చెప్పియుంటిని. ఇంతవరకు ఆపని జరుగలేదు. అప్పుడు మనజిల్లాలలో ఉత్సాహం ఆజిల్లాలలో ఉపేక్ష వుండేది. విశ్వవిద్యాలయము ఎక్కడ వుండవలెను అనే విషయంలో ప్రథమమున మనకు, వారికి తగాదా ఏర్పడినది. అనంతపురాన విశ్వవిద్యాలయం ప్రధాన స్థానంగ వుండవలెనని నేను మరికొందరు మిత్రులు చెప్పినాము. సెనేటులో కూడ ఇదేవిధంగ తీర్మానం ఆమోదింపబడినది. అయితే బెజవాడ రాజమహేంద్రవరం విశాఖపట్నం గుంటూరు మున్నగుప్రదేశములవారు వివాదపడ్డారు కడకు విశాఖపట్నం కేంద్రస్థానంగ ఏర్పడింది. రాయలసీమవారిని తృప్తిపరచాలంటే వారితో సంప్రదించి వారి కోరికలను అంగీకరించి వారిని మన వైపునకు త్రిప్పుకోవలెను. కాంగ్రెసువారు అధికారానికి వస్తే ఈ సమస్య పరిష్కార మవుతుందని అందరు తలచిరి. కాని కాంగ్రెసు మంత్రుల నడతచిహ్నాలు చూస్తే ఈ ఆశ అంకురించినట్లు చెప్పవలసియున్నది. (కరతాళధ్వనులు) కావున మనమంతా కలిసి స్వయంశక్తిపై ఆధారపడి గట్టి ప్రయత్నం చేయవలసియున్నది. మంచి తరుణంలో ఈ సభ చేశారు మనందరు గట్టి ప్రయత్నం చేయవలెనని కోరుచున్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని నా కళ్లారచూడవలెనని నాకుకోరిక వున్నది.

### రామకృష్ణరాజుగారు

మద్రాసు అసెంబ్లీసభలో గుంటూరు ప్రతినిధి యగు రామకృష్ణరాజుగారు ఇట్లు ఉపన్యసించిరి:—

ఆంధ్రోద్యమం ప్రారంభమైనది మొదలు నేను యథాశక్తి ఉద్యమంలో పాల్గొనుచుంటిని కాని ఇప్పుడు ఈ విషయమై కొంత ప్రతికూలాభిప్రాయం తెలుపవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. రాష్ట్రోద్యమం ప్రారంభించడానికి ఇది తగిన సమయము కాదని పండితులంటున్నారు. మనము స్వాతంత్ర్య సంపాదనయందు నిమగ్నులమై స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట రాష్ట్రం విషయమై ఆలోచింపవచ్చునని ఈ 15 సంవత్సరాలు ఉపేక్షచేసితిమి. ఇప్పుడుకూడ మన ప్రధానలక్ష్యము స్వాతంత్ర్యమసుటచే ఇట్టి ఉద్యమములపై మరదృష్టిని మరల్పుట ఉచితమా యని ప్రశ్నించుచున్నాను. అసెంబ్లి కాంగ్రెసుపక్షంలో నాయకత్వం విషయమై కొంత మనస్పర్థలు ఏర్పడినప్పుడు ప్రకాశంగారు గొప్పత్యాగం చూపి ఏకగ్రీవంగ రాజగోపాలాచారిగారిని నాయకులుగ ఎన్నుకోవలెనని మాకందరకు హితబోధగినారు. ఇప్పుడు అసెంబ్లీలో కాంగ్రెసు పక్షమువారు ఎట్టి భేదములేక ఒకజట్టుగ పనులు జరుపుచున్నారు. ఈ ఉద్యమము లేవదీస్తే అసెంబ్లీ కాంగ్రెసు పక్షములో కొంత భేదాభిప్రాయం చీలికలు ఏర్పడవచ్చును. మనస్పర్థలు ఏర్పడవచ్చును. కావున ఈ ఉద్యమానికి ఇది సమయంకాదని అభిప్రాయం తెలుపుచున్నాను.

### కొండ వెంకటప్పయ్యపంతులుగారు

పిమ్మట కొండ వెంకటప్పయ్యపంతులుగారు మాట్లాడుచు ఇట్లుచెప్పిరి:— ఈవిషయమై నిన్నరాత్రి చాల చర్చ జరిగింది. మళ్లీ ఇవాళ చర్చ ప్రతిపాలాభిప్రాయాలు ప్రకటింపబడునని నేను తలవలేదు. రామకృష్ణరాజుగారు రాష్ట్రంపట్ల ద్వేషం లేదని మీరు గమనింపవలెను. ఇది సమయం కాదేమో అని సందేహం తెలిపారు.

రాజుగారు చిత్తూరుసభలో రాష్ట్రనిర్మాణతీర్మానం నెగ్గించినవారిలో ఒకరు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత రాష్ట్రం విషయమై ఆలోచించవచ్చునని ఈ 15 సంవత్సరాలు ఈ ఉద్యమము విషయమై మనము ఉపేక్షచూపినమాట నిజమే, కాని ప్రస్తుతం మనకు కొంతవరకు రాష్ట్రస్వాతంత్ర్యం ఇవ్వబడడం చేత ఇప్పుడేగట్టిగ ఈ ఉద్యమంజరపడం అవసరమని సూచిస్తున్నాను. ఇప్పుడు ఏర్పడిన శాసనసభలు ప్రభుత్వంకొంతవరకు ప్రజాప్రాతినిధ్యము గల ప్రభుత్వం. సామాన్యప్రజలు ప్రభుత్వవిధానం నిర్ణయించడం నిజమైన ప్రజాయుత్తప్రభుత్వ లక్షణం. కావున భాషాప్రయుక్తరాష్ట్రము లేర్పడుట అత్యవసరమని సూచించుచున్నాను.

### ఈడుపుగంటి వెంకటరత్నమ్మగారు

పిమ్మట ఈడుపుగంటి వెంకటరత్నమ్మగారు తీర్మానమును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—

రాజకీయమహాసభతో ఆంధ్ర మహాసభను ముడిపెట్టుటవల్ల ఈ 15.సంవత్సరములకాలము వ్యర్థమైనది. ఓడ్రులు ప్రత్యేకరాష్ట్రం సంపాదించుకొన్నారు. మనము యథాప్రకారస్థితిలో వున్నాము. భాషను ఆధారముగగైకొని రాష్ట్రాలని నిర్మించవలయునని సిద్ధాంతం కాంగ్రెసుపక్షమువారు, జస్టిసుపక్షమువారు అంగీకరించియున్నారు. బొబ్బిలిరాజుగారు లండనుకువెళ్లి ఆంధ్రరాష్ట్రం అవసరం అనివాదించి మద్రాసుకువచ్చి ప్రధానమంత్రికాగానే ఆంధ్ర రాష్ట్రంవిషయమై అభిప్రాయంమార్చుకున్నారు. ఇప్పుడు కాంగ్రెసుమంత్రులుకూడ అదేవిధంగ చెప్పుతున్నారు. ఇప్పుడు తొందరలేదు. ఫెడరేషనువచ్చినపిమ్మట రాష్ట్రవిషయం ఆలోచించవచ్చునని సాంబమూర్తిగారు చెప్పారు. సాంబమూర్తిగారు అన్నిత్యజించిన మహాబుషులనుటచే వారి కినూట చెల్లింది. సామాన్యులైన మనము ఆభావంతో పూరకుండలేము. అధికారానికి రాగానే అభిప్రాయములు మారుతుంది అను విషయము మనకు బాగుగ తెలుసునైనది. కావున మద్రాసు అసెంబ్లీ సభ్యులు ఈవిషయమై గట్టిపట్టుదల చూపి అవసరమైనచో పార్టీనాయకులను ధిక్కరించి రాష్ట్రనిర్మాణమునకై తీర్మాన ముపపాదించవలెనని కోరుచున్నాను. అవసరమైనచో ఆంధ్ర జిల్లాల ప్రతినిధులు ఈసమస్యవిషయమై తమ సభ్యత్వములకు రాజీనామా ఇచ్చి మరల ఎన్నికలయందు ఈసమస్యను ప్రధానాంశముగ ప్రకటించి పోటీచేయ సిద్ధపడవలెనని హెచ్చరిస్తున్నాను. (కరతాళధ్వనులు) ఇది శాసనసభయందలి ఆంధ్ర జిల్లాల ప్రతినిధులకు పరీక్షా సమయమని సూచిస్తున్నాను.

పిమ్మట కనిగిరివాస్తవ్యులగు పాచ్చామియాగారు తీర్మానమును బలపరస్తు నాయకులు మహామ్మదీయులను ఉద్యమంలో చేరదీసికొనవలయునని చెప్పిరి.

### పప్పూరి రామాచారిగారు

పిమ్మట అనంతపురం వాస్తవ్యులును సాధన పత్రికాసంపాదకులగు పప్పూరి రామాచారిగారు తీర్మానమును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—

ఇంతవరకు ఉపన్యాసాల నిచ్చినవారు తియ్యని మాటలు చెప్పినారు. అవి మీకు పానకంలాగ వుండెను. ఇప్పుడు ఆపానకంలో మిరియం కలుపుతున్నాను. రాయలసీమవారు ఆంధ్రరాష్ట్రానికి ప్రతికూలంగ ఒక ప్రతీతి బయలుదేరింది. రాష్ట్రం వద్దనే వారు. మాలో ఎవ్వరు లేరు. కాని ఉపన్యాసములతోను తీర్మానాలతోను రాష్ట్రం వస్తుందని మీరు తలవకూడదు. రాయలసీమ ఆంధ్రరాష్ట్రానికి ఒక రెక్క అని మీరు గ్రహించవలెను. రాయలసీమవారు సర్కారులవారు కలసి ఏకీభావంతో పనిచేయకపోతే మనకు రాష్ట్రం సిద్ధించదు. అప్పుడు మంత్రుల ఆక్షేపణ ప్రతికూలం ఎంతమాత్రము పొగదు. మేము మీతో చేరకపోతే రాష్ట్రం రాదు. ఈ సభలో మీ బలం అధికంగా వుండడంవల్ల ఈ తీర్మానం ఇక్కడ నెగ్గవచ్చు. కాని రేపు రాయలసీమలో జరిగే సభలో తీర్మానం నెగ్గకపోతే ఏమీ లాభం వుండదు. ఇప్పటికే రాయలసీమలో కొన్ని జిల్లా బోర్డులు మునిసిపాలిటీలు మరికొన్ని సంస్థలు ఆంధ్రరాష్ట్రానికి ప్రతికూలంగా తీర్మానములు గావించినవి. కావున రాయలసీమవారి అభిప్రాయం మీరు తెలిసికొని వారికి తృప్తికలుగజేస్తేగాని మీ కోరిక ఎన్నటికిని ఫలించదు. రాష్ట్రం రాష్ట్రం అంటారేగాని నిజమాలోచిస్తే ఆంధ్ర రాష్ట్రం Geography మీరు తెలియదని చెప్పవలసియున్నది మీలో ఎంతమంది పిస్టిరైస్తైన మా దేశానికి వచ్చారని ప్రశ్నిస్తున్నాను. మాదేశం చూడనివారు మాదేశప్రజల కష్టాలు ఏమి గ్రహించగలరు? ఈ విధంగా రాయలసీమవారికి సర్కారులవారికి ఎట్టి అన్యోన్యసంబంధాలు లేకుండడంవల్ల ఈ భేదాలు ఏర్పడుతున్నాయి. విశ్వవిద్యాలయము అనంతపురంలో ఏర్పడియుంటే మీ విద్యార్థులు అచ్చటికి రావడం పోవడంవల్ల ఈ లోటు కొంతవరకు తీరి వుండేది. నిజంగా విశ్వవిద్యాలయంకేంద్రస్థానం విషయంలో రాయలసీమకు అన్యాయం కలిగింది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర ప్రధానగరమువిషయమును ఇతర విషయములందును ఇట్టి అన్యాయమే జరుగుతుందేమో యని మాకు భయం. కేవలము తీర్మానాలతో లాభం లేదు. ఏనుగులమీద ఊరేగింపులు జరపడంతో లాభంలేదు. నిజంగ మీ హృదయం మారినట్లుగ మాకు నిదర్శనం కనపడవలెను. ఇంతవరకు జరిగిన విషయాలవల్ల మాకు ఈ భయం అనుమానం కలుగుతూవుంది. ఆంధ్రరాష్ట్రంఏర్పడి శాసనసభ ఏర్పడితే ప్రతినిధులసంఖ్య ఏర్పరచడంలో అన్యాయం జరుగుతుందేమో అని భయం కలుగుతూవుంది. మాసీమ విస్తీర్ణం అధికముగవున్న మీకంటె జనసంఖ్య తక్కువ. జనసంఖ్యకుపట్టి ప్రతినిధుల సంఖ్యను నిర్ణయిస్తే మీరు 90 మంది వుంటే మేము 10 మంది వుంటాము. కావున విశ్వవిద్యాలయము, రాష్ట్ర ప్రధానగరము, శాసనసభలలో ప్రాతినిధ్యము ఈ మూడు విషయాలనుగురించి ఒకవిధమగు కట్టుబాటు పద్ధతి కొనడం అవసరం. ఈ విషయాలలో మీరు పరస్పరం ప్రవర్తించి మాసీమ వాస్తవ్యులకు తృప్తి కలుగజేస్తే ఈ ఉద్యమం అఖండముగ విజయం చెందుతుంది.

### ఆలిబేగ్‌గారు

అసెంబ్లిసభ్యులగు ఆలిబేగ్‌గారు తీర్మానమును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—

నేను బడ్జెటు చర్చ సమయమున ఒకతీర్మాన ముపపాదించి ఆంధ్రరాష్ట్రనిర్మాణ సమస్య చర్చకు తెచ్చాను. ప్రధానమంత్రిగారు ప్రత్యుత్తరమిస్తు కొత తీర్మానం పంపదర్భమున ఈ విషయం చర్చించడం తప్పని చెప్పారు. నేను కాంగ్రెసు పక్షమునకు చేరనివాడను గనుక వారట్లా చెప్పారని తలచాను. కాని ఇటీవల ప్రధానమంత్రిగారు రాజనుగారు గావించిన ప్రకటనలను చూస్తే ఈ సమస్యవిషయమై వారి వైఖరి ప్రతికూలంగా వున్నదని స్పష్టమగుచున్నది. మన దేశంలో వచ్చే ఆదాయం మనకు తోచినవిధముగ ఖర్చుపెట్టుకొనే హక్కు ప్రతివారికి యుండవలెను. ఈ సిద్ధాంతాన్ని కాంగ్రెసువారు ఆమోదిస్తున్నారు. కావున మద్రాసు శాసనసభలోవున్న కాంగ్రెసుపక్షమువారు ఈవిషయమై వెంటనే పట్టుదలవహించి ఇండియా గవర్నమెంటు చట్టమున సూచింపబడిన విధానమునను పరించి కార్యాచరణకు గడంగవలయునని కోరుచున్నాను. ఎంత త్వరలో పని జరిగిన అంత త్వరలో మనము రాష్ట్రమును పొందగలము.

ఇప్పటికే ఈ తీర్మానముపై ఎక్కువగ చర్చ జరిగినదనియు, కావున తీర్మానముపై సమ్మతులు తీసికొనవలయుననియు ఒకసభ్యుడు సూచించెను. కేవలము ఆంధ్రరాష్ట్రనిర్మాణమువిషయమై చర్చ సలుప ఈసభ సమావేశపరుపబడినదనియు, ఇంకను పలువురు మాట్లాడ కుతూహలులై యున్నారనియు, అందరు మాట్లాడుట కవకాశ మివ్వవలయునని తన ఉద్దేశమనియు అధ్యక్షులు చెప్పిరి.

### పాపన్నగుప్తగారు

పిమ్మట మదనపల్లి వాస్తవ్యులగు పాపన్నగుప్తగారు తీర్మానమును బలపరచుచు రాయలసీమజిల్లాలు బీదజిల్లాలనియు కొంతకాలమువరకు రాయలసీమవారికి కొన్ని సంరక్షణలు ఇవ్వవలయునని యు చెప్పిరి. ఆంధ్రపత్రిక, జనవాణి పత్రికలు రాయలసీమవారి కోరికలను బరచుచున్నదరికి.

పిమ్మట కల్లూరి సుబ్బారావుగారు ఉద్రేకపూరితమగువిధమున గంభీరముగ ఉపన్యసించుచు పాలిమేరయం దున్న సోదరులను ఉపేక్షచేయకూడదనియు త్వరలో రాయలసీమలో జరుగనున్న మహాసభలకు వేలకువేలుగ సర్కారులవారు వచ్చి తమ పక్షాభావమును ప్రకటింపవలయు ననియు చెప్పిరి.

శ్రీయుత గద్దె రంగయ్యనాయుడుగారు మాట్లాడుచు రాయలసీమవారి కోరికలను ఆదరించి వారికి తృప్తికలుగజేయవలయు ననిరి.

విద్యార్థి జాస్తి నారాయణగారు, నాదిలాల గోపాలకృష్ణయ్యగారు పరసింహదేవర సత్యనారాయణగారు ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు రాధాకృష్ణయ్యగారు, రామచంద్రరావుగారు అసెంబ్లిసభ్యులు కె. వరదాచారిగారు తీర్మానమును బలపరచుచు మాట్లాడిరి.

ఈదినమున దాదాపు 4 గంటలకాలము సమగ్రమగు చర్చ జరిగినపిమ్మట పట్టాభిగారు ఉపపాదించిన తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

### పట్టాభిగారికి సన్మానము

మూర్తి సూర్యనారాయణశాస్త్రిగారు ఇచ్చిన రెండు ఖద్దరుశాలువలను రంగయ్యనాయుడుగారు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారికి సమర్పించి సన్మానించిరి. అద్వితీయమగు నేర్పుతోను సామర్థ్యముతోను పట్టాభిగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘపు అధ్యక్షతను నిర్వహించుచున్న విధమును రంగయ్యనాయుడుగారు ప్రశంసించిరి.

సభ ఇంకను జరుగుచున్నది.

* * *

## తీర్మానములు

### ఆంధ్రరాష్ట్ర సమస్య

"భారత దేశములోని 15 భాషలు వాడుకలో ఉన్న ప్రాంతములవారికి సాహిత్యమును, పరిపాలనమును తగినన్ని సౌకర్యము లొసంగు రాష్ట్రీయ స్వపరిపాలనమునై ఆధారపడు భారతజాతి ఫెడరేషన్ జయప్రదముగా సాగునను గట్టి నమ్మకము ఈ సభవారికి గలదు" అను తీర్మానమును సభలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ఉపపాదించి:

ఆంధ్రుల సాహిత్యము, నాగరికత, కళలు, విద్య, సౌభాగ్యము, పరిపాలనా సామర్థ్యము వృద్ధిలోనికి రావలెనిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము చెంటనే ఏర్పడవలెను.

విస్తీర్ణము, జనభాగ, రెవిన్యూ, స్వయంపోషణశక్తి-మున్నగు లక్షణము లన్నియు మదరాసు రాష్ట్రములోని తెలుగు జిల్లాలకు గలవు. తెలుగు జిల్లాల నన్నిటిని ఒకటిగా చేర్చిన ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పడుటకు అవకాశమున్నది.

ఇట్టి అవకాశము ఇరువరలో లభింపనందులకు ఈ సభవారు విచారమును వెల్లడించుచున్నారు. రాయలసీమవారు, తదితర ప్రాంతములలోని తెలుగువారు తమ పూర్వుల గొప్ప ఆశయములను జ్ఞప్తియందుంచుకొని తమతోటి ఆంధ్రులతో కలసిమెలసి ఆంధ్రుల అభివృద్ధికి తోడ్పడవలెనని ఈసభవారు కోరుచున్నారు:—

### విశ్వవిద్యాలయసమస్య

రాయలసీమమిత్రులు తమజిల్లాలను ఆంధ్ర విశ్వవిద్యాలయమున చేర్చుకొనవలసినదని కోరినందులకు ఈసభవారు వారిని అభినందించుచున్నారు. ఈసందర్భమున సంగతిసందర్భములను విచారించుటకు ఉపసంఘమును నియమించిరి.

### శాసనసభ్యులకు హెచ్చరిక

(ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము ఏర్పాటు చేయవలెనని కోరుచు మదరాసు శాసనసభ్యులు శాసన

(5-వ పేజి చూడుము)

## ఆంధ్రవిశ్వవిద్యాలయము-రాయలసీమ

(కల్లూరు సుబ్బారావుగారు)

ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి రాయలసీమ నానాటిమంత్రివర్గమువారు విడదీయడము, అందుమూలముగా ఆంధ్రుల ఏకత్వమునకు భంగము కలుగడము, అన్ని విషయములలోను రాయలసీమ వెనుకబడడము, మదరాసు విశ్వవిద్యాలయములో నీ ప్రదేశ మధ్యమస్థానమున నుండడము మొదలయిన విషయములను గురించి అందరును ఎరిగియే ఉన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరి ఉన్నన్నిదినములు రాయలసీమ కళాశాల ప్రథమ స్థానము నాక్రమించి ఉండేది. ఇప్పుడు మదరాసు విశ్వవిద్యాలయములో దానిని గురించి ఆలోచించేవారే లేరు. ఈ విషమ పరిస్థితులు రాయలసీమ లోని వారిలో అనేకులకు మనస్తాపమును లిగిస్తున్నవి. తూర్పుటాంధ్రులు కూడా యీ స్థితిగతులవల్ల కష్టతరమైన అనర్థాలను గ్రహించినారు. అందు చేతనే రాయలసీమను ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేర్చవలసినదిగా ఆంధ్ర సెనేటువారు రెండు సార్లు తీర్మానము చేసి ఉన్నారు. కాని అప్పటి రాజకీయపరిస్థితులవల్ల వారితీర్మానము ఫలకారి అయినది కాదు. కాని ఈవిషయమై ప్రయత్నములో మాత్రము పెద్దలు విడిచిపెట్టలేదు. ఆంధ్రులఐక్యమువల్ల రాయలసీమకు మేలుకలుగుతుందన్నమాట నిర్వివాదాంశము. తెలుగువారిలో తెలుగువారే చీలికలనేర్పరుచుకొంటే తక్కినవారు మనవంక చూస్తారనే మాట కల్ల అని కడచిన కొలదిసంవత్సరములలోని వృత్తాంతములవల్ల చక్కగా విశద మయింది.

కాని రాయలసీమకు ఆంధ్ర విశ్వవిద్యాలయములో ప్రత్యేక సౌకర్యములు లేకపోతే అది యే విశ్వవిద్యాలయములో నుంటేనేమి అనేఅభిప్రాయము కొంతమందికి లేకపోలేదు. ఈ జనాభిప్రాయమును గమనించి రాయలసీమ పౌరుడయిన జైన్‌ఫాన్సెలరగు మ. రా. రా. డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు రొక కమిటీనేర్పాటు చేసినారు. ఆకమిటీసభకు హాజరయినవారు, 1. డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు, 2. లక్కరాజు సుబ్బారావుగారు, బి. ఎ., బి. ఎల్., ఎమ్. ఎల్ సి. సిండికేటుమెంబరు, 3. రావుసాహేబు డి. ఎస్. శర్మగారు, ఎమ్. ఎ. ఎల్. టి, రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాలు, 4. మిర్జాహస్సన్ అలీ ఇస్పహానీ సాహేబు గారు, బి. ఏ. బి. ఎల్. 5. కె. కోటి రెడ్డిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి, బార్ ఎట్‌లా, ఎమ్. ఎల్. ఎ., 6. టి. యస్. రామకృష్ణారెడ్డిగారు, ఎమ్. ఎల్. ఏ. 7. ఎస్. శంకరరెడ్డిగారు, బి. ఏ., బి. ఎల్. ఎం. ఎల్. సి., 8. కల్లూరు సుబ్బారావుగారు, ఎం. ఎల్. ఎ., 9. కస్తూరి శేషగిరిరావుగారు, ఎం. ఏ, బి. ఎల్. ఈ కమిటీ ఆంధ్రజిల్లాలలోని అన్నిటికి ప్రతినిధిగా ఉన్నదనుటకు సందేహములేదు. వీరు తమలో తాము చర్చించుకొని రాయలసీమ ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేరుటకున్న, ఈక్రింది ప్రణాళిక ననుసరించి ఆకార్యము జరుగకున్న మద్రాసు శాసనసభవారి యెదుట ఉంచడానికి సిఫారసు చేసినారు. ఈకమిటీవారు చేసిన సిఫారసులను గురించి రాయలసీమవారు తెలుసుకొని తమ ఆమోదమును తెలియజేస్తే ఈవిషయమై కృషిచేసేవారికి సహాయకారిగా ఉండగలదనే ఉద్దేశముతో ప్రకటించడ మైనది.

1. వైద్యకళాశాలల లోనికిని, ఇంజనీరింగు కళాశాలలలోనికిని, పశువైద్యకళాశాలల లోనికిని, వ్యవసాయ కళాశాలలలోనికిని ఆంధ్రులకు, పశ్చిమాంధ్రులతోగూడ న్యాయమైన ప్రదేశములు దొరకుచున్నవి. కాబట్టి దానినిగూర్చి విచారించ నక్కరలేదు. ఇప్పుడు మన విద్యార్థుల కీవిషయమై యిబ్బంది యేమియును లేదు. అన్ని జిల్లాలలోని విద్యార్థులకును న్యాయముగనే ఆయా కళాశాలలలోనికి ప్రవేశము చిక్కుచున్నది. కాబట్టి పశ్చిమాంధ్ర జిల్లాలు ఆంధ్ర విశ్వవిద్యాలయములో జేరుటవల్ల పశ్చిమాంధ్ర విద్యార్థుల కీసౌకర్యము లేవిధముగను గొఱవడవు.

పశ్చిమాంధ్ర జిల్లాలలోని కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయములో జేర్చినట్లయితే వాత్తేరులో నేర్పబడుచున్న విద్యల నభ్యసించుటకు మద్రాసులోగాని, దక్షిణ ఇండియాలోగాని యున్న కళాశాలలలోనికి ప్రవేశము గలుగుటలో కష్టముండవచ్చును. ఈ కష్టమును తొలగించుటకు నిప్పుడు లేనట్టిన్ని, ఏ విశ్వవిద్యాలయమునకయిన పునాదివంటిదన్ని అయిన విద్యలను శీఘ్రముగ నేర్పాటు జేయవలయునని ఈ కమిటీవారు ప్రభుత్వమువారికి సిఫారసు చేయుచున్నారు. వెంటనే ఏర్పాటు చేయవలసిన విద్యా విషయము.

1. భౌతిక శాస్త్రములు.
2. గృహతంత్రమును నేర్పు కళాశాల. ఇందలి విద్యార్థినులకును, నుపాధ్యాయినులకును తగిన వసతి గృహములు.
3. సంస్కృతమునకును, దక్షిణప్రాచ్యభాషలకును సంబంధించిన శాఖ,
4. ఇంగ్లీషు (ఆనర్సు) శాఖ,

గృహతంత్ర కళాశాల యందు చేరు నట్టి విద్యార్థినుల సంఖ్య చాల తక్కువగ నుండును. కాబట్టి విద్యా బోధకును, పరిశోధనా గారమునకును, వసతిగృహము మొదలయిన వానికిని అగు వ్యయము ప్రధానమైన శాస్త్ర కళాశాలకు స్త్రీలకళాశాల సమీపములో నుండుటవలన చాల తగ్గును. గృహతంత్రమునకును, శాస్త్ర కళాశాలలకును దగ్గఱ సంబంధ మున్నది. ఈ స్త్రీలకళాశాలలో సంఖ్య యెక్కువగ నుండుటకు ఇంటర్మీడియట్, బి. ఏ. తరగతులు గూడ నుండవలెను.

2. అనుభవమునకును, వృత్తులకును ప్రాముఖ్యమిచ్చునట్టి విద్యలు పేద వారైన పశ్చిమాంధ్రపు జిల్లాలవారికి అత్యావశ్యకములు. కాబట్టి అనంతపురములో వెంటనే యొక యుపాధ్యాయుల కళాశాల ఏర్పఱుప బడవలెనని ఈ కమిటీవా రభిప్రాయపడుచున్నారు. ధన సౌకర్యముల ననుసరించి అక్కడనే యొక వ్యవసాయ కళాశాలను గూడ నేర్పరుప వలెను. జలాధారము తక్కువగ నున్న ప్రదేశములలో పుష్టికరమగు నాహారము నిచ్చు పంటల నెట్లు పండించుట అను విషయమై వ్యవసాయ పరిశోధన కావలసి యున్నది కాబట్టి ఈ ప్రదేశములో వ్యవసాయకళాశాల స్థాపన మత్యావశ్యకము.

3. ఉపాధ్యాయుల కళాశాల యొకముఖ్యమైన ఇప్పటి అనంతపురం కళాశాలలోను, ఇంటర్మీడియట్ బి. ఏ. తరగతులలో వృత్తివిద్యలను సాంకేతికవిద్యలను చేర్చుటగూడ అంతముఖ్యమైనది. ఆంధ్రవిశ్వవిద్యాలయ చట్టములో వ్యవసాయము, ఇంజనీరింగు, వాణిజ్యము, పశ్వేమొదలైనవానికి ఇంటర్మీడియట్ పరీక్షకు అంగీకరింపబడినవే. భరతవర్ష విద్యాపద్ధతిలో నిట్టివిద్యలను శీఘ్రముగ నభివృద్ధి చేయవలెననియు నివి చాల వాంఛనీయము లనియు, నేడ్లకు కమిషను వారు సిఫారసు చేసియున్నారు. ఇంటర్మీడియట్ తరగతిలో ననేకవిధములను సాంకేతికవిద్యలనుచేర్చుట యాంధ్రులందరికిని, ముందు ముఖ్యముగ పశ్చిమాంధ్రులకును నత్యావశ్యకము.

ఇప్పుడు ఇంటర్మీడియట్ తరగతిలో నొక్క పర్లాకిమిడి కాలేజిలోమాత్రము వ్యవసాయమైచ్ఛికవిషయముగ జేర్చబడియున్నది. తక్కిన కళాశాలలలో ధనాభావముచేతయీవృత్తివిద్యలకును, సాంకేతిక విద్యలకును స్థానము లేకున్నది. యూనివర్సిటీ కాలేజీవారు సహజముగ 'ఆనర్సు' పోస్టుగ్రాడ్యుయేటు విద్యనుగూర్చి మాత్రము శ్రద్ధవహించుచున్నారు. విద్యాపద్ధతిలోగల ఈ గొప్పలోపమును ఒక గవర్నమెంటువారి కళాశాలామూలమున దీర్చవలసి యున్నది. ఈ కార్యమునకు అనంతపురము తక్కినస్థలములకన్న ఎక్కువగ దగియున్నది. ఇంటర్మీడియట్ తరగతిలో గృహతంత్రమును ఒకవిషయమున చేర్చుట కాంధ్రవిశ్వవిద్యాలయము వారు సౌకర్యములను కల్గింతురు. కాబట్టి అనంతపురములో ఇంటర్మీడియటు తరగతిలో గృహతంత్రశాఖ నేర్పాటు చేయవచ్చును.

ఈ విద్యాలయములన్నియు విద్యార్థులచే నఖిలపింపబడు ననియు, సకలాంధ్రులయూ ముఖ్యముగ పశ్చిమాంధ్రులయు ప్రధానావశ్యకత లిందు మూలమున జేకూరగల దని కమిటీవారు తలచుచున్నారు.

వాత్తేరులోనున్న ఆనర్సు, పోస్టుగ్రాడ్యుయేటు విద్యల యభివృద్ధికొఱకు కేర్పాటుచేయబోయే విద్యార్థివేతనము విషయములో పశ్చిమాంధ్ర విద్యార్థులకు గొన్నింటిని తప్పక యివ్వవలెను.

(4) అనంతపురములో ఆంధ్రవిశ్వవిద్యాలయము న్యాయకళాశాలను స్థాపింపవలెను.

(5) చట్టము ప్రకారము జరుగవలసిన రెండు "సెనేట్" సభలలోను ఒక్కటి యనంతపురములో జరుగవలె నని యీకమిటీవా రభిప్రాయపడుచున్నారు.

(6) "రిజిష్టర్డ్‌గ్రాడ్యుయేట్సు" వర్గమునుండి సెనేటుకు ఎన్నుకొనబడువారి సంఖ్య 15 నుండి 22 కు హెచ్చించవలయును. వీనిలో పదిస్థానములు పశ్చిమాంధ్ర జిల్లాలవారులకు ప్రత్యేకింపవలెను.

(7) పశ్చిమాంధ్ర జిల్లాలలోని స్థానికసంస్థలకు ఆంధ్ర సెనేటుకు ఎన్నుకొనుప్రత్యేక సౌకర్యము లేర్పఱుపబడవలయును.

ఈ సలహాలను పశ్చిమాంధ్రనాయకు లంగీకరించినయెడల నీవిషయమై గవర్నమెంటువారు తగినచర్య తీసికొనుటకును, విశ్వవిద్యాలయచట్టమును పై సూచనల కనుగుణముగ మార్పుచేయుటకును చర్య తీసికొనబడును.

పై ప్రణాళికను గురించి పశ్చిమాంధ్రనాయకులు తమ యభిప్రాయములను, రాయలసీమ యభివృద్ధిని మనసులో నుంచుకొని నాకు వ్రాసిన యెడల వీలునుబట్టి వానిని ప్రకటింతుము. ఇదిగాక ఈ నవంబరు 6 వ తేదీని అనంతపురము కళాశాలలో పశ్చిమాంధ్రనాయకుల సమావేశ మొకటి జరుపుట కేర్పాట్లగుచున్నవి. ఆ సమావేశమునకు ఆంధ్ర విశ్వవిద్యాలయపు 'వైస్ ఛాన్సలరు' గారగు డాక్టరు సి. ఆర్. రెడ్డిగారధ్యక్షత వహింతురు. ఆ యవకాశమును బోకొట్టుకొనక రాయలసీమ క్షేమాభివృద్ధులను గోరువారు తప్పక దయజేయవలెనని కోరుచున్నాను.

## ధార్వారులో హిందీ ట్రెయినింగు కళాశాల

హిందీప్రచార సభవారి నిర్ణయము

హుబ్లి, అక్టోబరు 24:—

ధార్వారు హిందీప్రచార సభవారు నిన్న ప్రత్యేకసమావేశము జరిపి ధార్వారులో హిందీ ఉపాధ్యాయుల ట్రెయినింగుకళాశాల స్థాపింపవలెనని తీర్మానించిరి. 1937 సం॥ డిసెంబరునెల నుండి ఈకళాశాల పనిని ప్రారంభింపవలెనని సభవారు నిశ్చయించిరి. కళాశాలావిధానమునకు చెందిన వివరములు త్వరలో వెలువడును.

(ఆ. ప్రె.)

## రైతుదండు కార్యక్రమము

ఈవిభూతి మేల కలిగెను?

రైతుదండు 20 తేది ఉదయమునకు త్రిపురాంతకముచేరి, అచ్చటనుండి సాయంత్రమునకు ఎట్లాగొండుపాలెమునకును, అవలతోకపల్లె, మార్కాపురం మొదలగు గ్రామములకును సాగి వచ్చుచున్నట్లు కరపత్రములు, మార్కాపురం తాలూకా గ్రామసీమలయందు విరివిగా పంచిపెట్టబడెను. 19 వ తేది రాత్రికే కాంగ్రెసు ప్రచారకులు త్రిపురాంతకంచేరి రైతుల నుద్బోధించిరి. చుట్టుపట్ల గ్రామములనుండి రైతులు 20 వ తేది ఉదయమునకుపరికే త్రిపురాంతకమునకు వచ్చిచేరిరి. మేళతాళములతో రైతు నాయకుల నాహ్వానించుటకై, రైతు సోదరులు, వినుకొండ నుండి మోటారుబస్సు వచ్చుత్రోవలో, వేచియుండిరి. అత్యుత్సాహము ప్రబలియుండెను. ఫారెస్టు పంచాయతీ కష్టములు రైతు నాయకులప నివేదించుకొని మేలుపొంద నువ్విళ్లూరుచు, ఆకాశసౌధముల నిర్మించుకొనుచున్న రైతు జనుల ముఖములు వెలవెలబోవ, పంధడిలేని బస్సు చప్పునవచ్చి నిలిచెను. వారి కర్మమును వారు నిందించుకొనుచూ, గ్రామోన్ముఖులై రైతులు వెళ్లిపోయిరి.

రైతునాయకుల నాహ్వానించుటకై దూరగ్రామములనుండి వచ్చిన శ్రీయుతులు కందుల ఓబులురెడ్డి, వారణాసి కృష్ణమూర్తి, యక్కలి రామయ్య, అన్నమరాజు సీతారామయ్య, కొల్లా సుబ్బరాయుడు ప్రభృతులు రైతుదండును తామే సాగించుటుత్తమమని యెంచి, నిస్పృహులైన రైతుల నొక్కచో జేర్చి ఫారెస్టు పంచాయతీలు సంస్కరించుటకును లేదా ఆ రిజర్వులుగా మార్చుకొనుటకును కాంగ్రెసు ప్రభుత్వము నర్థించుచూ తీర్మానించిరి. ప్రోగ్రాము ప్రకారము రైతుదండును సాగింపనిశ్చయించిరి.

ఎట్లాగొండుపాలెంపోయ్యెరస్తాలో నున్న మట్టపాలెం, రామసముద్రం గ్రామములయందు, చుట్టుపట్టు గ్రామములనుండి వచ్చిన రైతు సోదరులు వందలతరబడి, కాచుకొని యున్నారని తెలిసి, స్థానిక రైతుప్రముఖులతో గూడ మిట్టపాలెం వచ్చిచేరిరి. మంచివార్తకంటె చెడువార్తకు వ్యాపక మెక్కువగదా! రైతు నాయకులు రాలేదను విషయ మంతకుముందే తెలిసి, మిట్టమధ్యాహ్నము వరకు వేచియుండిన రైతు జనసమూహమంతయు, చెల్లాచెదరై పోయి యుండెను. తక్కుంగల రైతులు, మంగళవాద్యములతో గ్రామము ప్రవేశించిన ఓబులురెడ్డి ప్రభృతుల చుట్టును, మూగిరి. వారంతకు ముందుగనే వ్రాయించి తయారుగా పెట్టుకొనియున్న మహజరులను వారికందించిరి. ఏ రైతును కదలించినను ఫారెస్టు పంచాయతీ కష్టములను భరింపలేమను వారే! ఎచ్చట జూచినను నిరుత్సాహము నిస్పృహలే తాండవమాడుచుండెను. ఇట్టి దృశ్యమే రామసముద్రము గ్రామమందు గూడ గన్పట్టెను. అచ్చట రైతులను ప్రబోధించి, త్వరలో వారి కష్టము లీడేర్చగలవని జబవుబలికిరి. వందకు పైబడిన రైతులు వెంటరా రెడ్డిప్రభృతులు కొంతదూర మరుగుపడికి, కొందరు వ్యక్తులెదురై, ఎట్లాగొండుపాలెములో అనేకవందల మంది యనేక గ్రామములనుండి వచ్చియుండిరనియు, రైతు నాయకులు రాలేదను వార్త తెలియగనే పటాపంచలైపోయిరనియు. సర్వత్ర ఆశాభంగము అవిశ్వాసము ప్రబలియున్నదనియు, చెప్పిరి. అంతట సాగనంపవచ్చిన రామసముద్రపు రైతు సమూహమంతయు ఆగిపోయినది. రైతుదండును సాగించు నుత్సాహమున్నగిల్లి, ఓబులరెడ్డి ప్రభృతులే కాకులై సాగిపోవుచూ, ఎట్లాగొండు పాలెమునుండి వాపస్ పోవుచున్న గ్రామసీమల రైతులు మైలు మైలునకు వీరి కెదురగుచుండ వారి నిరుత్సాహకర సంభాషణముల నాలకించియు, రైతులలో నానాటికి ప్రబలి పోవుచున్న ఆకలిమంటను, ఆర్థిక శూన్యతను గమనించియు, చిన్నాభిన్నమైన చిత్తవృత్తితో గమ్యస్థానమును జేరిరి. రెండు గంటలముందు మంగళవాద్యములతోను, తప్పెట్లతోను, ప్రబలోత్సాహము చెల్లివిరియూ, నరారణ్యముగ నున్నగ్రామ మస్పష్టము, నిర్జీవమై నిశ్శబ్దమై మాటు మణగియుండెను. వంట ప్రయత్నములు వదలివేయబడెను. ఈ దారుణహృదయులప గ్రామ ప్రముఖులనే ఉచితముగ నిర్వబడిన వస్తువంబారములు వాపస్ చేయబడెను. రైతు నాయకుల కెదురుగా బంపసిద్ధపరచిన శకటాలపన్నాహము చప్పబడెను. ఉత్సాహము నిరుత్సాహముగను, ఆశ నిరాశగను, విశ్వాసము అవిశ్వాసముగను మారిపోయెను. ఇట్టి విషాదాంకసంఘటనమును రైతునాయకులు మరియొకప్పుడు చక్క దిద్దుదురా?

యక్కలి రామయ్య,
కాంగ్రెసు ప్రచారకుడు ఎట్లాగొండుపాలెము.

పల్లంట్ల, అక్టోబరు 21:—

కొవ్వూరుతాలూకా పల్లంట్లగ్రామంలో గ్రామమునసబుగారయిన శ్రీ॥ శ్రీ॥ యీడుపుగంటి గురయ్యగారి యాజమాన్యముక్రింద జాతీయగీతములతో నగర సంకీర్తనమున్నూ బోర్డు బాలుర పాఠశాలలో పతాక చిహ్నములగూర్చి బోధించుటకు సభయు జరుపబడినవి. మ. రా. శ్రీ నరసాపురంజిల్లాబోర్డు వైసు ప్రసిడెంటుగారైన పాహూరి సీతారామయ్యగారిచే జాతీయపతాకము ఎత్తింపుటయు జరుపబడినవి. (ఇ. వి.)

## మదనపల్లి

మద్యనిషేధప్రచారము

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, అక్టోబరు 24:—

నేటిదినము సాయంత్రము మదనపల్లి కాంగ్రెస్ కమిటీవారి యాజమాన్యమున యూనియను ఆఫీసు ప్రాంగణమున ఆంధ్ర ప్రొహిబిషను లీగు కార్యదర్శిగారైన శ్రీయుత ఎల్. సుందరరాజ అయ్యంగారు మద్యపాననిషేధమును గూర్చి యుపన్యాసమొసంగిరి. పెక్కుమంది పురజనులు విచ్చేసిరి. ప్రథమమున శ్రీయుత టి. జి. గుప్తగారు ఉపన్యాసకుని నాహ్వానించుచు, పురజనులకు పరిచయము గావించిరి.

శ్రీయుత సుందరరాజయ్యంగారు ఈ మదనపల్లితాలూకాలో పల్లెలందు ముఖ్యముగ త్రాగుబట్టి, హరిజనులకు, సుగాలీలకు ఉపన్యాసము లిచ్చి, ఈ తాలూకాలో ముగించిన తర్వాత వాయలుపాడు పుంగనూరు తాలూకాలలో మద్యపాన నిషేధమును గూర్చి ప్రచారము చేయబోవుచున్నారు.

## 5 వ ఆంధ్రవైదిక మహాజన సభా సమావేశము

గణపవరంలో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగును

28-10-37 వ తేదీ గురువారం నుంచి 30-18-27 వ తేదీ శనివారం వరకు 5 వ ఆంధ్ర వైదిక మహాజన సభా సమావేశము, పశ్చిమగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా, గణపవరం గ్రామంలో, కృష్ణాజిల్లా దివి తాలూకా పెదకళ్లేపల్లి వాస్తవ్యులు, బ్రహ్మశ్రీ బుద్ధు విశ్వనాథంగారి అధ్యక్షతను జరుగును. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం వాస్తవ్యులగు బ్రహ్మశ్రీ ర్యాలి సుబ్బారావుగారు సభా ప్రారంభకులుగా ఉండుటకు అంగీకరించిరి. గాన యావన్మంది సంఘస్త్రీ పురుషులు సభకు దయచేసి, మాచే నొసంగబడు భోజనపత్కారము లంది సభ జయప్రదముగా నెరవేర్చ ప్రార్థించుచున్నాము.

కయితేపల్లి సుబ్బారాయుడు.
కయితేపల్లి లక్ష్మీనారాయణ.
ఆహ్వాన సంఘాధ్యక్షులు.
కోట సత్యవెంకటరెడ్డియ్య.
కార్యదర్శి.

## స్వర్గీయ శ్రీమతి గిరినాగమాంబగారు

సానుభూతి సభ

గుంటూరు, అక్టోబరు 25:—

22-10-37 తేదీనాడు కీర్తిశేషులైన శ్రీగిరి నాగమాంబగారి ఆత్మకు శాంతిచేకూర్చు నిమిత్తము ఆంధ్రరాష్ట్ర దేశీయవిశ్వబ్రాహ్మణ సంఘాధ్యక్షులగు బ్రహ్మ అంగలకుదిటి సుబ్బారాయుడుగారి ఆధిపత్యమున నిన్న సాయంకాలము 6 గంటలకు గుంటూరుఅరండల్ పేటలోని శ్రీనాగమాంబ వరలక్ష్మి ధర్మనిలయమువందు సభ గావింపబడెను. సభలో బ్రహ్మ పాతకమూరి సుబ్రహ్మణ్యము, పొన్నపల్లి సుబ్బారావు బి. ఏ, కందమూరి బసవయ్య, ఆలూరి సుబ్బారావు, గుండిమెడ విశ్వనాథశాస్త్రి, మొదలగువారలు నాగమాంబగారి ఔదార్యమునుగూర్చి ఉపన్యసించిరి. నాగమాంబగారు సుమారు రు॥5000॥ విలువగల భవనమును ఆంధ్రరాష్ట్ర దేశీయవిశ్వబ్రాహ్మణ సమాజమునకు ఒసంగిన ఒకమహాదాతి. ఆభవనమునందు, సత్రము, హాస్టలు పుస్తకభాండాగారము, నడుపబడుచున్నది. 2-11-37 తేదీని ధర్మనిలయమునందు ఆరాధనము, పేదలకు అన్నప్రదానమును చేయుటకు నిశ్చయింపబడెను. శ్రీనాగమాంబగారి ఆత్మశాంతికి సభయందు ప్రార్థనలు గావింపబడెను. (ఒకవిలేఖరి)

## శ్రీ సీతారామాంధ్ర గంథాలయము

కావూరు

వార్షికోత్సవ సభాహ్వానము

31-10-37 తేదీ ఆదివారమున మా గ్రంథాలయ వార్షికోత్సవము జరుగును.

అధ్యక్షులు:— శ్రీయుతులు, తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు. (ఉభయభాషాప్రవీణ)

సభాప్రారంభకులు:— శ్రీయుతులు పాహూరి నాగభూషణముగారు (తెనాలితాలూకా గ్రంథాలయ సంఘకార్యదర్శి.)

గ్రంథాలయ ప్రదర్శన ప్రారంభకులు:— శ్రీయుతులు మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు, (ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యనిర్వాహక సంఘాధ్యక్షులు.)

కావున తమరు తప్పక దయచేయ గోరుచున్నాము.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు,
తుమ్మల వెంకట్రామయ్యగారు.


## వెలస్వల్పం - ఫలమధికం

జీర్ణించిన కీళ, సవాయి, కుష్ఠు వగైరాలు 5 దినములలో కుదురును. 10 పౌరాదులు ఖరీదు రు. 1. సెలకు 60 పౌ॥ రు. 5 తపాలుఖర్చులు ప్రత్యేకము. శ్రీ సీతారామాయుర్వేద వైద్యశాల, కొండ్రపోలు, పెద్దాపురం. P.O. తూ॥గో॥ జిల్లా.

కొలినాస్‌తో
మీ చిరునగవును వికసింపజేయుము

శుభ్రమగు స్వాభావిక తెల్లనిపండ్లు యొక్కయు దృఢారోగ్యమగు చిగుళ్ల ఆనందమును మీరే కనిపెట్టుడు. విషక్రిములను నశింపజేయునది. పూర్తిగా దంతశాస్త్రరీతిని పనిజేయును.

సాధారణ టూత్ పేస్టులలో లేని వస్తువులు కొలినాస్‌నందు గలవు. మీ పండ్లలోని ప్రతిసందునకు మధ్యస్థలములకు దాని నురుగుపోయి లక్షలకొలది క్రిములను జంపును. మచ్చలుగట్టుపాచిని పోగొట్టును.

ముఖ్యమైనది—కొలినాస్ యితర మామూలు టూత్ పేస్టులకంటే రెండింతలకాలము వచ్చును. పొడిమియైనది. పొడిబ్రష్‌మీద అరఅంగుళం చాలును.

కొలినాస్‌లో జంతుక్రొవ్వు లేదు. తయారుచునపుడు మానవచేతులతో తాకబడలేదు.

మీరుకూడ మెరయునట్టి ఆకొలినాస్ నవ్వును ఆనందింపవచ్చును.

పోడిమి—పెద్ద ట్యూబును కొనుడు.




"NACET"

"నాసెట్"

నాణ్యమైన చౌకబ్లేడు

10 బ్లేడుల ఖరీదు 8 అణాలు

అనేక సంవత్సరములనుండి నాసెట్ బ్లేడులు ప్రజాదరణపొందుటకు కారణము తక్కువఖరీదులో యింత నాణ్యమైన బ్లేడులు యేవియును లేవు.

ప్రతి ప్యాకెటులోని ప్రతి బ్లేడు పన్నుగానుండి చాలసార్లు పనికివచ్చును. పరిశుభ్రముగా క్షౌరముచేయును. నాసెట్ బ్లేడులు మూడు రంధ్రముల రాజర్సులో యిమిడును.

T.N.Z

శృంగారము

మైసూరు సిల్కు గుడ్డలు

గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరి, మైసూరు.

స్టాకిస్టులు:—

1. ది మద్రాసు స్వదేశి యెంపోరియం లిమిటెడ్., 1/17-A మౌంటురోడు. మద్రాసు.
2. జేటమల్ మిస్రీలాల్ అండ్ కో, కమర్షియల్ రోడ్, ఉదకమండలం.
3. కాటేజి యిండస్ట్రీస్ షేల్సు డిపో., హెచ్. యి. హెచ్. ది నైజాము డొమినియన్సు, హైదరాబాదు దక్కన్.

## తెల్లని దంతములు నోటి సువాసన

ఎక్కువ అందముగా కనపడుము. మీ పండ్లు తెల్లగాను నోరు సువాసనగాను నుంచుకొనుము.

సాగసయిన పండ్లు

ఉదయమును రాత్రియు కోల్‌గేట్ వారి డెంటల్ క్రీముతో పైపండ్లను చిగుళ్లపై పునుండి క్రిందికి, క్రింది పండ్లను చిగుళ్లపై పునుండి పైకి తోముము. దంతములను మునిపండ్లను వలయాకారముగ శుభ్రపరచుము.

త్వరగా శుభ్రపర్చును

అపుడు కోల్‌గేట్ డెంటల్ క్రీమును కొంచెము నాలుకమీద చేసికొని నీటిని పుక్కిలించుము. బాగా పుక్కిలించి పండ్లద్వారా ఊమ్మివేయుము. మరల నుంచి నీటిని పుక్కిలించి ఊమ్మివేయుము. అంతే. ఈ కోల్‌గేట్ పద్ధతివలన మీకు కలుగు రహస్యములు యిచట పటములో చూపబడినవి.

చిగుళ్లు గట్టిపడును

దుర్వాసన లుండవు

సువాసన






## కడుపులో బల్ల

### బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ జబ్బులు

తమ పసిపాపల ఆరోగ్యమునకు వేలకొలది తలిదండ్రులు మనోవ్యధచే కుందుదురు. ఆకలి లేకపోవుట, విరేచనము సరిగా కాకుండుట, తెల్లటి అజీర్ణ విరేచనము, విరేచన బద్ధకము, అతిసారము, ఉబ్బిన పొత్తి కడుపు, యింకా యితర విధములయిన జబ్బులతో బాధపడుచుండుట చూచుచుందురే కాని యీ వ్యాధులకు ముఖ్యకారణ మేదో పాపము వారికి నిజముగా తెలియదు.

నూటికి 90 పాళ్లు యిటువంటి జబ్బులు కడుపులో బల్లవలనే యేర్పడుచుండును.

ఈ వ్యాధి బాగుగాముదిరి, చివరకు, మూత్రము పచ్చగా వచ్చుట, కళ్లు, శరీరము పచ్చబారుట, కాళ్లు, చేతులు, మొగము వాచుట, పొత్తికడుపులో నీరు నిలుచుట, మొదలైన దుర్గుణములు యేర్పడు వరకు, పిటికి మూలకారణమైన లివర్ అండ్ స్ప్లీన్ జబ్బు కడుపులో త్రాచుబామువలె దాగి యున్నదను విషయము తలిదండ్రులకు సులభముగా తెలియదు.

అటువంటి సందర్భములో మీరు చేయవలసిన దేమనగా, యిటువంటి జబ్బులకు గొప్ప నిపుణులైన జమ్మి వెంకటరమణయ్యగారు కనిపెట్టిన ప్రసిద్ధమగు "లివర్‌క్యూర్" (రిజిస్టర్డు) అను మందు ఒక ప్యాకెటు తీసికొని వాడుటకు మొదలు పెట్టవలెను. దానిని వాడుట చాల సులభము. నిరపాయకరమైనది. అమోఘముగా పనిచేయును. అందువలననే యీ ఔషధమును గురించి గొప్పగొప్ప డాక్టర్లందరు ప్రశంసించి శిఫారసు చేయుచున్నారు. ఇతర మందులకన్న యిది ప్రతి విషయములోను యొక్కువ ప్రసిద్ధిగాంచి యున్నది.

మందుల దుకాణము లన్నిటియందును దొరకును. లేదా మా ఆఫీసులకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

**జమ్మి వెంకటరమణయ్య లివర్‌క్యూర్**

హెడ్ ఆఫీసు:—మైలాపూరు - మద్రాసు

బ్రాంచీలు:—కలకత్తా, బెంగుళూరు, త్రిచీ, విజయనగరము.


## రాజప్రతినిధి నీమియరు నిర్ణయమును సమర్థించుట

### పంజాబు మంత్రుల ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తరము

రాజప్రతినిధి గౌరవార్థమై విందు

లాహోరు, అక్టోబరు 25:—

రాజప్రతినిధిగౌరవార్థమై నేడు పంజాబు ప్రధానమంత్రియు, తక్కిన మంత్రులును విందు చేసిరి. 200మందికి పైగా విందునకువచ్చిరి.

రాజప్రతినిధిదంపతులకు ఆయురారోగ్యైశ్వర్యములు కలుగుగాకయని ప్రధాన మంత్రి యు సర్ సికందర్ హయాత్ ఖాను గారు శ్రీవారిని మనఃపూర్వకముగా హార్దినించిరి. ప్రజల యభీష్టములనెరుగగలట్టియు, ప్రజలయెడల సానుభూతి గలట్టియు, ఉదారస్వభావమును, విశాలహృదయమునుకలట్టి యీతడు ప్రస్తుతసమయమున భారతదేశ రాజప్రతినిధి గానుండుట దేశమునకంతటికిని సంతోషకరమని ఆయనచెప్పెను.

పరిపాలనమునకు సంబంధించినవిషయములను గూర్చి ప్రస్తావించుచు ఉత్తమరాజ్యపరిపాలనా పద్ధతులను నెలకొల్పి దేశాభివృద్ధికి కారణభూతులైన మహాశయుల పరంపరను ఆయనప్రశంసించి "స్థిరమగు ప్రభుత్వ మేర్పడవలెను నమ్మకము మాకు స్వతంత్రగా పుట్టిన నే. అదిఅచలముకూడ నైయున్నది. కాని రాజకీయముగాగాని, ఆర్థికముగాగాని, సాంఘికముగాగాని అభివృద్ధికావలెను కోర్కె యితర రాష్ట్రములవారికంటె తక్కువకాదు. ఇందుకై మ ప్రభుత్వ మిదివరకు సాయపడుచుండెను. ఇప్పుడుకూడ శక్తివంచన లేకుండ సాయపడుచున్నది. ఈ కారణమువలన గ్రామాభివృద్ధి కార్యక్రమమునందు పంజాబు నాయకమణియైయొప్పుచున్నది. రాజకీయేత్యాది అభివృద్ధిని రాష్ట్రవాసులకు చేకూర్చుటకు ప్రస్తుతప్రభుత్వమువారు తమయాపచ్చక్తులను వినియోగించుచున్నారు. కాని పంజాబువారి సాహసమువలనను మతసాంఘిక విషయములందు వారికిగల ఆవేశమువలనను ఈపనికి ఆటంకములు కలిగినవి. కాని అధర్మంగానను, అక్రమముగాను ప్రవర్తించువారు దుర్మార్గకార్యములు చేయువారు శిక్షింపబడుదురనియు, రాజకీయ ప్రచారమును మిషతో దౌర్జన్యప్రచారము చేయబడ నివ్వబడదనియు ప్రభుత్వమువారు స్పష్టము చేసిరి. అభివృద్ధినొందుటలో పూర్వకాలమునుండి పరంపరగావచ్చినఉత్తమ లక్షణములను చెడనీయకుండ, జాగ్రత్తగా నిర్మింపబడిన ఆర్థిక రాజకీయవ్యవస్థ చెడకుండ నుంచుటకవసరము. పంజాబులో దేశాభివృద్ధికార్యములకుగాను వెచ్చింపబడు చుండిన ద్రవ్యము ఇతరరాష్ట్రములలో వెచ్చింపబడుచుండిన దానికి తారతమ్యములేదు కాని వెంటనే రాష్ట్రాభివృద్ధికైధనము కావలసియున్నది. అదిలేకపోవుట చేత రాష్ట్రాభివృద్ధిగావించుప్రయత్నమునకు ఆటంకముకలుగుచున్నది. ఈ ధనమును సమకూర్చుటకు చేయబడుచుండిన ప్రయత్నములను ఆయన వివరించి, ఇటీవల కేంద్ర ప్రభుత్వమువారును, రాష్ట్రీయ ప్రభుత్వములవారును చేసికొని యుండిన ఆర్థిక ఏర్పాటులలో పంజాబుకు న్యాయము చేయబడి యుండలేదని చెప్పెను. ఈ సందర్భమున ప్రధానమంత్రి సర్ హెర్బర్టు గారిని ప్రశంసించి ఆ మహాశయుని పరిపాలనా దక్షతవలననే రాష్ట్రము ఆర్థికముగా మంచి స్థితియందుండెనని చెప్పెను.

రాజప్రతినిధిదంపతులను సర్ సికందర్ గారు హృదయపూర్వకముగా నాహ్వానించుచు భారత ప్రజలయనురాగమును వారు చూరగొనిరని చెప్పెను.

### రాజప్రతినిధి ప్రత్యుత్తరము

ఆహ్వానమునకు రాజప్రతినిధి ప్రత్యుత్తరమొసంగుచు సర్ సికందరుగారును, యితర మంత్రులును ఆదరాభిమానములతో చెప్పినమాటలకు తామిరువురు కృతజ్ఞులనిచెప్పెను. ఈదేశమునందలి రాష్ట్రములలో రాజప్రతినిధికొక రాష్ట్రమెక్కువ మెక్కువయనరియొక రాష్ట్రము తక్కువగాదని ఆయనచెప్పెను. దేశమంతటికి సేవచేయుట తన ధర్మమని ఆయన చెప్పెను. ఐనను గ్రామప్రాంతమువాడును, కర్షకుడును నగు తాను పంజాబుపండలి బలిష్టులగు కర్షకులలో నొక్కడుగా తలంపకుండినచో పొలములను దున్ని మందలను కాచువారిని జూచి సంతోషింపనిచో చాలవిపరీతముగా నుండునని ఆయనచెప్పెను. అన్నిసాధనములవలనను భూమినుండి పిండదగిన సారమును పిండి, పండిన పంటను అమ్ముచుటకు మంచిపద్ధతుల నేర్పరుచుట ముఖ్యమని ఆయనచెప్పెను.

### ఓటోనీమేయరు నిర్ణయము

సర్ ఓటోనీమేయరుగారి నిర్ణయమువలన పంజాబుకు కలిగినస్థితినుగూర్చి సర్ సికిందర్ గారు చెప్పినమాటలకు ప్రత్యుత్తరమొసంగుచు తాను దేశమంతటికి న్యాయము జరుగునట్లు చూడవలసియున్నదనియు, ఓటోనీమియర్ గారి నిర్ణయము సరళమైనది, న్యాయమైనదనియు, పంజాబువారు ఆ సంతృప్తి దెబ్బకు తనకు విచారము కలిగించుచుండెననియు ఆయన చెప్పెను. తిప్యూనిమాటలకంటె రొక్కము తమకు యెక్కువ అంగీకారముగా నుండునని ప్రధానమంత్రి సూచనగా నవెనెనియు, తాను స్కాట్లెండు దేశస్థుడగుటచేత ఆ యభిప్రాయము తనకుగూడ సమ్మతమే యనియు రాజప్రతినిధి చెప్పెను. ఐనను, సర్ ఆటోనీ మేయరు నిర్ణయము ననుసరించి వివిధరాష్ట్రములకు రావలసిన రాబడి పన్నువాటా సర్ సికందరుగా రనుకొన్నదానికంటె త్వరలోనే పంచిపెట్టబడవచ్చునని ఆయన చెప్పెను. రాష్ట్రీయ స్వపరిపాలనముయొక్క ప్రారంభదశలో రాష్ట్రములకు పంచిపెట్టబడవలసిన రాబడిపన్నువాటా రైల్వే ఆదాయముల మీగళ్లమీద ఆధారపడి యుండుననియు, ఇటీవల రైల్వే ఆదాయములలో పొడసూపిన అభివృద్ధికి ఆటంకములు లేనిచో ఈ సంవత్సరమే పంజాబుకు మంచి మొత్తము సమకూరు నవకాశముకలదనియు రాజప్రతినిధి చెప్పెను. కాని ఈ సంవత్సరముగాని, ముందుగాని రాష్ట్రముల కొసంగబడు ధనము రైల్వేల ఆర్థికస్థితిపై నాధారపడియుండుటచే రైల్వే ఆదాయములను తగ్గించునట్లు రాష్ట్రీయ ప్రభుత్వములు ప్రవర్తింపకుండుగాక యని ఆయన కోరెను. మోటారు రాకపోకల విషయమై రాష్ట్రములవారు సంకుచిత రాష్ట్రాభిమానము కలిగియుండరాదని ఆయన చెప్పెను.

ఉపన్యాసమును ముగించుచు లిన్‌లితోగ్రో విషయమై నాసికందరుగారు చెప్పిన మాటలకు కృతజ్ఞత తెలిపెను. ఆమె దేశములో నున్న కాలములో స్త్రీలయొక్కయు, పిల్లలయొక్కయు అభివృద్ధికి తోడ్పడ నాశించు చున్నదనియు, ప్రజలరోగములను కష్టములను నివారింపదలచున్నదనియు రాజప్రతినిధి చెప్పెను:

### సైనికులకుచిహ్నముల బహూకరించుట

3/17 గోర్కా రెజిమెంటుకు రాజప్రతినిధినేటి ఉదయము చిహ్నములను బహూకరించుచు పటాలము వారు తమదళముయొక్క ఉన్నత సాంప్రదాయముల ననుసరించి ప్రవర్తింతురుగాక యని కోరెను. రాజప్రతినిధికోరినట్లే తాము ప్రవర్తించుకొందురని పటాలముయొక్క అధిపతి వాగ్దానముచేసెను సభాంతమున గాలి దుమారమువచ్చి సభకు అంతరాయముకలిగించెను.

(అ. ప్రె. స్పె.)

## డా॥ సయ్యదు మహ్మదుగారి ప్రకటనము

లక్నో, అక్టోబరు 25:—

ముస్లింలీగులో స్వార్థత్యాగులు లేరు. అందుచేత లీగు నెగ్గదు. జనసామాన్యముతో కలిసి పరిచేయువారు వారిలో లేరు. త్యాగము కష్టసహిష్ణుత చేతనే మనము గమ్యస్థానము చేరగలము. ఒక సంఘమును ఒకవిధానములో నుంచుటకు రాజమార్గములేదు. ఇస్లామును నాశనముగాకుండ చేయుటకు జిన్నా హక్కుగార్లు త్యాగ మెనర్చి కష్టపడుటకు సంసిద్ధులగుచో విశాలదృష్టిగల ముసల్మాను లెందరో, వారి ననుసరించెడివా రెందరో గలరు. ఈవిషయములో జిన్నా హక్కుగార్లు ప్రవేశించిన తక్కువను. కాంగ్రెస్ ముస్లింమంత్రులందరును వెనదీయక రాజీనామా కొపగెదరు. ఇదియే నా శపథము.

ముస్లింలీగువిధానమునుగూర్చి విశాలదృష్టిగల ముసల్మానులు తమయభిప్రాయమును తెలుపుటకు ముఖ్యప్రదేశమున త్వరలో ఒకసభజరుగవలెనని సయ్యదుమహ్మదుమంత్రి తెలియచేసెను హక్కుగారి ఉపన్యాసమును డా॥ సయ్యదు అహ్మదు ఖండించెను. లీగుసభలో వారేమియుచేయలేదు. ఉత్తరప్రతికూలరసమాత్రముచేరదీసిరి. వారిపరువు అధికారము పోనుండుటచే వీరందరును ఏకమైరి.

### సాంఘిక ప్రాతినిధ్యము

కాంగ్రెస్ సాంఘికప్రాతినిధ్యమునకు సిద్ధాంతముగా ఒప్పుకొనెడిదిగాదు. కాని కార్యాచరణమున కంగీకరించెను. దాని లాభమును ముసల్మానులే పొందెదరు. డా॥ సయ్యదుమహ్మదు మంత్రిఇట్లుపలికి బిజనూరు కేసుచున్నారు. అచట కాంగ్రెస్ అభ్యర్థితరపున ప్రచారముపల్వెదరు.

### కాంగ్రెస్‌విజయము నిశ్చయము

లక్నో, అక్టోబరు 25:—

మోహన్‌లాలు శాక్సనాగారు నిన్న పండిత నెహ్రూగారితో బీజనూరునుండి తిరిగివచ్చి అసోసిఏటెడ్ పత్రికాప్రతినిధితో ఇట్లు తెలియచేసెను:—

కాంగ్రెసువిజయము తథ్యము. కాని ఎన్ని ఎక్కువ ఓటులతో గెలుచునను విషయమును మాత్రము మేము ఆలోచించుచున్నారము.

బీహారు అంసెంబ్లీ డిప్యూటీ స్పీకరు ఆబ్దులు బ్యారిగారిని ముస్లింలీగువారుకొట్టరని శాక్సనాగారితో చెప్పిరి. ముస్లింలీగు బ్రిటిషు ప్రభుత్వ పనులనుచేయునని నవులూనా హుసేనుమహ్మదుగారు బిజనూరు ఎన్నికసందర్భమున ఉపన్యసించుచు పలికిరి. (అ. ప్రె)

## "ఇండియను సెంట్రలు జ్యూటు కమిటీ

### డాక్టరు ఎన్. ఎన్. లా గారిని నియమించుట

సిమ్లా, అక్టోబరు 22:—

ఇండియా సెంట్రలు జూటు కమిటీ సభ్యుడగు ఎన్. ఆర్. సర్కారుగారు రాజీనామా నిచ్చినందున సంస్థానమునకు డాక్టరు ఎన్. ఎన్. లా, (ఎం. ఏ, పి. హెచ్. డి. కి ప్రెటోరియా స్ట్రీటు) గారిని కలకత్తాలోని బెంగాలు నేపవలు చేంబర్సు ఆఫ్ కామర్సు వారును నియమించిరి." అని ఇండియా దొరతనము ప్రచురణ శాఖవారు వ్రాసిరి.

## సాంఘికసఖ్యం

### ఇందులకు సమర్థులెవరు?

### గాంధిమహాత్ముడే

యస్. ఏ. బ్రెల్వీగారి అభిప్రాయము

బొంబాయి, అక్టోబరు 23:—

హిందూముస్లింసఖ్యమును సాధ్యమైనంత త్వరలో చేకూర్చుటకు కృషిసలుపవలెనని నేటి సాయంకాలము రాజకీయ సమావేశమున అధ్యక్షుడగు యస్. ఏ. బ్రెల్వీగారు కాంగ్రెసు నాయకులకు ముఖ్యముగా మహాత్మగాంధిగారికి విన్నవించిరి.

"ఖద్దరు ప్రచారమునకు హరిజనోద్ధరణకు, మద్యపాననిషేధమునకు మహాత్మ గాంధిగారు పట్టుదలతో కృషిసల్పిరి. నిర్మాణకార్యక్రమమునకు చెందినవాలగు ముఖ్యవిషయములలో పైన ఉదాహరించినవి మూడు. ఈమూడింటిలోను చాలవరకు ప్రయత్నము ఫలించినది. నాల్గవవిషయము సాంఘికసఖ్యము. ఇందులోనే హిందూముస్లింసమస్యగూడ చేరియున్నది. గాంధిమహాత్ముడు ఈ విషయమున ఎక్కువశ్రద్ధవహించి పట్టుదలతో పనిచేయలేదు. ఇట్టిసఖ్యముకుదుర్చగల మహనీయుడు గాంధిమహాత్ముడొక్కడే. వీరికి అద్భుతమైన ప్రభావమున్నది. ఇట్టిశక్తిని వినియోగింపవలసిన అవసరము ఇదివరలోకంటె ప్రస్తుతము చాల ఎక్కువగా ఉన్నది." అని బ్రెల్వీగారు నుడివిరి.

(అ. ప్రె.)

## విద్యావిధానముయొక్క నూతనాశయములు

### కళలయొక్కయు చేతిపనులయొక్కయు ప్రాముఖ్యము

స్లేడర్ డేవిస్‌గారి అభిప్రాయములు

ట్రివాండ్రమ్, అక్టోబరు 25:—

విద్యావిషయమున క్రొత్త ఆశయములు ప్రజలలో వ్యాపించుచున్నవనియు, దేశమునందలి పాఠశాలలలో ప్రవేశపెట్టబడుచున్నవనియు ఎడ్యుకేషను ఫెల్లోషిప్‌డిలిగేషను సభ్యుడగు స్లేటర్ డేవిస్‌గారు చెప్పిరి, ఆయనను కలసికొని మాటలాడగా ఎడ్యుకేషనల్ ఫెల్లోషిప్ (విద్యాప్రోత్సాహకబృందము) యొక్క ఆశయములను ఆయన వివరించుచు ఉపాధ్యాయుల యాజమాన్యమున విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకొనుట తమ ఆశయమని ఆయనచెప్పెను. తమకు యిష్టము వచ్చినపనిని విద్యార్థులుచేసి తద్వారా చదువు నేర్చుకొనుట తమ ఆశయములలో నొకటి. విద్యావిధానమునందు కళలు, చేతిపనులప్రాముఖ్యమును ఆయన వివరించి పరీక్షలు అవసరమే యయినను వానికి అత్యంత ప్రాముఖ్యమొసంగరాదని చెప్పెను.

రాయబార వర్గమువారు చిత్రవస్తుప్రదర్శన శాలను ట్రివాండ్రములోగల యితరదర్శనీయస్థలములను దర్శించిరి. విద్యావిషయమునను, ఇతరవిషయములలోను తిరువాన్‌కూరు సంస్థానమునందు కలిగిన అభివృద్ధిని స్లేటర్ డేవిస్‌గారు ప్రశంసించిరి. విద్యావిధానమునందు కళలకు, చేతిపనులకు యివ్వబడినప్రాముఖ్యమును, సంస్థానాధికారులు విద్యలో ఆమలుపరుచుచున్న నూతన ఆశయములను ఆయన ప్రశంసించెను. (అ. ప్రె. స్పె)

## ఖాదీ స్వదేశీప్రదర్శనము

### విద్యార్థిసంఘమువారి యాజమాన్యమున ఏర్పాటుచేయుట

మీరటు, అక్టోబరు 24:—

మీరటు విద్యార్థిసంఘమువారి యాజమాన్యమున ప్రతి సంవత్సరము ఏర్పాటుచేయబడు ఖాదీ స్వదేశీప్రదర్శన ప్రారంభోత్సవము 21 తేదీ ఆచార్య జగల్ క్రిపారు (సంయుక్త రాష్ట్ర పార్లమెంటరీ కార్యదర్శి) గారు జరిపిరి. స్వాతంత్ర్యముగల భారతదేశమున నిలువబడుటకు అర్హులగునటుల విద్యార్థులు తగిన శిక్షణ పొందుచుండవలెనని ఆచార్య క్రిపారుగారు విద్యార్థులకు హితవొసంగిరి.

21 తేదినుండి నేటివరకు ప్రదర్శనము జరిపిరి. ప్రదర్శనమున అపఘాలి యం. యల్. ఎ. (సెంట్రల్) గారు బహిరంగసభలో ఉపన్యసించిరి. (అ. ప్రె.)

## పాట్నా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ

నవంబరునెల 27 వ తేదీని జరుగును

పాట్నా, అక్టోబరు 23:—

నవంబరునెల 27 వ తేదీని పాట్నా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ జరుగును. కలకత్తా విశ్వవిద్యాలయము వైస్ చాన్సలరు శ్యాము ప్రసాద ముఖర్జీగారు ఉపన్యసించెదరు.

(యు. ప్రె)

## మారటోరియం వారం

### నవంబరు 1–7 తేదీలలో

మదరాసురాష్ట్రరైతులంతా, తమఋణబాధల నివారణకై మారటోరియమును కోరుచు, రైతుల కోర్కెలను తెల్పుచూ, నవంబరు 1-7, తేదీలలో ప్రతిచోటా సభలుచేసి, తీర్మానములను ప్రభుత్వమునకు పంపించ ప్రార్థితులు. తంతి లేక, పిటిషనులరూపేణ మంత్రివర్గానికి రయితులోకం తన నిశ్చితాభిప్రాయాన్ని ప్రకటించవలెను.

ఆచార్య రంగా,
అఖిలభారత రైతుసంఘం.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

## అండమాను దీవులనుండి తిరిగివచ్చిన ఖైదీలు

### 'బి' తరగతి యొసంగబడుట

ఆసాము ప్రభుత్వమువారి చర్య

షిలాంగ్, అక్టోబరు 26:—

ఇటీవల అండమాన్ దీవులనుండి భారత దేశమునకు రప్పింపబడిన ఆర్గురు దౌర్జన్య విప్లవ ఖైదీలకు ఆసాము ప్రభుత్వమువారు 'బి' క్లాను యిచ్చిరి. ఈ కేసులలోనే శిక్షింపబడి, తిరిగి వచ్చిన అండమాన్ ఖైదీల హోదావంటి హోదాగల మరి ఆర్గురికి గూడ 'బి' క్లాను యివ్వబడెను. (అ. ప్రె.)

### బీహారులో అండమాను బందీలను విడిచిపెట్టిరి

పాట్నా, అక్టోబరు 25:—

అండమానునుండి బీహారుకు తీసుకురాబడిన బందీల ముగ్గురలోను ఇద్దరిని ఇదివరకేవిడిచిపెట్టిరి. మూడవవానిని ఈసాయంకాలము విడుదలచేతురు. వీరు ముగ్గురును గయా కుట్రనేరములో 7 సంవత్సరములు శిక్షితులైరి. అయిదు సంవత్సరములనుభవించిరి. (అ. ప్రె.)

## బిజనూరు ఎన్నికలు

### విద్యాయిమంత్రి ప్రకటనము

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—

నజీబాదవిలేఖ రిట్లు తంతినిచ్చెను:—నజీబాదలో బ్రహ్మాండమగు సభలో విద్యాయిమంత్రి యుపన్యసించుచు ముస్లింలీగు కాంగ్రెసులోచేరిన ఇబ్రాహీమును మోసముచేసెను గాని ఇబ్రాహీంగారు ముస్లింలీగును మోసముచేయలేదనెను.

### "న్యూ ఎడ్యుకేషన్ ఫెల్లోషిప్పు" ప్రతినిధివర్గము

తిరువనంతపురం, అక్టోబరు 25:—

ఈ ప్రతినిధివర్గమున రెక్టర్ లారిన్ బిల్లియా కసుగారు అధ్యక్షులు. కెంటులో విద్యాడైరెక్టరు ఎర్నెస్టు సాల్టరుడేవిస్, జినీవా యూనివర్శిటీ ప్రొఫెసరు పియరు బొనెట్ గారు సభ్యులు. ఈ ఫెల్లోషిప్పు అంతర్జాతీయ సంబంధము గలదై ప్రస్తుత విద్యాపద్ధతిని అవసరములకు తగినట్లు నూతన పద్ధతి ఏర్పాటు చేయుటకు ప్రయత్నించుచున్నది. నూతనవిద్యావిధానముయొక్క అనేక పద్ధతులు ఇండియా దేశములోని అనేక విద్యాసంస్థలయందు అవలంబింపబడుచున్న వని జిల్లియా కస్‌గారు నిన్న రాత్రి "నూతనవిద్యావిధానములు నియమములు" అను విషయమునుగురించి మద్రాసు సేట్సు రెసిడెంటు సి. పి. స్కైనుగారి అధ్యక్షతను మాట్లాడుచు తెలిపిరి. న్యూ ఎడ్యుకేషన్ ఫెల్లోషిప్పుకు 50 శాఖలు గలవు. ప్రారంభమున, జెల్లికన్సుగారు ట్రావిన్‌కూరు రాజుగారికి మహారాణికి నూతన విద్యావిధానమున వారికి గల అభిరుచిని గురించి కృతజ్ఞతను తెలుపుచు తాము ట్రావిన్‌కూరులో నున్న కొలదిగంటలలో గ్రహించిన సంగతులను దెల్పెను. ఫెల్లోషిప్పు యొక్క ఆదర్శములను సంస్థానములో అవలంబించు చున్నందుకు సంతసమును దెల్పెను. తిరువనంతపురములో యూనివర్సిటి నేర్పరుపదలచినందుకు తనసంతసమును దెలిపెను. హైందవ స్వదేశపద్ధతులమీద విద్యావిధానమును నడుపు తిరువాన్కూరివారి కార్యక్రమమునకు సంతసించి భావిసంతతివారిందు వలనసంపూర్ణమైన దేశీయ పాండిత్యమును సంపాదించగల రని తెలిపెను. (అ. ప్రె. స్పె.)

న్యూ ఢిల్లీ, అక్టోబరు 25:—

రిసిడెంటు మేజస్ట్రేటు సర్ దారు నరేంద్ర సింగుగారిచే డిప్యూటి కమిషనర్ ఆఫీసు సూపరిన్‌టెండెంటు ఏ. సి. లెవలెన్‌గారు ఇండియనోపినల్ కోడ్డు 420 సెక్షన్ దగా నేరమునుక్రింద చార్జీ చేయబడిరి. ఆగష్టు 12 తేది ప్రాంతముల ఢిల్లీలో ట్రజరీ ఆఫీసు సమాస్తగాయున్న బ్రిజ్ భూషణ్ శర్మను దగాచేసి అతని ఉద్యోగమునకుగాను అతనినుండి సెక్యూరిటీ డిపాజిట్ అని 750 రూపాయలు గ్రహించెనని నేరము మోపబడెను. ప్రాసిక్యూషనువారి వాదమునుబట్టి 750 రూపాయలకు 160 రూపాయలు తిరిగి శర్మకు యిచ్చివేయబడినట్లు తెలియుచున్నది. ముద్దాయి నిర్దోషినని దెల్పియున్నాడు. (అ. ప్రె. స్పె)

## ఫ్రెంచివిమానాశ్రయముపై బాంబుల ప్రయోగము

(రూటరు)

లండను, అక్టోబరు 25:—

మైనార్కు ద్వీపమునందు ఫార్నెల్సు వద్ద ఫ్రెంచివారి పైమానికప్యాసెంజరు రహదారికి సంబంధించిన విమానాశ్రయము కలదు. ఇది ఎయిర్ ఫ్రాన్సు కంపెనీవారిది. ఒకజలవిమానము వచ్చి ఆ విమానాశ్రయముమీద బాంబులను ప్రయోగించెను. ఆ జలవిమానముమీద నల్లని సిలువ వస్త్రచిత్రింపబడియున్నది. అక్కడ మరమ్మతుల చేయుటకొరకై నిల్వయుండెడి ఓడమీద పెక్కు బాంబులు పడెను. ఒకబాంబు భయంకరంగా ప్రేలెను. ప్రాణహాని కలుగలేదు. బాంబులు వేసిన జలవిమానము ఏదేశమువారిదో నిర్ణయింపబడలేదు.

మార్సెల్సు, అక్టోబరు 25:—

మార్సెల్సునుండి ఆల్జీరుసు విమానముల రాకపోకలకు భంగము కలుగకుండ కాపాడుటకు మిలాను అను ఫ్రెంచి యుద్ధనావ మైనార్కులోని ఫార్నెల్సుకు వెళ్లినది.

### రెండు ఇటలీవిమానములు పడగొట్టబడెను

(రూటరు)

నెలెక్షియా, అక్టోబరు 25:—

బార్సిలోనావద్ద రెండు ఇటాలియను విమానములను ప్రభుత్వపక్షమువారు పడగొట్టిరి. ఒక విమానము సముద్రములో పడెను. మరొకటి నేలమీద కూలెను. ఆ విమానములోని 5 గురు పైమానికులను మరణించిరి. వారివద్దనున్న కాగితములనుబట్టి వారు ఇటలీవారని తెలియుచున్నది.


## నీలగిరి తేయాకు

నాణ్యమైనరకము శుభ్రమగు నీలగిరి టీస్ అమ్ముటకు ఆకర్షణీయమైన పరతులపై ఆంధ్ర జిల్లాలలో యేజంటులు కావలెను: వివరములకు

Mary Gold Tea Co. of Nilgiris,
Coimbatore

## చంద్ర సీసా 1-కి రూ. 2-0-0

స్త్రీల ఎఱ్ఱ, తెల్లకుసుములు, ముట్టునొప్పి, ఋతుబద్ధము, రజోదోషములు మొదలగు గర్భాశయవ్యాధులనన్నిటిని కుదుర్చును. కేట్లాసుచితం. క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.




## వసంతకుసుమాకరము

ఆతిమూత్రము మధుమేహము రాచమురుపులకు దివ్యౌషధము
తులువు 200 కేటులాగు ఉచితము
వెంకటవసంతయుర్వేదనిలయము
తులువూరు ఆదిమూలాంధ్రదేశము

(2 వ పేజి తరువాయి)

సభలో తీర్మానము ఉపపాదింపవలెనని ఈ సభ వారు కోరుచున్నారు.

కర్ణాటకరాష్ట్రము

ప్రత్యేక కర్ణాటక రాష్ట్రమునకు జరుగుచున్న పన్నాహమును ఈసభవారు సమర్థించిరి. భారత దేశమును భాషాప్రయుక్తరాష్ట్రములుగా విభజింపవలెనని కోరుచున్న కర్ణాటక ప్రముఖులతో కలసిమెలసి పనిచేయవలెనని ఈసభవారు కోరుచున్నారు.

కాంగ్రెసుకు విన్నపము

ఒకటికంటె ఎక్కువ భాషలుగల రాష్ట్రములలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజన విషయమై మంత్రులు సన్నాహములు జరుపవలసినదిగ హెచ్చరిక గావింపవలెనని అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు ఈసభవారు విన్నవించుచున్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు తమిళనాడు ప్రజలుదరును తోడ్పడవలెనని ఈసభవారు విన్నవించుచున్నారు.

ప్రధానమంత్రి ఆక్షేపణకు అసమ్మతి

ప్రత్యేకాంధ్రరాష్ట్రమున కనుఖర్చును త్రాసుడు రెవిన్యూమూలముననే భరింపవలసి యుండునని ప్రధానమంత్రిగారు ఆక్షేపించినటుల అక్టోబరు 11 తేది "హిందు" "మదరాసుమైలు" పంచికలలో రిపోర్టు వెలువడెను. ఈ ఆక్షేపణపట్ల సభవారు తమ అసమ్మతిని ప్రకటించుచున్నారు.

తెలుగువారిలో కొందరు ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునకు ప్రతికూలురని ఆరోగ్యశాఖమంత్రి రాజమహేంద్రవరమున బహిరంగముగా చెప్పియుండిరి. ఈ ఆక్షేపణపట్ల సభవారు తమ అసమ్మతిని వెల్లడించుచున్నారు.

* * * *

గ్రంథాలయ మహాసభ

బెజవాడ, అక్టోబరు 26:—

నేటిదినము ఉదయం 8 గంటలకు దుర్గాకళామందిరమున ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ 21-వ సమావేశము జరిగినది.

పన్నాలసంఘాధ్యక్షులగు ఉయ్యూరురాజుగారు అధ్యక్షునకు ప్రతినిధులకు స్వాగత మొసగుచు ఉపన్యాసముతో కాలహరణ మొనర్పవలయునను ఉద్దేశము తనకు లేదని చెప్పి అధ్యక్షోపన్యాస మొసగవలయునని అధ్యక్షుని కోరిరి.

పిమ్మట మహాసభ అధ్యక్షులు వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారు తమ ఉపన్యాసమును చదివిరి. (ఉపన్యాసము నిన్న ప్రచురింపబడెను)

పిమ్మట ఆంధ్రుల పూర్వపుబౌన్నత్యమును ప్రస్తుత తనస్థితిని వివరించుచు దంటు సుబ్బావధాని, కల్లూరు సుబ్రహ్మణ్యదీక్షితులుగార్లు పద్యములు చదివిరి.

గ్రంథాలయముల ఆవశ్యకతనుసరించి శ్రీమతి ఈడుపుగంటి వెంకటరత్నమాంబగారు, పార్లమెంటరి కార్యదర్శి బి. సూర్యనారాయణమూర్తిగారు ఉపన్యసించిరి.

సాయంకాలము 6 గంటలకు మరల సభ జరుగుననియు అప్పుడు తీర్మానములపై చర్చ జరుగుననియు అధ్యక్షుడు ప్రకటించి సభను ఆపుదల చేసిరి.

* * * *

లలితకళా పారిశ్రామికప్రదర్శనము

గ్రంథాలయ సభ ముగియగనే దుర్గాకళామందిరమున ఆంధ్రదేశ లలితకళా పారిశ్రామిక వస్తుప్రదర్శన సభ ప్రారంభ మయ్యెను.

పన్నాలసంఘాధ్యక్షులగు చుండూరి వెంకటరెడ్డి శ్రేష్ఠిగారు స్వాగతోపన్యాసము చదివిరి. పిమ్మట ప్రదర్శనమును ప్రారంభించుచు కల్లూరి సుబ్బారావుగారు రసవ్యాసంచిరి. అటు పిమ్మట గద్దెరంగయ్యనాయుడుగారు అధ్యక్షతవహించి ఆశుధారగ ఒకగంటకాలము ఉపన్యసించిరి.

శ్రీయుతులు కల్లూరి సుబ్బారావు, గద్దెరంగయ్యనాయుడుగార్ల ఉపన్యాసములు రేపు పత్రికయందు ప్రకటింపబడును.)

అటుపిమ్మట సభ్యులందరు బెజవాడ మ్యూజియం భవనమునకు వెళ్లి అచ్చట ఏర్పరుపబడిన ప్రదర్శనమును చూచిరి.

శ్రీమతి అమ్మన్నరాజాగారు పతాకోత్సవమును జరిపిరి.

## లాహోరులో రాజప్రతినిధి

సర్ ఫజ్లి హుస్సేన్ గుణగణప్రశంస

సపరివారముగా ఢిల్లి బయలుదేరివెళ్లుట

లాహోరు, అక్టోబరు 26:—

లాహోరు ప్రభుత్వ కళాశాలలో సర్ ఫజ్లి హుస్సేన్ జ్ఞాపకార్థమై కట్టబడుచున్న పుస్తకభాండాగారముయొక్క శంకుస్థాపనము గావించుచు నేడు రాజప్రతినిధి కీ. శే. సర్ ఫజ్లీహుస్సేన్ గారి ఉత్తమగుణములను, దేశసేవనుగూర్చియాడెను. కీ. శే. సర్. ఫజ్లి హుస్సేన్‌గారు గొప్ప రాజకీయవేత్తయనియు, విద్యా విషయములలో చాల శ్రద్ధగా కృషి చేసెననియు, పంజాబుపుత్రత్నములలో నగ్రగణ్యుడనియు, మహమ్మదీయులలో నుత్తముడనియు, వేయేల ఉత్తములకుభారతీయులలో నొకడనియు అనుచు చెప్పెను. ఇట్టివాని జ్ఞాపకార్థమై నిర్మింపబడుచున్న పుస్తకభాండాగారము దేశాభివృద్ధికిని, రాష్ట్రాభివృద్ధికిని తోడ్పడుగాయని ఆయన కోరెను.

రాజప్రతినిధి ఢిల్లీ బయలుదేరి వెళ్లుట

లాహోరు, అక్టోబరు 26.—

లిన్‌లిత్గో ప్రభ్విత్రోడును, పరివారముతోడను జప్రతినిధి స్పెషల్ ట్రైనులో ఢిల్లికిబయలు దేరి వెళ్లెను. (అ. ప్రె.)

# చీనా-జపాను యుద్ధము

## చీనాసేనలు వెనుకంజ వేయుచున్నవి

టాచాంగు జపాను వశమైనది

షాంగైరంగములో ఇది ఆయువుపట్టు

చైనాసేనలు విషమావస్థలలో నున్నవి అందువల్ల సర్వసేనాని చియాంగ్‌కైషేకు నాంకింగు నుండి నూచోకు వచ్చెను.

(రూటరు)

షాంగై, అక్టోబరు 26;—

షాంగై యుద్ధరంగములోని ఆయువుపట్టులగు ప్రదేశములు జపానుసేనలవశమైనవి. చైనాసేనలు నేటి దినమంతయును వెనుకకు మరలి దక్షిణముగా పారిపోవుచున్నవి. కాని, 10కిలోమీటరుల ప్రాంతములో జపానుసేనలు అన్నివైపులను చుట్టుముట్టియున్నవి. ఆజపానుసేనల మధ్య వెనుకకు మరలిపోవు చైనాసేనలు చిక్కుపడినవి. ఈ రీతిగ పట్టుపడిన చైనా సైనికులు పూర్తిగా సంహరింపబడుదురు. లేదా నిరాయుధులుగా నొనర్చబడి అంతర్జాతీయ సెటిల్మెంటులోనికి తరిమివేయబడుదురు.

చైనా సేనలు తండోపతండములుగా షాంగైహాంగ్‌చౌ రైలు మార్గము వెంట పారిపోవుచున్నవని జపానుసైనికశాఖాప్రతినిధి బ్రిటిష్ సైనికాధికారులకు చెప్పెను. కాని యీ మాట విని చైనాప్రతినిధి నవ్వెను.

జపానుసేనలు టాచాంగును వశపరచుకొన్నందులకై షాంగైలోని జపానువారు విజయసంరంభముతో వేడుకలు వినోదములు జరుపుచుండిరి. కాని, కియాంగ్వను చాపేవద్ద నుండి చైనాసేనలు ఇంకనూ కదలిపోలేదని ప్రత్యేకముగా గూఢచిన యితరదేశవాసులు చెప్పుచున్నారు.

జపానుసేనలు టాచాంగును ఆక్రమించుకొన్నవని చైనాప్రతినిధి ఒప్పుకొన్నాడు. షాంగైరంగములో చైనావారికి టాచాంగు గొప్ప ఆయువుపట్టు

షాంగై నాంకింగు రైలు మార్గపు మధ్యభాగములో జపానుసేనలు ప్రవేశించి ఆక్రమించుకొన్నవి. అందువల్ల చైనావారు షాంగైనగరము నష్టపోకుండ ఆ రైలుమార్గముమీద రాజాలరు. షాంగైహాంగుచౌ రైలు మార్గముమీదనే వారు షాంగైకు రాగలరు మరొక మార్గము వారికి లేదు

నేటి రాత్రి కాంగ్వాను చాపేవద్దనుండిసూచౌ చైనాసేనలు ఆప్రదేశమును ఖాళీచేసి పోగలవని జపానువారు నిరీక్షించుచున్నారు. షాంగైనాంకింగు రైలుమార్గమును, షాంగై షాంఘేరైలు మార్గమును కలియునట్టి కూడలిస్థానము వద్ద నుండి సూచో ఉప్పులేరు యొక్క ఉత్తరపు ఒడ్డువెంట చైనాసేనలు కాంగ్వాను నాపేనుండి పారిపోయివచ్చి నుకాము చేయగలవు.

చైనాసేనలకు చాలా ప్రమాదకరమైన విషమావస్థ సంభవించినందున చైనాసర్వసేనాని యసుచియాంగుకైషేకుగారు నాంకింగునుండి సూచౌకు వచ్చిరి. వారే స్వయముగా సైనికవ్యూహములను నడిపించెదరు

యుద్ధమారంభమైనది మొదలుకొని 23-10-37 తేదీవరకును చైనావారు 250000 మంది మరణించిరనియు అందులో 67000 మంది రణరంగములో హతులైరనియు జపాను ప్రతినిధి చెప్పుచున్నారు.

లియూహో, హాంగై, సూచో, యీహూదు పట్టణములకును మధ్యస్థముగా నున్న త్రికోణ ప్రదేశములో 5 లక్షలుకాక 6 లక్షల చైనాసైనికులు చేరియున్నారట.

బ్రిటిషుయోధుని మరణమునకు

జపానువారి పరిహారము

లండను, అక్టోబరు 26:—

షాంగై అంతర్జాతీయ సెటిల్మెంటునందు పహారాలోనున్న బ్రిటిషుయోధుడు జపానువిమానములు పైనుండి ఫిరంగులు కాల్చుటవల్ల మరణించెను. ఆ రీతిగా అక్రమంగా ఫిరంగులను కాల్చిన వైమానికు లెవరో కనుగొని దండించెదమనియు బ్రిటిషు యోధుడు మరణించినందుకు నష్టపరిహారం చెల్లింపగెదమనియు జపాను విదేశాంగ మంత్రి యసుహిరోటాగారు తెలియజేయుచు టోకియోలోనిబ్రిటిషురాయబారికొక లేఖను అందజేసిరి. బ్రిటిషు గవర్నమెంటువారు యీ లేఖనుగురించి ఆలోచించుచున్నారనియు దానినిగురించి కామన్సుసభలో నొక ప్రకటన చేయబడుననియు తెలియుచున్నది.

షాంగైనార్తుస్టేషను జపానువశమయ్యెను

షాంగై అక్టోబరు 27:—

జపానుసేనలు ఒకక్కమ్మడిగా యుండుసుత్రోసికొనివచ్చినవి. చాపేహాంక్యూపార్కు వైపునుండి దండెత్తివచ్చినవి. షాంగై నార్తుస్టేషనును ఉదయం 6.50 Kollకు ఆక్రమించుకొనెను. అంతకుమందు 15 నిమిషములకుపూర్వమే అనతి చీనాసేనలు పారిపోయినవి. షాంగై నార్తుస్టేషనుమీద జపానుపతాకము ప్రతిష్ఠింపబడగానే దుందుభులు మ్రోగెను.

చాపే హాంక్యూ పార్కు వైపునుండి కొన్ని జపానుసేనలు ముందుకుసాగుచున్నవి. అదే సమయంలో దక్షిణపువైపునుండి టాబాంగు సులమరికొన్ని జపానుసేనలు షాంగైనాంకింగు రైలు

# ఫ్రెంచి స్టీమరుపై బాంబులప్రయోగము

బాంబులను ప్రయోగించిన స్టీమరు ఏదేశమువారిదో గుర్తింపలేదు

(రూటరు)

పోర్టుపెండ్రి, అక్టోబరు 25:—

బౌడుమెల్లా అను ఫ్రెంచిస్టీమరు మెరాకో నుండి ధాన్యపుపరకతో వచ్చుచుండెను. ఒక విమానము పైనుండి పోవుచు ఆ స్టీమరుపై బాంబులనువేసెను. వెంటనే రెండు ఫ్రెంచి యుద్ధనావలు వచ్చి ఆపరకులనావలోని నావికులను రక్షించెను. బౌడుమెల్లా స్టీమరు అచటనే విడిచి పెట్టబడెను.

ప్యారిసు, అక్టోబరు 25:

బౌడుమెల్లా స్టీమరు మునిగిపోయినది. ఇందువల్ల ఫ్రాన్సుదేశములో ఆగ్రహము ఎక్కువైనది. ఆ స్టీమరుమీద బాంబులను వేసినది. ఏ దేశమువారో నిర్ణయించిన పిమ్మట చేయవలసిన ప్రతీకారములనుగూర్చి ఫ్రెంచి అధికారులు ఆలోచించెదరు. బౌడుమెల్లా స్టీమరుయొక్క కప్తాను చెప్పినదేమనగా స్టీమరుపై ఫ్రెంచిపతాకములు ఎగురుచుండెను. ఓడపైభాగమున ఫ్రెంచిపతాకము పూర్తిగా రంగులతో చిత్రింపబడెను. ఇవన్నియును స్పష్టంగా కన్పించుచుండినను ఆవిమానము స్టీమరుపై బాంబులను వేసెను. ఆ స్టీమరుమీద బాంబులనువేసినది రెండు జలవిమానములు. ఆ రెండు విమానములమీదను నల్లని నీలువసర్చులు కలవు. స్టీమరు మునిగిపోవుటకు పూర్వము స్టీమరుపైనున్న 22 మంది నావికులును వారి సహాయార్థమై వచ్చిన ఫ్రెంచి యుద్ధనావపై నెక్కిరి.

పెర్పిజ్ఞాను, అక్టోబరు 25:—

బౌడుమెల్లా స్టీమరు బార్సిలో నాకు 40 మైళ్ల దూరములో నున్నమునిగిపోయినదని ఫ్రెంచి నౌకాశాఖవారు ప్రకటించిరి. బాంబులను ప్రయోగించిన విమానము ఎవరిదో గుర్తింపలేదు.

# బెల్జియం మంత్రివర్గపు రాజీనామా

(రూటరు)

బ్రస్సెల్సు, అక్టోబరు 25:—

బెల్జియం మంత్రివర్గము రాజీనామా నిచ్చుటకు నేటి మధ్యాహ్నమున్నర గంటకు తీర్మానించిరి.

మంత్రివర్గమునకు క్లిష్టావస్థ వచ్చినదిగనుక, యిచట బ్రస్సెల్సులో చీనా-జపాను యుద్ధము గూర్చి జరుగవలసిన 9 రాజ్యాల ప్రతినిధుల సమావేశము కొలదిదినములు వాయిదా పడగలదు. బహుశః 3-11-37 తేదీకి సమావేశముకావచ్చును. కాని యింతవరకును ఇదమిత్థమని తేదీనిర్ణయము లేదు.

మంత్రివర్గము నేటి రాత్రి రాజీనామా నీయగలదు. ఏదైనా ఆకస్మిక అవాంతరము వచ్చిననే తప్ప రాజీనామాయిచ్చుట ధ్రువము.

రాజీనామా యిచ్చుటకు గల కారణము లేదో వాన్ జీలండుగారు బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో చెప్పెదరు.

బెల్జియం నేషనల్ బ్యాంకు వ్యవహారముల సందర్భములో అనేక అవకతవకలను మంత్రివర్గువారు చేయుచున్నారు. ప్రభుత్వప్రతికూలపక్షమువారు చాలామందులనుండి ఆక్షేపించుచూ వచ్చిరి. జీవాన్ జీలాండు గారు ప్రధానమంత్రి గాకపూర్వ హుబ్యాంకునకు వైస్ గవర్నరుగా నుండిరి. ఈ బ్యాంకు వ్యవహారముల లోగాదాలవల్ల మంత్రివర్గము రాజీనామా నిచ్చుచున్నది.

వాన్ జీలాండుగారు నేటి సాయంకాలం 4 గంటలకు బ్రాడ్‌కాస్టులో ఉపన్యసించెదరట.

బ్రెసెల్సు, అక్టోబరు 26:—

బెల్జియం ప్రధానమంత్రి వాన్‌జీలాండుగారు తన రాజీనామాను ప్రెసిడెంటుకు అందజేసెను. (రూటరు)

విజయనగరము

మహారాజకుమారుగారికి

లండనులో శస్త్రచికిత్స

లండను, అక్టోబరు 25:—

విజయనగరము మహారాజకుమారుగారికి శస్త్రచికిత్స సరిగా జరిగినది. (రాయిటరు)

రాత్రిబాగుగా నిద్రపట్టుట

లండను, అక్టోబరు 26:—

విజయనగరం మహారాజకుమారుగారికి నేడు రాత్రి బాగుగా నిద్రపట్టినది. (రాయిటరు)

మార్గమును సమీపించుచున్నవి. పనుకబుమరలిపారిపోవుచున్న చైనాసేనలమీద జపానువిమానములు బాంబులను కురిపించుచునేయున్నవి. జపానుసేనలు కియాంగ్వానును ఫుట్టుపుపంచెము మైదానమును ఆక్రమించుకొనెను.

బ్రిటిష్ పహారామముపై జపాను

విమానముల దాడి

జెన్‌ఫీల్డు పార్కు వద్దబ్రిటిషు యోధులు పహారా కాయుచున్నారు. దానిమీద నేటి ఉదయము 6 గంటలకు జపాను విమానమొకటి పైనుండి మరఫిరంగులను కాల్చెను. క్రిందనుండి బ్రిటిషు సైనికులు విమానముమీదకు ఫిరంగులను పారుచేసి కొట్టిరి. విమానమునకు దెబ్బతగిలెనని యూహించుచున్నారు. విమానము వెంటనే పారిపోయెను.

# తాటస్థ్యోపసంఘము

## వ్యవహారములు స్తంభించినవి

రష్యను ప్రతినిధి నిర్ణయించిన మరతులు

ఇటలీ వైఖరి

(రూటరు)

లండను, అక్టోబరు 26:—

స్పెయిను యుద్ధవిషయమై ఏర్పడిన తాటస్థ్యోపసంఘముయొక్క సమావేశము నేడు లండనులో జరిగినది. రష్యను ప్రతినిధి యసుమెయిస్కీగారిట్లు చెప్పిరి:—

22-10-37 తేదీని తయారుచేయబడిన చిత్తు తీర్మానమును రష్యా ఆమోదించుచున్నది. కాని మూడు మరతులను విధింపగోరుచున్నది.

(1) స్పెయినులో ప్రభుత్వపక్షమునను, విద్రోహులపక్షమునను విదేశీయ సైనికులు కొందరు పోరాడుచున్నారు. ఈ విదేశీయ సైనికులు కొందరు పోరాడుచున్నారు ఈ విదేశీయ సైనికులు నామమాత్రముగా నైనను స్పెయినునుండి కొంతమేరకు వెడలిపోవలె ననేయెడల, యిరుపక్షములను పోరాడుచున్న సైనికులసంఖ్యను గమనించి, విద్రోహులపక్షమున పోరాడు సైనికులలో కొందరు ఏ దామాషాయో వంతు ప్రకారము స్పెయినునుండి తొలగిపోవలెనని నిర్ణయించెదరో ఆదామాషాయో వంతుప్రకారమే ప్రభుత్వపక్షమున పోరాడు విదేశీసైనికులు కూడ తొలగిపోవలెనని నిర్ణయించవలెను. ఇరుపక్షములలోను గల విదేశీసైనికులు సమానసంఖ్యా ప్రమాణముగా తొలగిపోవలెననుట ఆక్రమము. ఆరీతిగా నిర్ణయించేయెడల కోపకారణముగును.

(2) విదేశీసైనికులు కొంతవరకు తొలగింపబడుటవల్లనే స్పెయినులో పోరాడు ఉభయపక్షములకును సమరస్వత్వములు ఏర్పడగలవనేయెడల రష్యా అందుకు ఆమోదింపదు. విదేశీ సైనికులు పూర్తిగా తొలగింపబడినయెడలనే ఉభయపక్షములకును స్పెయినులో సమరస్వత్వములు నొసంగవలెను.

స్పెయినులోనున్న విదేశీపటాలములు పూర్తిగా తొలగింపబడినవనియు, తిరిగి కొత్తపటాలములు విదేశములనుండి స్పెయినుకు పంపబడుట లేదనియు స్పెయిను యుద్ధములో విదేశాలవారు జోక్యము కలుగజేసుకొనుట లేదనియు రష్యాకు నమ్మకము కలిగినపిమ్మట స్పెయినులో పోరాడు ఉభయపక్షములకును సమరస్వత్వములను అంగీకరించువిషయమై రష్యా ఆలోచింపగలదు. కాని, ఆ విషయమై ఎప్పుడు ఆలోచించదగునో ఆకాలనిర్ణయమును రష్యావారే చేయుదురు.

3. స్పెయినుపరిహద్దులలో కట్టుబట్టమైన పహారాయుండవలెను. సముద్రతీరములందును మెట్ట పరిహద్దులందును ఒక్కమారుగానే యీపహారా కట్టుదిట్టముగా నుండవలెను.

22-10-37 తేదీని తయారుచేయబడిన చిత్తు తీర్మానమునకు మెజారిటీ చాలావరకు అంగీకరించినట్లే యెంచవచ్చును. స్పెయినులో పోరాడు ఉభయపక్షములకును సమరస్వత్వముల నొసంగువిషయములో మాత్రము పైజెప్పిన మరతులను మెయిస్కీ నిర్ణయించెను. అందువల్ల తీర్మానము తిరిగి పరిశీలింపబడెను. సవరింపబడిన తీర్మానము తిరిగి ఆయా ప్రభుత్వములకు అందజేయబడెను. తాటస్థ్యోపసంఘము తిరిగి శుక్రవారము 10-30 గంటలకు సమావేశ మగును సవరింపబడిన తీర్మానము ఆమోదింపబడినట్లే యెంచవచ్చును.

నామకః కొందరు విదేశీయసైనికులు స్పెయినులోనుండి వెడలిపోయినయెడల చాలునన్నే మాటలు తీర్మానములో నుండి యెత్తివేయబడెను. స్పెయినులో విదేశీయ సైనికులు ఎందరుకలరో దరియాపు చేయుటకును ఇతర దరియాప్తులు చేయుటకును రెండుకమిటీలు నియమింపబడెను. ఆకమిటీలు ఏవే విషయములను గూర్చించి దరియాప్తులు చేయవలెనో నిర్ధారణ చేయుటకు కమిటీయొక్క చెయిర్మను, సెక్రటరీ నియమింపబడిరి. ఈకమిటీలు దరియాప్తుచేసిన పిమ్మట స్పెయినులో ఎందరు విదేశీసైనికులు కలరని నిర్ణయించెదరో ఆసంఖ్యలనే ప్రమాణముగా అందరు స్వీకరింపవలెనని మెయిస్కీ చెప్పెను. స్పెయినులో ఇటాలియను సైనికులు 40 వేలమంది మాత్రమే యున్నారని ఇటలీప్రభుత్వముచేసిన ప్రకటనను పూర్తిగా నిరసింపవలెనని మెయిస్కీ చెప్పెను అనుట దరియాప్తులు చేయుచుపోవుచున్న కమిటీల మూరు కాళ్లకు బంధమువేసినట్లుగా ఇటలీప్రభుత్వమే అనవసరముగా యీ సంఖ్యను ప్రకటించినది. స్పెయినులోని విదేశపటాలములన్నింటిని అనవసరండి పూర్తిగా తొలగించువిషయములో రష్యా పూర్తిగా ఏకీభవించుచున్నది. జర్మనీయున్ను, ఇటలీయున్ను ఒప్పంగిన జవాబులు చాలా సంక్షిప్తముగా నున్నవి. ఇటలీ పటాలములు విద్రోహుల పహారూర్థమై ఇంకను స్పెయినుకు పంపబడుచునే యున్నవి. కొలదిదినములక్రిందటనే మూడుపటాలములు కాడిజుకు చేరినవి.

ఇటలీయొక్క ధోరణి

రోమ్, అక్టోబరు 26:—

నేడు జరిగిన తాటస్థ్యోపసంఘపు వ్యవహారములవల్ల ఇటలీప్రభుత్వముయొక్క ధోరణి పూర్తిగా స్తంభించినది. గతశుక్రవారము ఇటలీయున్ను, రష్యాయున్ను అవలంబించిన వ్యవహారధోరణిని పూర్తిగా మార్చుకొనుచున్నట్లే యెంచుచున్నారు. కనుక గతజూలైమాసములో బ్రిటిష్‌వారు నిర్ణయించిన పథకమునే ఇటలీ స్థిరముగా అనుసరించి దానినే ఆధారప్రమాణముగా గ్రహించి చూడ్లాడులకు నిశ్చయమయినది.

కీ॥ శే॥ విజయనగరం

రాజాసాహెబుగారు

మరణ విచారణ వివరములు

మదరాసు, అక్టోబరు 27:—

శ్రీ శ్రీ అలకనారాయణరాజ గజపతిరాజ బహాదరుగారి వయసు 35 సంవత్సరములు. వీరు కొంతకాలమునుండి ఊపిరితిత్తుల క్షయవ్యాధివలన బాధపడుచు మదరాసులో మయిలాపూరులో తమ స్వకీయమందిరమున నివసించుచున్నారు. 1937 సెప్టెంబరునెల 9వతేదీని వీరు మదరాసు వచ్చిరి. మదరాసునగరం కింగుజార్జి హాస్పిటలుకు చేరిన డా॥ ఆర్. విశ్వనాథంగారు 1937 మే నెలనుండి రాజాగారికి చికిత్సచేయుచున్నారు.

నిన్న వేకువజామున అనగా 26-వ తేదీరాత్రి 3¼ గంటలకు నర్సు వెళ్లిచూడగా రాజాగారు పరుండియుండిరి. మరి పావుగంటకు నర్సు మరల వెళ్లిచూడగా రాజాగారు కనబడలేదు. ఆమె డాక్టరును పిలుచుకొనివచ్చెను. అపుడు రాజాగారు భూమట్టమునకు 30 అడుగుల ఎత్తునున్న మేడవసారుమీద నిలువబడియుండిరి. డాక్టరును నర్సును రాజాగారి చేరువకు వెళ్లులోపలనే రాజాగారు క్రిందకుదుమికిరి. డాక్టరును నర్సునుక్రిందికి వెళ్లి చూచుసరికి యింకను ఊపిరి ఆడుచునే యుండెను. గాని స్మృతి తప్పిపోయినది. వెన్నెముక యును ఎడమప్రక్క ఎముకలు రెండునువిరిగినవి. వారు రాజాగారిని లోనికి తీసుకొని వచ్చి స్మృతిని కలిగించుటకు ప్రయత్నించిరి గాని స్మృతిరాకుండనే రాజాగారు తెల్లవారుజామున నాలుగుగంటలకు మృతికొందిరి.

పోలీసువారికి తెలియజేయగా ఇనస్పెక్టరును సబుఇనస్పెక్టరును డిప్యూటీ కమీషనరును అసిస్టెంటు కమీషనరును అచటికి వచ్చిరి.

సర్ వేపా రామేశంపంతులు, డాక్టరు బి. బి. జే, ఎం. ఎం. భార్గవ, టి. రామమూర్తి, వి. కే. తిరువేంకటాచారిగార్లు పంచాయితీ దారులుగా నుండిరి. పోలీసు యిన్‌స్పెక్టరు అరుణగిరిమొదల్యారుగారు మరణ విచారణను జరిపిరి. డా॥ నర్సు, రాజాగారి తిల్లిగారును ఆ యింటనున్న యితరులును సాక్ష్యమిచ్చిరి.

నాజబ్బుకుదరదు. నేను ఆత్మహత్య చేసుకొందును. అని 15 రోజులనుండి రాజాగారు చెప్పుచుండిరి. ప్రాణము పోవుటకు యింజక్షను యివ్వవలెనని డాక్టరునడిగిరి.అని సాక్ష్యములవలన తెలిసినది. రాజాగారు ఆత్మహత్య చేసుకొనిరని పంచాయితీదారులు తీర్పుచెప్పిరి.

రాజాగారు ఆక్స్‌ఫర్డుమేయోకాలేజీలో విద్యనభ్యసించిరి. ఇండియాలోను ఇంగ్లాండులోను యూరపుఖండములోను విస్తారముగా సంచారం చేసిరి. వీరికి స్వంతవిమాన మున్నది. వీరు స్వయముగా విమానమును నడుపుదుండిరి ఇటీవలజరిగిన మదరాసు అసెంబ్లీ ఎన్నికలకు విజయనగరంగ్రామ నియోజకవర్గమువారు అత్యధికసంఖ్యగల వోట్లతో రాజాగారిని ఎన్నుకొనిరి.

వీరికి తల్లి, భార్య, నలుగురుపిల్లలు, తమ్ముడు మున్నగు చాలమంది బంధువులున్నారు. విజయనగరములో అంత్యక్రియలుజరుగును. స్పెషలు ట్రెయినులో వీరి శవమును విజయనగరము తీసుకొనివెళ్లిరి.

రాజాగారిమరణవార్త విని కార్యక్రమంత్రి ని. వి. గిరిగారు నిన్న ఉదయమున రాజాగారి మందిరమునకు వెళ్లి చూచిరి.

రాజాగారు 26-8-1902 వ తేదీని జననమైరి. వీరికి పరిపాలనలో పట్టమివ్వబడెను. విమానము నడుపుటలో ఏ. క్లాసు సర్టిఫికెటు యివ్వబడెను. వీరి తండ్రిగారు మృతినొందిన పిమ్మట 20 వ యేటనే రాజ్యభారమును వహించిరి.

మూడేళ్లు ప్రజారంజకముగా పరిపాలించిరి. 1935 కోర్టుఆఫ్‌వార్డ్సువారి పరిపాలన ఏర్పడింది. రాజాగారి వ్యక్తిస్వాతంత్ర్యముపై కోర్టు ఆఫ్ వార్డ్సువారి అధికారము 30-7-37 న దొరతనమువారు రద్దుపరచిరి.

మదరాసు అసెంబ్లీ మొదటిసభ జరిగినపుడు రాజాగారికి చాలజబ్బుగాయుండెను. వీరిని సవారిలో తీసుకొని వచ్చిరి. వీరు ప్రమాణము చేయగానే మరల తీసుకొని వెళ్లిరి.

రాజాగారు విద్యాధికులు విద్యాపోషకులు విద్యుచ్ఛక్తి, వైద్యము శాస్త్రము, సినీమా ప్రదర్శనములు మున్నగువాటిని గూర్చి వీరు చాల కృషి సలిపిరి. విజయనగరములో వీరి కోటలో అన్ని పరికరములతోను గూడిన సినీమా ప్రొజెక్టరును కట్టించిరి. తమకుటుంబము వారికి ప్రదర్శనములను చూపుచుండిరి

రాజాగారి తల్లిగారు శ్రీ లలితకుమారీదేవిగారు, రాజాగారి కొకసోదరిగూడ నున్నారు.

సర్. వి. టి. కృష్ణమాచారిగారు విజయనగరందివానుగా నున్నపుడు రాజాగారు పరిపాలనా విధానమును వారి వద్ద నభ్యసించిరి. 1922 వ సంవత్సరమున వీరు రాజ్యాధికారమును వహించిరి.

మదరాసు ప్రెసిడెన్సీలోనున్న అన్ని జమీందారీలలోను విజయనగరజమీందారీ చాల ధనవంతమైనది. రాజాగారు ఉదారభావములు కలవారు వీరు కాంగ్రెసుపట్ల చాల అభిమానమును చూపుచుండిరి.

మదరాసుకాలేజీలో విజయనగరం

విద్యార్థులు సానుభూతిని తెలుపుట

మదరాసు లాకాలేజీలో చదువుచున్న విజయనగరము విద్యార్థులు నేడు కళాశాల ఆవరణలో సమావేశమై, రాజాగారికి ప్రజలపైనగల ప్రేమ, విద్యాభిమానము, ఔదార్యము, దానధర్మములు మున్నగువాటినిగూర్చి కవీరుసాగారు వివరించిరి. రాజాగారి మరణమునకు యీ సభవారు సంతాపమును తెలుపుచు వారిఆత్మకు శాంతినొసగవలెనని భగవంతుని కోరుచున్నారు. అను తీర్మానమును పుష్పటూరు కాళిదాసుగారు రూపకాదించిరి. తీర్మానము యేకగ్రీవముగా నామోదింపబడెను. యీ సభవారు నేడు రాజాగారి కుటుంబమువారికి సానుభూతి తంతివార్తను పంపిరి - అని విద్యార్థులలో నొకరు వ్రాసిరి.

గౌ॥ యాకూబు

హుస్సేను గారు

ఆంధ్రదేశ సంచారము

మదరాసు, అక్టోబరు 27:—

గౌ॥ యాకూబు హుస్సేనుగారు, పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రిగారు ఆంధ్రదేశమున యీ దినవరీతి సంచారము చేయుదురు:—

అక్టోబరు 31 వ తేదీ రాత్రి పూరీ ఫ్యాసింజరులో మదరాసులో రాత్రి 8-40 గంటలకు బయలుదేరెదరు.

నవంబరు 1 వ తేదీ 7-12 గంటలకు బాపట్ల చేరుట, 8 గంటలకు అప్పికట్ల, 10 గంటలకు వినయాశ్రమము నందు సహకారం, రయితుల రాయితీ బారము. 11-30 గంటలకు, భట్టిప్రోలు 12-30 గంటలకు, చెల్లటూరు. 1 గంటలకు,కూచిపూడి, 2 గంటలకు తెనాలి బహిరంగ సభ.

2 వ తేదీ 8 గ. నుండివెలగు,8-45 గ. దుగ్గిరాల 10 గ పెదపాలెం (పతాకోత్సవం 11 గ. రేపేంద్రపాడు 11-30 గం పెదవడ్లపూడి 12-15 గ మంగళగిరి 1-15 గం గుంటూరు (బహిరంగసభ) రాత్రి 9-15 గ బెజవాడ.

3 వ తేదీ 7-30 గ బెజవాడనిడిచి వల్లూరు, పుయ్యూరు పులిగడ్డ (బందరుమీదుగ) 12 గ బందరులో కాంగ్రెసు సంఘంవారి విందు 1 గ. మునిసిపలు సన్మానము, జిల్లాబోర్డు సన్మానము. 2-45నుడివాడ. 3-20 పామర్రు 4- పుయ్యూరు. 5-15 బెజవాడ 6-30 బహిరంగసభ సన్మానములు.

4 వ తేదీ 9-30 రాజమండ్రి, తొర్రిగడ్డ. 4-కోరంగి 5-30 కాకినాడ బహిరంగసభ. 8 గ రాజమండ్రి.

5 వ తేది 7-30 ధవళేశ్వరం, 9-గ బొబ్బిలంక, 11-గ రాజమండ్రి, 4-గ విన్నపములు బహిరంగసభ. 7-14 గ.కలకత్తా మెయిలులో మదరాసు పోవుట.

6 వ తేదీ ఉదయం 8-10మదరాసుచేరుట

# విండ్సరుప్రభుదంపతుల పర్యటనము

జర్మనీలోను - ఫ్రాన్సులోను

(రూటరు)

మ్యూనిచ్, అక్టోబరు 23:—

ఇంగ్లాండుదేశపురాజుగా నుండి రాజ్యమును పరిత్యజించిన విండ్సరుప్రభువు పతీపత్నులుగా జర్మనీలో తన పర్యటనము పూర్తిచేసెను. వారు జర్మనీనుండి వెడలిపోవునప్పుడు వారి గౌరవార్థముగా అచట విందు చేయబడెను. జర్మనుప్రభుత్వాధికారులు తమ పర్యటనమును చక్కగా సాగించినందుకు విండ్సరుప్రభువు ఆ విందుసమయమున తన కృతజ్ఞత నెరింగించెను. విండ్సరుప్రభుదంపతులు రైలు ఎక్కి ప్యారిసుకు వెళ్లిరి.

ప్యారిసు, అక్టోబరు 24:—

విండ్సరుప్రభు దంపతులు మ్యూనిచ్ నుండి నేటి సాయంకాలము ప్యారిసునగరమునకు విచ్చేసిరి. ప్రజలు చాలమంది స్టేషనువద్దకు విచ్చేసి వారికి స్వాగత మొసంగిరి. విండ్సరుప్రభుదంపతులు హోటలుకు వెళ్లిరి.

# టర్కీలో క్రొత్తమ

ఆంధ్రపత్రిక
1937-వ సం॥ అక్టోబరు నెల 27-వ తేది
బుధవారము

## సార్వభౌముని ఆగమనము

నిన్నటిదినమున బ్రిటిషుపార్లమెంటు సమావేశమును ప్రారంభించుచు సార్వభౌముడు భారతదేశమును దర్శించుకు తూహలమును వెల్లడించెను. పంచమ జార్జి చక్రవర్తి కాలమున ప్రారంభింపబడిన ఆచారమును పురస్కరించుకొని, ఆంగ్లప్రభుత్వమువారి ప్రయాణము నేర్పరచియుందురు. భారతీయులలో రాజభక్తిని ప్రోత్సహించుటకును ఆంగ్లదేశముపై స్నేహభావమును వృద్ధిపొందించుటకును ఆంగ్లరాజకీయ నాయకులు మొదట నీయాచారమును ప్రారంభించియుందురు. ఇట్టి పర్యటనమును కొంతకాలము క్రింద నేర్పరుచుట కుద్దేశించిరి. కాని అపుడీ దేశమున రాజకీయపరిస్థితు లంత ప్రశాంతముగ లేనికారణము చే నా ప్రయత్నమును విరమింపవలసివచ్చెను.

భారతదేశము నెపుడు దర్శించునదియు సార్వభౌముడు దెలుపలేదు. ఈ విషయమును గురించి మేజరు అట్లీగారు ప్రశ్నింపగా, ప్రధానమంత్రికి బదులు సర్ జాన్ సైమనుగారు సమాధాన మొసగుచు మంచి తరుణమును కనిపెట్టి ప్రభుత్వమువారి పర్యటనమును ఏర్పరచదరని పల్కిరి. మంచి తరుణ మనగా ఎరిభావ మేమియో స్పష్టరుపలేదు. భారతీయులు సంతోషముతో సార్వభౌమునికి స్వాగత మొసగగల తరుణమని వారి అభిప్రాయ మైనచో, ఆంగ్లప్రభుత్వము వారి నభినందించెదము. అట్టితరుణమును సమకూర్చుట ఆంగ్లప్రభుత్వము వారిచేతులలోనే యున్నది బ్రిటిషు ప్రభుత్వమువారిటీవల గావించిన భారత రాజ్యాంగచట్టము, భారతీయులలో గాఢమగు అసంతృప్తిని కల్గించెను. అందును ముఖ్యముగ, ఫెడరలు రాజ్యాంగనిర్మాణమును, భారతీయులెల్లరు తీవ్రముగ ప్రతిఘటించుచున్నారు. సంస్థానప్రజలకు ప్రాతినిధ్యము లేకుండ చేయుటయు, నిరంకుశు లగు సంస్థానాధిపతులకే కేంద్ర శాసనసభలలో మూడవవంతు ప్రాతినిధ్యమును కట్టిపెట్టుటయు, బ్రిటిషు ఇండియాప్రజలందరకును అసంతృప్తిని గల్గించెను. కేంద్రఫెడరలుప్రభుత్వమున సైనిక, విదేశాంగ, రాజకీయ మతశాఖలను ప్రజాప్రతినిధుల కధికారములేకుండ చేయుటచే, నామమాత్రమగు నీస్వపరిపాలన, సంస్థానాధీశులనుగూడ నిరుత్సాహపరచుచున్నది. గవర్నరుజనరలున కొసగబడిన ప్రత్యేకాధికారములు బాధ్యతాయుతపరిపాలనను నిర్జీవమొనర్చుచున్నవి. ఇట్టి ఫెడరలురాజ్యాంగమును సంస్థానాధిపతులు సమీపింపజంకుచున్నారు. ముస్లింలీగువారు జిన్నాగారినాయకత్వమున, ఎటులైనను దీని నమలులోనికి రాకుండజేయుటకు శపథము పూనియున్నారు. కాంగ్రెసుమహాసభ ఫెడరలురాజ్యాంగమును భగ్నమొనర్ప నిశ్చయించుకొనెను. ఆ రాజ్యాంగమున కీదేశమున ఒక్కమిత్రుడైనను లేడు. ఫెడరేషనును బలవంతముగా ప్రవేశపెట్టుప్రయత్నముల నిరోధించుటకు కాంగ్రెసుకార్యసంఘముహా రొకప్రణాళికను చర్చించుచున్నటులగూడ వార్తలు దెలుపుచున్నవి. ప్రజాభిప్రాయమును సరకుగొనక, ఫెడరలు రాజ్యాంగమును బలవంతముగ అమలుజరుపుటకు యత్నించుచో, ఆ నేతుహిమాచలము దేశమంతటను బ్రహ్మాండమగు ప్రతిఘటనము బయలుదేరుసూచనలు గన్పడుచున్నవి. వ్యవహారపరిస్థితు లిటు లున్నంత కాలము, "మంచితరుణ మే"ర్పడగలదని, బ్రిటిషు మంత్రివర్గమువా రెటుల తలంపగలరు? ఫెడరలురాజ్యాంగమును తాత్కాలికముగ నిలిపియుంచి, ఈలోపుగ సార్వభౌమునిపర్యటనమును ముగించవచ్చునని మంత్రివర్గమువారు తలంపవచ్చును. కాని అట్టిపరిస్థితులలో గావింపబడు పర్యటనము, ప్రజలయందు క్రొత్త యుత్సాహము నేమాత్రమును జనింపజేయజాలదు. ప్రజలలో ఆంగ్లదేశము నెడల ఇతోధిక మగు స్నేహభావమును పెంపొందింప జేయజాలదు. అట్టితరి, సార్వభౌముని పర్యటనమువలన, బ్రిటిషుప్రభుత్వమువారు సాధించిన ప్రయోజన మే ముండును? -

కనుక, బ్రిటిషుప్రభుత్వమువారి లోపున, భారతదేశము, సార్వభౌముని పర్యటన ఫలప్రదమగుట కవసరమగు అనుకూలపరిస్థితుల కల్పించవలెను. ఇది వారి కేమాత్రమును కష్టసాధ్యము గాదు. ఇటీవల జరిగిన రాష్ట్రీయ శాసనసభ ఎన్నికలలో ప్రజలు జాతీయ మహాసభపై తమకుగల విశ్వాసమును ప్రకటించిరి. ఆ నిర్ణయము నంగీకరించి బ్రిటిషు ప్రభుత్వమువారు జాతీయ మహాసభా నాయకులతో సంప్రదించి, ఫెడరలురాజ్యాంగమును భారతీయులకు సంతృప్తికర మగు రీతిని సంస్కరింపవలెను. జాతీయ మహాసభ ఇంకను గాంధిమహాత్ముని పలుకుబడియందున్నది కనుక జాతీయ మహాసభను సమాధాన పరచుటకు ఇప్పటికంటె మంచిసమయము బ్రిటిషు ప్రభుత్వమువారికి లభింపజాలదు. ఇట్టి సమాధాన పద్ధతివలన ఆంగ్ల ప్రభుత్వమువారు 35 కోట్ల భారతీయులకు ఆంగ్ల సార్వభౌమునికి, హృదయపూర్వకమగు స్వాగతము నర్పించు పరిస్థితుల కల్పించినవా రగుదురు. శిథిలమగుచున్న ఆంగ్ల భారత సంబంధముల దృఢతర మొనర్చుటకు సార్వభౌముని కవకాశ మొసగినవా రగుదురు. ఇందుకు తగిన ధైర్యసాహసములును, దూరదృష్టియు, విశాలభావమును, ఆంగ్ల రాజకీయ నాయకులు ప్రదర్శింపనిచో, మంచియవకాశమును జారవిడచినవా రగుదురు.

### సింహళప్రభుత్వసమాధానము

సింహళమునకు భారతీయకూలీల నంపు విషయమున భారతప్రభుత్వమువారు సూచించిన షరతులకు సింహళప్రభుత్వమువారు సమాధాన మొసగిరి. సింహళమునందు ఎగువప్రాంతములకు గొనిపోబడువారికి న్యాయమగు కనీస వేతనములను ఇప్పించుటకు వారంగీకరించుట సంతసదాయకము. తోటలలో పనిచేయు భారతీయులకు స్థానికగ్రామసంఘముల వోటింగు హక్కులను తిరిగి ఇచ్చు విషయమును ఆలోచించెద మనిగూడ వారు వాగ్దాన మొనర్చిరి. భారతీయ పాటకజనుల వోటింగుహక్కుల తొలగించు ఆర్డినెన్సుల సవరించుట కధికారము గల స్థాయిసంఘమువా రావిషయము నాలోచించుచుండి రని దెలిపిరి. కాని, ఈ విషయమున తుదిపరిష్కారము చట్టసభవారి చేతులలో నున్నది. చట్టసభలో భారతీయులకు బలమగు ప్రతికూలమగు పక్షమొకటి గలదను విషయమును మరువరాదు. తోటలలో పనులచేయుటకు భారతదేశమునుండి పాటకజనుల తెప్పించు విషయమున నిటీవల చట్టసభలో జరిగినచర్చను పరిశీలించుచో, మంత్రివర్గమున గూడ ప్రతికూలురు కొందరున్నట్లు గోచరించును. మంత్రివర్గమువా రీవిషయమున స్పష్టమగు జవాబు నొసగజాలకపోవుట కదియే కారణమై యుండును. ఇచటనుండి పంపబడు భారతీయులకు సరియగు పౌరసత్వము లొసగబడు ననియు, అవమానములకు గురిచేయబడరనియు నమ్మకము గల్గిననేదప్ప, ప్రభుత్వమువారు, సింహళమునకు కూలీల నంపుట కంగీకరింపరాదు. జాతీయాత్మగౌరవమునకు సంబంధించిన ఇట్టివిషయములలో, ప్రభుత్వమువారు తమపట్టు నేమాత్రమును సడలింపరాదు. ఆర్డినెన్సులను చట్టసభచే సత్వరముగ సవరింపజేయుట సింహళప్రభుత్వమువారికి కష్టసాధ్యము గాదు. అందుచే అవసరమగునో వారి నీవ్యవహారమును సత్వరముగ పరిష్కరింపవలెనని గోరవచ్చును. భారతీయులపై నిషేధముల పూర్తిగ తొలగింపబడకపూర్వ మా దేశమును భారతీయకార్మికులను వలస పంపుట జాతీయాత్మగౌరవమునకు భంగకరము..

### శ్రీ సారస్వత నికేతనము

వేటపాలెమునందలి శ్రీ సారస్వత నికేతనమువారు ప్రచురించిన 19 వార్షిక నివేదిక, సర్వతోముఖమగు అభివృద్ధిని ప్రకటించు చున్నది. 19 వత్సరముల క్రింద, కీ॥ శే॥ ఊ. వేం. శ్రేష్ఠిగారి గ్రంథాలయమును స్థాపించిరి. గుంటూరు జిల్లా కిపు డిది కేంద్రగ్రంథాలయమై వెలయుచున్నది. ఒక్క వేటపాలెము నందేగాక, బాపట్ల మొదలగు పట్టణములకుగూడ ఇటనుండి గ్రంథములు నంద జేయుచున్నారు. క్రొత్తగా ప్రారంభింపబడిన ఈపద్ధతి నింకను అభివృద్ధి చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. గ్రంథాలయమున కనుబంధముగ ఉచిత పఠనాలయ మేర్పరుపబడెను. చెన్నపట్టణమునందలి కన్నిమరా గ్రంథాలయమునుండికూడ గ్రంథముల తెప్పించి సభ్యుల కొసగుచుండిరి. ఈ విధముగ గ్రంథాలయసభ్యులకపూర్వమగు సౌకర్యములు కల్పింపబడెను. గ్రంథపఠనసౌకర్యములతో నూరకొనక, వ్యాసరచనపోటీలను, సంస్కృత హిందీ పాఠశాలలను, సభలను, ఉపన్యాసములను, హరికథలను, ఆటలపోటీలనుగూడ యేర్పరచి, గ్రంథాలయమును ప్రజల కెక్కువ ఆకర్షణీయముగ నొనర్చుచుండిరి. ఉత్సాహపరులగు, గ్రంథాలయకార్యనిర్వాహకులను ధర్మకర్తయగు జయరామదాసుగారిని ఇందు కభినందింపవలసియున్నది. గ్రంథాలయము నింకను ప్రజల కుపయోగకరముగ నొనర్చుటకు వీరు గావించు ప్రయత్నములు ప్రజాదరణ బడయగలవని నమ్ముచున్నాము.

## చీరాల పొగాకు ఫాక్టరీ

ఒక కూలివాని మరణము, సమ్మె కట్టు

(స్వకీయవిలేఖరి)

మదరాసు, అక్టోబరు 27:—

ఇచటనున్న ఆంగ్లేయుల పొగాకు ఫాక్టరీలో ఒక దూలముపడి ఒక కూలివాడు చనిపోయెను. దానిపై పనివాండ్రు 1200 మంది (సుమాస్తాలు, మేస్త్రీలు, స్త్రీలు ఓవర్సీరులు గూడ సమ్మె కట్టిరి. ఫాక్టరీ పనివాండ్ర కష్టము లధికముగనున్నవని, సౌకర్యములు కోరుచు అందరు పనిమానిరి. పరిస్థితులు శాంతముగనే యున్నవి. బాపట్లనుండి కాంగ్రెసునాయకులు మల్లాది యజ్ఞనారాయణగారు వచ్చి సమ్మె పరిష్కారము జేయుటకు తగిన యేర్పాటులు జేయుచున్నారు.

మ. యజ్ఞనారాయణగారు ఇట్లు తంతివార్త నంపుచున్నారు:— నేను 1 గం. చీరాల పోయితిని. పనివాండ్రు చాల అసంతృప్తిచెంది సమ్మె కట్టియున్నారు. పనిగంటలు యెక్కువనియు, యజమానులు అమర్యాద చేయుచుందు రనియు, కూలిచాలదనియు, మధ్యాహ్నము తిండికిగూడ వ్యవధి లేదనియు, సెలవు నిబంధనలు సరిగా పాటించలేదనియు యిత్యాది కారణములెన్నో చెప్పుచున్నారు. ఇచట కార్మిక సంఘములేదు. పనివాండ్రు శాంతముగనుండి, తమ కోర్కెలను వ్రాతమూలకముగ తెలుపవలెనని సలహా చేసితిని.

### కీరపండరీక్షేత్ర కార్తికశుద్ధ ఏకాదశి బ్రహ్మోత్సవము

భూలోక వైకుంఠమని ప్రసిద్ధిజెందిన శ్రీ కీరపండరీ క్షేత్రమున కార్తికశుద్ధ దశమి (13-11-37) లగాయతూ పౌర్ణిమ వరకు ఉత్సవంబు యథావిధిగా జరుగును. ఉత్సవ సందర్భమున ముఖ్యదినము ఏకాదశి. దేవుని దర్శనముచే ముక్తి కలుగును.

## సార్వభౌముని ప్రసంగము

### 6 వ జార్జి చక్రవర్తి ఇండియాకు రాగోరుచున్నాడు

పార్లమెంటు సభారంభోపన్యాసమును చక్రవర్తి యొసంగెను

లండను, అక్టోబరు 26:—

పార్లమెంటుసభను ప్రారంభించుచు నేడు ఆరవ జార్జి చక్రవర్తి ఉపన్యసించెను. ప్రభువుల సభను నేడు రాజదంపతులు విచ్చేయుటయు మున వెస్టుమినిస్టరువద్ద జనులు తండోపతండములుగా చేరియుండిరి. రాజుగారును రాణీగారును రాచబిరుదులతో పట్టపుగుఱ్ఱముల బండీమీద లండను వీధులగుండ స్వారి జెడిలిరి. పట్టాభిషేకమైన పిమ్మట రాజదంపతులు యీరీతిగా రాజలాంఛనములతో స్వారివెడలుట కిదియే మొదటి పర్యాయము. పట్టాభిషేకమైనతర్వాత రాజ్యాధికారమును స్వీకరించి పార్లమెంటుసభలో రాజుగా ఉపన్యసించుట కిదియే మొదటిపర్యాయము. రాజుగారు సభలో ఉపన్యసించుచుండగా, రాణీగారు ప్రక్కనే కూర్చుండిరి. రాజుగారు వ్రాసివెట్టుకొని ముందు వారిపర్యుత్థమై జనులు సెయింటు జేమ్సు రాజమందిరమునిండ్ల గుంపులుగా క్రిక్కిరిసియుండిరి. మొట్టమొదట ఆకసము, మబ్బుగా నుండినను తర్వాత మబ్బువీడి చక్కగా ఎండకాయుచుండెను. ప్రభువులు చాలమంది తమ కుటుంబలాంఛనము లైన ఆభరణములనుధరించి వారి రాకకై నిండు ముస్తాబుతో ఎదురు చూచుచుండిరి. రాజుగారి కుమార్తెయైన ఎలిజబెతుకూడ పార్లమెంటుసభకు వచ్చెను. కాని ప్రధానమంత్రిగారు కీళ్లనొప్పుల వల్ల బాధితులై సభకు రాజాలకపోయిరి.

### రాజుగారి యుపన్యాసము

ఈ సంవత్సరము నవంబరు నాసములో ఇంగ్లాండుకు విచ్చేయవలసినదిగా బెల్జియం రాజును ఆహ్వానించితిని. రాబోవు సంవత్సరము వసంత ఋతువులో ఇంగ్లాండుకు విచ్చేయవలసినదిగా రుమానియారాజును ఆహ్వానించితిని. వారి రాకవల్ల ఉభయదేశములతోను ఇంగ్లాండుకు గల సఖ్యము వృద్ధి కాగలదు. స్పెయిను యుద్ధవిషయములో నామంత్రులు చాలా ఆందోళన కలిగియున్నారు. స్పెయిను దేశపు ప్రజలకు శాంతిని కలుగజేయుటకై నా మంత్రులు తమ సర్వశక్తులను వినియోగించెదరు.

స్పెయినుయుద్ధవిషయములో యితరదేశముల వారు జోక్యము కలుగజేసికొనక తటస్థముగా నుండుటవల్లనే స్పెయినులో శాంతి ఏర్పడగలదు.

దూరప్రాచ్యదేశములలో జరిగెడి (చీనా-జపాను) యుద్ధవ్యవహారములగూర్చి నా ప్రభుత్వము శ్రద్ధవహించుచున్నది. ఈ యుద్ధవిషయములో ఇతరదేశ ప్రభుత్వమునకు చేయవలసిన సహాయమును నాప్రభుత్వము చేయగలదు. జాతి సమితిద్వారా గాని లేదా అన్యథా గాని అచటి పోరాటమును శాంతింపజేయుటకు తోడ్పడును.

నా భారతదేశసామ్రాజ్యమును సందర్శించుటకు ఎప్పుడు సాధ్యమగునాయని తగిన తరుణమునకు ఉత్సాహానందములతో నిరీక్షించుచున్నాను.

బ్రిటిషు సైనికాయుధ పరికరాభివృద్ధి వేగముగా చేయబడుచున్నది. శత్రు విమానములు దాడి వెడలినయెడల అసహాయులైన పౌరులకు హానికలుగకుండ కాపాడుటకై పూర్తిగా ఏర్పాట్లుచేయుట కొక చిత్తుచట్టము పార్లమెంటులో ప్రతిపాదింపబడనున్నది.

వ్యాపారపరిశ్రమలు క్రమేణ అభివృద్ధిపొందుచున్నవి. గత సంవత్సరము కన్పించిన అభివృద్ధియే యీసంవత్సరమును కన్పించగలదు.

బొగ్గుగనుల రాయల్టీలను ఏకముగా చేయుటకును ప్రభుత్వమువారిచే బొగ్గుగనులు నిర్గ్రహింపబడుటకును ఒక చిత్తుచట్టము ప్రతిపాదింపబడబడనున్నది. వాటాల క్రయవిక్రయవ్యాపారములో మోసములుజరుగకుండ నివారించుటకు క్రొత్త చిత్తుచట్టము ప్రతిపాదింపబడనున్నది. క్లబ్బులలో జరుగు దుష్ప్రవర్తనములను నివారించుటకు మంచి నిబంధనలు కొన్ని ప్రతిపాదింపబడనున్నవి.

ప్రజారోగ్యాభివృద్ధి మిత్తమై ఎక్కువప్రచార ప్రబోధములు ఆంగ్లదేశమంతటను విరివిగా సాగింపబడును.

కామన్సుసభలో రాజుగారుపన్యసించినందుకై రాజుగారికి వందనములు సమర్పించుటతో సభాకార్యక్రమము ఆరంభమయ్యెను. కైసెను బాల్ఫరుగారును, మాచేనుగారును ఆస్థానపు ముస్తాబుతో కత్తులను నడుముకు వ్రేలాడగట్టుకొని సభలో నిలువబడిరి. రాజుగారికి కృతజ్ఞతావందనములను యీ సభవారు సమర్పించుచున్నారను తీర్మానమును కైసెను బాల్ఫరుగారు ప్రతిపాదించిరి.

మాచేనుగారిట్లుచెప్పిరి:— ఇండియాదేశములో నూతనరాజ్యాంగవిధానము అమలులోనికి వచ్చియున్నది. అట్టి రాజ్యాంగవిధానము చక్కగా అమలుజరుగునట్లు ప్రోత్సహించుటకు జుగారు ఇండియాకు వెళ్లుటయే దివ్యమైన సాధనోపాయముగా నుండును

కామన్సు సభలో అట్లీగారు మాచేనుగారి తర్వాత మాట్లాడుచు నిట్లు చెప్పిరి:— ప్రధానమంత్రి చేంబర్లేనుగారు కీళ్లవాతము వల్ల సభకు రాజాల నందున వారిస్థానే సైమనుగారు నేడు వ్యవహరించు చున్నారు. కనుక రాజుగారు ఇండియాకు పోవు ఎప్పుడో సైమనుగారు తెలియజేయుగలరా?

సైమనుగారి జవాబు:— ఆవిషయమై రాజుగారు చెప్పినమాటలకన్న ఎక్కువ మరేమియు చెప్పకుండుటయే యుక్తముగా నుండును. రాజుగారు ఇండియాకు పోవలెనని కుతూహలులైయున్నారు. వారి ఇండియా ప్రయాణము చాలా ముఖ్యమైనవి శేషము. వారు ఇండియాకు ఎప్పుడు పోవుటకు బాగుండునో నిర్ణయించునప్పుడు చాలా ప్రశస్తతమమైన మహూర్తమే అందుకు నిర్ణయింపబడును.

అట్లీగారు:— ప్రాచ్యదేశ వ్యవహారముల విషయములో బ్రిటిషుప్రభుత్వమువారి ధోరణిని నిర్ధారణగా తెలియజెప్పలేదు.

### సైమనుగారి యుపన్యాసము

ప్రధానమంత్రి చేంబర్లేనుగారి స్థానే సైమనుగారిట్లుపన్యసించిరి:—

మనదేశపువ్యాపారము క్షీణించుచున్నదనుటకు సూచనలు వున్నవని నేనుతలంపను. వ్యాపారాభివృద్ధికై జరుగు పనులలో తాత్కాలికముగా విఘాము మేర్పడినను అది శాశ్వతము కాదు.

### కార్మికసమస్యలు వారి తీర్మానము

రాజుగారి యుపన్యాసమును తియారుచేయుటలో ఆయనకు సలహాదారులైనవారు విదేశరాజ్యాంగతంత్రములో చాలా జంకుగొంకులను కనబరచియుండిరి. ప్రాతిపదికములైన నూతన సంస్కారమాత్రములకు కార్యోద్యుక్తులను నిర్ణయించుటకు తగిన సమర్థత చూపలేదు. ప్రజల జీవితాను భవప్రమాణమును గాని ప్రజల సంపన్నస్థితి గాని ధర్మమైన పద్ధతులలో వృద్ధిచేయుట తగిన వ్యవహారధోరణిని కనుపరచలేదు. కనుక ఆ సలహాదారులు ప్రజల విశ్వాసమును గోల్పోయిరి - ఆను తీర్మానమును కార్మికపక్షమువారు కామన్సు సభలో ప్రతిపాదింపగోరుచు ముందుగా తెలియజేసిరి.

### ప్రభువుల సభ

ప్రభువులసభలో లామింగుటనుప్రభువు సభాధ్యక్షతవహించెను.

పాలస్తీనా వ్యవహారముల సందర్భములో ఆంగ్లేయులకును మహమ్మదీయులకును ఉండవలసిన మైత్రినిగూర్చి చర్చ జరిగెను.

ఇండియాగవర్నమెంటు వ్యాపారశాఖామంత్రి సర్ జఫరుల్లాఖానుగారు యిట్లుచెప్పిరి :—

పాలస్తీనా తగాదా అఖిలమహమ్మదీయలోకమునకు సంబంధించిన సమస్యగా పరిణమించగలదు. పాలస్తీనాకు సంబంధించిన నాయకులందరును పాలస్తీనాలోనాక మరొకచోట ఒక్కరాండుటేబిలు సభలో సమావేశమై ఆచటి. చిక్కులనుగూర్చి ఆలోచించవలెను. తగిన సలహాలనొసంగవలెను.

పాలస్తీనాలో ఏదైన నొక ఫెడరేషను ప్రభుత్వము ఏర్పడవలెను. ఆ ఫెడరేషనులో అరబ్బులకే అధికారప్రాధాన్య ముండవలెను. కాని, యూదుల హక్కులకు భంగము కలుగకుండ సంరక్షణ లుండవలెను.

పాలస్తీనాలోని అరబ్బీ నాయకుడు ఇనీథెలాగారు, చెప్పిన దేమనగా, పాలస్తీనాకు జాతీయ స్వతంత్ర పరిపాలనమును ఒప్పంగి, అచటి అల్పసంఖ్యాక వర్గముల హక్కులను కాపాడుటకు బందోబస్తులు చేయవలెను.

### నెత్తిపై లాఠీతో కొట్టుట

బారిలీ, అక్టోబరు 26:—

గడచిన సాయంకాలము బారిలీ జంక్షనులో రైలు దిగుచుండగా ఎవరో లాఠితో కౌన్పూర్ వాస్తవ్యులగు సి. టి. ఆలెక్‌గారిని నెత్తిమీద కొట్టెను. ఆదెబ్బతో కొంతకాలము సొమ్మసిలిపోయెను. కొట్టినవ నిని వెంటబడి పట్టుకొని పోలీసువారి స్వాధీనము చేసిరి. విచారణ జరుగుచున్నది. (ఆ. ప్రె)

## "వందేమాతరం"

### జాతీయగీతముగా పరిగణింప వలెనని పూనాపౌరులు తీర్మానించుట

పూనా, అక్టోబరు 26:—

"వందేమాతరం" గీతమును జాతీయగీతముగాపరిగణింపవలెనని పూనాపౌరులు నేటి ఉదయము బహిరంగసభలో తీర్మానించిరి. వందేమాతరం దినోత్సవము సందర్భమున మహారాష్ట్రమున వివిధ ప్రాంతములందు హిందూఖిలా యాజమాన్యమున బహిరంగ సభలు జరిగెను. (ఆ. ప్రె.)

## కాంగ్రెసు పతాక

### మైసూరు ప్రభుత్వవైఖరి

దివాన్ సర్ ఇస్మాయిల్‌గారికి నారిమన్‌గారి లేఖ

బెంగుళూరు, అక్టోబరు 27:—

మైసూరు సంస్థానమున కాంగ్రెసు జాతీయ పతాకమును ఎగురవేయకూడదని నిషేధించు ప్రభుత్వఉత్తరవునుగూర్చి కె. యఫ్. నారిమన్‌గారి క్రింది లేఖను మైసూరు దివాన్ సర్ మీర్జాఇస్మాయిల్‌గారికి వ్రాసిరి:—

"ఈ నెల 16 తేదిని మైసూరు ప్రజాప్రతినిధి సభలో ఉపన్యసించుచు "కాంగ్రెసు గొప్పరాజకీయ పక్షము. ఇట్టి రాజకీయ పక్షము శాస్త్రీయమైన సభలు, సమావేశములందు కాంగ్రెసు జండాను ఎగురవేయుటకు మా కెట్టిఅభ్యంతరము లేదు. సంస్థాన పతాకముతో వైరుధ్యాధికప తలపెట్టిన అట్టిప్రయత్నములకు మేము అవకాశ మొసంగము" అని మీరు చెప్పియుంటిరి. నేటి ఉదయము ఒకపబు ఇన్‌స్పెక్టరు బెంగుళూరు జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువును నాకు అందవేసెను. బహిరంగప్రదేశములందు కాంగ్రెసు పతాకమును ఎగురవేయుటకు వీలులేదని ఆ ఉత్తరువు సారాంశము.

ఈ ఉత్తరువుసంగతి మీకు తెలిసియే యుండునని నేను తలచెదను. ఈ ఉత్తరవు ప్రజాప్రతినిధిసభలోని మీ ప్రకటనకు విరుద్ధముగా ఉన్నది. ఈరీతిగా ఉండిన ప్రజలు నిజస్థితిని కనుగొనజాలరు. అభిప్రాయభేదములు లేకుండా చేయుటకని మీరు ప్రకటన గావించితిరి. మీప్రకటనవలన భేదాభిప్రాయములు ఇంకా ఎక్కువయినవి. కాని తగ్గలేదు.

సంస్థాన పరిపాలనాకార్యనిర్వహణమున అధికారి యగు మీ ప్రకటన అధికారవైఖరిని వెల్లడించునని యే నేను భావించెదను. అందు కనుగుణముగా మేజస్ట్రేటు ఉత్తరువు పరిరంపవలసి యుండును. ప్రభుత్వ వైఖరిని స్పష్టపఱచిన, ప్రజలకు ప్రభుత్వోద్యోగులకుగూడ అనవసర ప్రయాస లేకుండా పోవును.

ఈ లేఖను వ్రాయుటలో నా ఉద్దేశమును మీరు గ్రహించెదరని తలచుచున్నాను. పైటివారు సంస్థానవ్యవహారములందు అనవసరముగా జోక్యము కలిగించు కొనుచున్నారని మీరు భావింపరనియే నేను నమ్ముచున్నాను.

### కాంగ్రెసు రికార్డు స్వాధీనపఱచుకొనుట

రాత్రిపూట కాంగ్రెసుసంఘమువారి కార్యాలయము తలుపు బ్రద్దలుకొట్టి రికార్డు స్వాధీనపఱచుకొనిరని బోరాడ్‌నగర జిల్లాకాంగ్రెసు సంఘ కార్యదర్శి ఆసోసియేటెడ్ కార్యాలయమునకు తెలియబఱచిరి. అక్కడ ఉన్న కాంగ్రెసు వాలంటీరును కొట్టిరి. వాలంటీరు ప్రస్తుతము ఆసుపత్రిలో ఉన్నాడు. కాంగ్రెసు పతాకమునుగూడ తీసివేసిరి. (ఆ. ప్రె. స్వై.)

## గో. గిరిగారు

### కార్మిక సమస్యలగూర్చి కాం॥ సంఘమునకు అభిప్రాయములు పంపుట

మదరాసు, అక్టోబరు 27:—

ఆచార్య జె. బి. కృపాలినీగారు, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మదరాసు కార్మికమంత్రి గో. వి. వి. గిరిగారికి 30 వ తేదివరకి కలకత్తా వచ్చి బొంబాయి సంయుక్త రాష్ట్రీయులమంత్రులతో కూడ కార్మికసమస్యలనుగూర్చి సంప్రదించవలెనని ఆహ్వానించుచు తంతినంపిరి.

గో. గిరిగారు అస్వస్థతగ నున్నందువలన పోజాలక, తమ అభిప్రాయము ను వర్కింగుకమిటీవారి విచారణకై పంపిరి.

### గోడ కూలి ఇరువురు మరణించుట

బొంబాయి, అక్టోబరు 26:—

నిర్మాణములోనున్న ఒకయింటి గోడకూలిపడి వెంటనే యిద్దరుమరణించిరి. ఇద్దరు గాయములతో వైద్యశాలకు గొంపోబడిరి. నలుగురుకూలీలు క్రింద కూరుకొనిపోయిరి.

వజగాన్‌కుచేరిన తల్వాడిలో 16 గురు కూలి పిల్లవాండ్రు ఈసాయంత్రము స్పృహతప్పినస్థితిలో వైద్యశాలకు గొనిపోబడిరి. వీధిలో ఆడుకొనుచుండగా ఏదో తెల్లపదార్థమును మ్రింగినట్లు తెలుపబడుచున్నది. వాండ్రు వమనములుచేయుచుండగా పనినుండి తిరిగివచ్చిన తల్లిదండ్రులు వారలను స్పృహతప్పినస్థితిలో కనుగొనిరి. పాషాణమని అనుమానింపబడుచున్నది.

(ఆ. ప్రె.)

## ఫ్రాన్సు అమెరికా జలవిమానయాత్ర

పారిస్, అక్టోబరు 26:—

"డెవాయిస్" అను జలవిమానము ఫ్రాన్సు నుండి అమెరికాకు ప్రయాణము చేసినది. ఇంతదూరప్రయాణము ఏకధాటిని ఇదివరకు ప్రపంచములో ఏవిమానము చేసి యుండలేదు. 6000 కి॥ మీ॥ బట్లు ప్రయాణముచేసినది. (పేజీలో దేశములో నూఖియోర్దకు దిగినది. అటలాంటిక్ సముద్రమును ఏకధాటిని దాటినది.

# కాంగ్రెసుసభలు

## హిందూముస్లిం సమస్య

### ఫెడరేషనును నిరోధించుటకు ప్రణాళిక

### డాక్టరు టాగూరుగారితో మహాత్ముని సంభాషణ

### భారత కాంగ్రెసు కార్యసంఘసభ

కలకత్తా, అక్టోబరు 27:—

నిన్నరాత్రి 8 గంటలకు కార్యసంఘసభ చాలించబడెను. నిన్న ఆరుగంటలసేపు చర్చజరిగినది. రేపు ఉదయమున 8½కు మరల సభజరుగును. నేడు జరిగిన చర్చలనుగూర్చి పత్రికా విలేఖరులకు తెలుపదగిన దేదియును లేదని నిన్న సాయంకాలము 5½ గంటలకు ఆచార్య కృపాలినీగారు తెలిపిరి. నిన్నను సభ్యులు తమ అభిప్రాయములను దాపరికము లేకుండ వెల్లడించిరి. నిన్నను నిర్ణయము లేదియును జరుగలేదు.

### భారత కాంగ్రెసుసోషలిస్టుపార్టీ కార్యసంఘసభ

నిన్నమధ్యాహ్నము సుభాషచంద్రబోసుగారి గృహమునందు రామమనోహర లోహియాగారి అధ్యక్షతక్రింద భారత కాంగ్రెసుసోషలిస్టుపార్టీ కార్యసంఘసభ జరిగినది. "రాజకీయ ఖైదీలను డిటనులను యావన్మందిని వదలుట కఠిన శాసనములను రద్దుచేయుట మున్నగు కార్యములను కాంగ్రెసు మంత్రివర్గములవారు నెరవేర్చకపోవుట మిక్కిలి అసంతృప్తికరము. కాంగ్రెసు ఎన్నికల ప్రకటనలోని అంశములన్నిటిని మంత్రివర్గముల వారు వెంటనే నెరవేర్చవలెను. మదరాసు మంత్రివర్గమువారి చర్యలు మిక్కిలి శోచనీయముగా నున్నవి. ఇండియాలో ఆరవజార్జి రాజుగారి పట్టాభిషేకము జరుగునుగాన ఆ ఉత్సవములో ప్రజలు పాల్గొనగూడదు. దేశీయులందరును జపాను సరకులను బహిష్కరించవలెను." అను తీర్మానములు సహానీగా రుపపాదించిరి. తీర్మానము మోదింపబడెను. దీనిని భారత కాంగ్రెసు సంఘసభలో నుపపాదించెదరు.

### కార్యసంఘసభ్యులును జాతీయముస్లిము నాయకులును కలసి ఆలోచించుట

మార్షిదాబాదునవాబుగారు మున్నగు జాతీయ ముస్లిమునాయకులను భారత కాంగ్రెసు సంఘ సభ్యులను కలసి ఆలోచించెదరు. అపుడు గాంధి మహాత్ముడుగూడ చర్చలో పాల్గొనును. ముస్లిములు వేలకొలదిగా కాంగ్రెసులో చేరుటను గూర్చి ఆలోచించబడును.

### భారత కాంగ్రెసుకార్మిక ఉపసంఘసభ - కార్యదర్శి ప్రకటన

నిన్న ఉదయమున భారత కాంగ్రెసు కార్మిక ఉపసంఘసభ్యులను వివిధరాష్ట్రముల కార్మిక మంత్రులును కలసి సంభాషించిరి.

రాత్రిచాలపొద్దు పోవువరకును సభ జరిగినది. బి. ఎన్. ఆర్. మధ్యరాష్ట్రములనుండి ఇండియన్ రేలుబండియూనియను ప్రెసిడెంటు వి. ఆర్. కాలప్పగారుగూడ సభకువచ్చిరి. నిన్న ఉదయమునను సాయంకాలమునగూడ సభ జరిగినది.

"కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడినయేడు రాష్ట్రములలోను కార్మికులనుగూర్చి ఒక్కవిధమగు పద్ధతినే అవలంబించుటను గూర్చి ఆలోచించబడెను. బొంబాయి మంత్రివర్గము వారు ప్రకటించిన కార్మిక విధానము ఆమోదింపబడెను. "కార్మికసమస్యలను పరిష్కరించుటకును కార్మికుల యిబ్బందులను తెలుసుకొనుటకును చాలరాష్ట్రములలో మంత్రులు తగిన యేర్పాటులను చేసియుండలేదు. ఈవిషయములను తెలుసుకొని ప్రకటించినసేగాని అన్నిరాష్ట్రములవారును అనుసరింపదగిన విధానమును నిర్ణయించుటకు వీలుకలుగదు. కావున బొంబాయిలో కార్మికకార్యాలయమువా లేర్పరచినరీతి వెంటనే ప్రతిరాష్ట్రములోను తగినంతమంది ఉద్యోగులతో కార్మికశాఖల నేర్పరుపవలెను. ఈశాఖవారు కార్మికుల కుటుంబవ్యయములు రేటులు, జీతములు నామాషా ఆదాయము, వర్తకవివాదలు, శ్రేయోయూనియనులు లాభములు, పరిశ్రమల స్థితి మున్నగు నన్నివిషయములనుగూర్చియును తెలుసుకొనవలెను.

వివిధరాష్ట్రములలో కార్మికమంత్రివర్గముల వారు యీదినమను వివరింపబడిన కార్యక్రమమును కొనసాగించవలెను. 30-6-38వ తేదీలోగా సూచనలను సిద్ధపరుపవలెను.

లెక్కలను తయారుచేయుటకు అధికారముల నిచ్చు చట్టమును చేయుట, ఘాట్టరీచట్టము అన్నిపరిశ్రమాలయములకును వర్తింపజేయుట, తాత్కాలిక పరిశ్రమలకు గూడ దానిని బాగుగా అనులజరుపుట, పనిచేయుస్త్రీలు గర్భవతులుగా నున్నపుడు వారికి ప్రసవసమయమున కనీసము ఎనిమిదివారము లైనను సెలవిచ్చునట్లు చట్టమును చేయుట, తగినమోలిచ్చునట్లుచేయుట, లేబరు ఎక్సుచేంజీల నేర్పరుచుట, జబ్బుచేసినపుడు కార్మికులకు జీతముమీద సెలవిచ్చుట కనీసమజూరీని నిర్ణయించుసంఘము నేర్పరుచుట, వివాదలను పరిష్కరించుసంఘము నేర్పరుచుట, శాంతియుత క్రమపద్ధతుల నవలంబించెడు శ్రేయోయూనియనులను దొరతనమువారును పరిశ్రమల యజమానులును గూడ అంగీకరించుట, కార్మికులకు యిళ్లు, వారి బుణములను రద్దుచేయుట, పనిచేయవలసిన కాలమును నిర్ణయించుట, జీతముమీద సెలవులు, భీమా, ప్రభుత్వసహాయమును బడయునట్టి పరిశ్రమల యజమానులు కార్మికులకు చేయవలసిన పదుపాయముల మరకులు మున్నగువాటినిగూర్చి విచారణచేసి సూచనలను సిద్ధపరుపవలెను. 1938 లో పై తెలిపినవిషయములనుగూర్చి రాష్ట్రీయ దొరతనములవారు ఉత్తరువుల నియ్యవలెను లేదా చట్టములను చేయవలెను, వివిధరాష్ట్రముల కార్మికమంత్రులు తరుచుగా కలుసుకొని చర్చించుచుండవలెను. భారత కాంగ్రెసు కార్మిక ఉపసంఘసభ్యులును, కార్మిక మంత్రులును, పార్లమెంటరీ కార్యదర్శులును తరుచుగా కలుసుకొనుచుండవలెను. అను తీర్మానములు ఆమోదింపబడెను. మొత్తము 11 తీర్మానములు ఆమోదింపబడెను. గనులపనివాండ్రు స్వంతభూములులేని కార్మికులు, గ్రామములలోని కార్మికులు, కార్మికులను స్త్రీలు, పిల్లలను దొడ్లను బాగుచేయువారు మున్నగు కార్మికుల కందరికి సౌకర్యములను కలిగింపవలె నని నిశ్చయింపబడెను. కార్మికులకు విద్య నేర్పుటకు తగిన యేర్పాటులను చేయవలెను. వారికి ఆరోగ్యకరములను ఆహారపదార్థములు లభించునట్లు చేయవలెను. ఫ్యాక్టరీలున్న ప్రదేశములలో మద్యపాననిరోధమును ప్రవేశపెట్టవలెను.- అని సంఘమువారు నిశ్చయించిరని నిన్న రాత్రి 12 గంటలకు భారత కాంగ్రెసు కార్యదర్శి ప్రకటించెను.

### ఫెడరేషను ఉపసంఘమువారి నివేదికలోని విషయము

భారత కాంగ్రెసు ఫెడరేషను ఉపసంఘ సభ్యులగు భూలాభాయి దేశాయి, వల్లభాయి దేశాయిగార్లు సిద్ధపరచిన నివేదికలో ఫెడరేషనును యేర్పరుపకుండ చేయుటకు గల అనుకూల్య ప్రాతికూల్యములన్నియును వివరింపబడెను.

"కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడిన యేడు రాష్ట్రములలోను అధికసంఖ్యాకులగు కాంగ్రెసువారు ఫెడరేషను ఎన్నికలలో పాల్గొనకుండుటకు నిశ్చయించినను ఎన్నికలు జరుగకమానవు ఫెడరేషన్ ఎన్నికలు తారతమ్య ప్రాతినిధ్యము (పపోర్షనలు రిప్రజెంటేషన్) పై నాధారపడియున్నవి కావున ముస్లిములు, క్రిస్టియనులు, యూరోపియనులు, పశ్చిర్తకులు మున్నగు సంస్థల వారు ప్రతినిధులను యెన్నుకొనక మానరని వీరి సంఖ్యయును సంస్థానాధిపతుల ప్రతినిధుల సంఖ్యయును కలసినచో ముఖ్యముగా నుండవలసిన సభ్యులసంఖ్య యోప్పుటకు నిశ్చయము.

ఏడురాష్ట్రములలోను కాంగ్రెసుమంత్రులు అందరును ఫెడరలుసమస్య విషయమున యేకకాలమున రాజీనామాల నిచ్చినయెడల గవర్నరు జనరలు 93 వ శిక్షనుక్రింద ప్రకటన చేయును. అపుడు ఏడురాష్ట్రములలోను శాసనసభలు అంతరించిపోవును. అపుడు ఫెడరలు శాసనసభకు ఎన్నికలు జరుగవు.

"ఇటుల జరిగినచో ఫెడరలు అసెంబ్లీ ఎన్నికలను జరుపునిమిత్తము రాష్ట్రీయశాసనసభల ఎన్నికలు మరల జరుపబడును లేదా గవర్నరు జనరలు ఎన్నికలు జరుగువరకును 93 వ శిక్షనుక్రింద ప్రకటనచేయడు. అపుడు రాష్ట్రముల నుండి చాలమంది ఫెడరలు కౌన్సిలుకు ఎన్నుకొనబడుదురు." అని కొంద రనుచున్నారు.

"గవర్నరు - జనరలు ఫెడరలు కౌన్సిలు ఎన్నికలనిమిత్తము రాష్ట్రీయ శాసనసభలను నిలిపియుంచడు" అని మరికొంద రనుచున్నారు.

ఫెడరేషను యేర్పడకుండ చేయవలెననిన యేడురాష్ట్రములలోను కాంగ్రెసుమంత్రులందరును యేకకాలమున రాజీనామా నియ్యవలెను. ఇతరులు మంత్రివర్గముల నేర్పరుపకుండ చేయవలెను. కాని దీనివలన ఫెడరేషను యేర్పడదని నిర్ధారణగా తెలుప వీలులేదు. ఎటులైనను ఏడు రాష్ట్రములలోను శాసనసభలలో కాంగ్రెసువారు ఫెడరేషనుకు ప్రతికూలురుగా నున్నయెడల బ్రిటిషుదొరతనమువారు కొంతవరకు లొంగుబాటుకు రావచ్చును. అపుడు మొదట బ్రిటిషుఇండియాలో మాత్రమే ఫెడరేషను నేర్పరుపవలెనని కాంగ్రెసువారు కోరవచ్చును. కొన్నివరతులమీద సంస్థానాధిపతులను గూడ నీ ఫెడరేషనులో చేర్చుకొనవచ్చును.

ఫెడరేషను యేర్పరుపగూడదని ముస్లింలీగువారుగూడ తీర్మానించిరి గాన బ్రిటిషు యిండియాకుమాత్రమే ఫెడరేషను నేర్పరుపవలెననని దొరతనమువారిని కోరుటలో రాష్ట్రములలో కాంగ్రెసుమంత్రివర్గములుమాత్రమేగాక తక్కిన పంజాబు, సింధు, బెంగాలు, ఆసాము యీనాలుగురాష్ట్రములమంత్రివర్గములుగూడ నేకీభవించును. సాధ్యమైనంతత్వరలో అన్నిరాష్ట్రముల ప్రభుత్వములవారును కలసి దీనినిగూర్చి ఇండియా మంత్రికిని రాజప్రతినిధికిని వ్రాసెదరు.

సంస్థానాధిపతులు కోరినమరతులను నెరవేర్పవలెననిన చట్టమును సవరించవలెను. కావున సంస్థానాధిపతులను వదలివేసి బ్రిటిషుయిండియాకు మాత్రమే ఫెడరేషను నేర్పరుచుట మిక్కిలి సులభము రాష్ట్రీయ ప్రభుత్వముల కోర్కెలను దొరతనమువారు నిరాకరించినచో మంత్రివర్గములు రాజీనామాల నిచ్చుట, మరల ఎన్నికలు జరుగుట, మరల కాంగ్రెసుకు గొప్పమెజారిటి శాసనసభలలో కార్యనిరోధములు (డెడులకు) చట్టమువిషయమై నదనిరాజప్రతినిధి ప్రకటింపవలసివచ్చుట మున్నగునవన్నియు జరుగును. అని నివేదికలో వ్రాయబడెను.

ఈ నివేదికనుగూర్చి భారత కాంగ్రెసు సంఘములవారి చిటుచర్చించెదరుగాని దీనిలో న్యాయశాస్త్ర రాజకీయశాసనసంబంధము లగు విషయములు మిళితమై యుండుటచే కడపటి నిర్ణయమిపుడు జరుగదు. అని ప్రకటింపబడెను.

### గాంధిమహాత్ముడు రవీంద్రనాథుగారితో సంభాషించుట

నిన్నరాత్రి గాంధిమహాత్ముడును రవీంద్రనాథ టాగోరుగారును హిందూ ముస్లిం సమస్యనుగూర్చి సంభాషించిరి. "హిందువులకును ముస్లిములకును విభేదము లధికమగుచున్నవి. అందువలన నాకు చాల విచారముగా నున్నది." అని మహాత్ముడు నుడివి రవీంద్రునిసలహాను కోరెను. శాంతినికేతనమునకు రావలెనని రవీంద్రుడు మహాత్మునికోరగా మహాత్ముడు అంగీకరించెను. ఈసారి బెంగాలుకు వచ్చినపుడు మహాత్ముడు శాంతినికేతనమునకు వెళ్లును.

### వేలకొలదిప్రజలు మహాత్ముని సందర్శించుట

నిన్న సాయంకాలము మహాత్ముడు శరతు చంద్రబోసుగారి గృహమున నుండగా మహాత్ముని దర్శించుటకు వేలకొలది ప్రజలు అతివిశాలమగు నామందిర ఆవరణలో చేరిరి. వారు మహాత్ముని చూడవలెననిపట్టుపట్టుటచే మహాత్ముడు గదిలోనుండి వసారాలోనికి వచ్చి కొన్ని నిమిషములసేపు నిలువబడెను. వారు హర్షధ్వనుల నొనరించిరి. మహాత్ముడు తెలిపిన విషయములను శరతు బోసుగారు హిందీలో వారికి తెలిపించిరి. "నాకు చాల నీరసముగానున్నది. నిలువబడుటకుగూడ నాకు శక్తిలేదు. నేను బిగ్గరగా మాటలాడజాలను. మీరు క్షమించవలెను. మీరు కేకలు వేయకుండ శాంతముగా వెళిపోగోరెదను. మీకు నాపైనిగలదయకు మీకు వందనములు" అని మహాత్ముడు నుడివెను.

తరువాత మహాత్ముడు కారులో బెల్లురియాలోనున్న రవీంద్రకవిగృహమునకు వెళ్లెను. మహాత్ముడును మహాకవియును గూడ చాల నీరసస్థితిలోనే యున్నారు. వారిద్దరును గాఢాలింగన మొనరించుకొనిరి. భగవదనుగ్రహమున మీకు ఆరోగ్యము కలుగుచున్నందులకు దేశీయులందరును మహదానందమును పొందుచున్నారు" అని మహాత్ముడు నుడివెను. కలకత్తా విశ్వవిద్యాలయ చిహ్నము పట్టును వందేమాతరం పాట పట్టును మహాత్ముడీయులు అసమ్మతి తెలుపుటనుగూర్చి వారిద్దరును అరమరికలు లేకుండ సంభాషించిరి. మహాకవి చాల ముఖ్యములగు సూచనలను చేసెను.

### డాక్టరులు పరీక్షచేయుట

నిన్నను చాలమంది డాక్టరులు కలసి మహాత్ముని పరీక్ష చేసిరి. వారిసలహా ప్రకారము మహాత్ముడు తనగదిలోనే విశ్రాంతి గోరుచున్నాడు.

మహాత్ముడును రవీంద్రనాథుగారును సంభాషించినపుడు అచట మహాదేవదేశాయిగారుతప్ప మరెవ్వరును లేరు.

బెంగాలు ప్రధానమంత్రి హకుగారు నేడు మహాత్ముని సందర్శించెదరు.

మహాకవి చాల ఖుషీగానే యున్నాడు. క్రమముగా ఆరోగ్యముకలుగుచున్నది. టాగూరుగారికి నీరసము హెచ్చుగా నుండుటచేవీలైనంత వరకు విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపిరి.

### పండిత జవహర్‌లాల్ గారి సంచారము

నవంబరు నెల 2 వ తేదీని జవహర్‌లాలుగారు కలకత్తానుండి బయలుదేరి ఆసాము వెళ్లెదరు. అచట గౌహతి, తేజపూరు, శివసాగరము మున్నగు స్థలములలో సంచారము చేసెదరు. నవంబరు 12 వ తేదీ రాత్రి 12 గంటలకు హబీబుగంజినుండి బయలుదేరి కలకత్తా వచ్చెదరు. కలకత్తానుండి అలహాబాదు వెళ్లెదరు.

25 వ తేదీని శ్రీహుగారు రవీంద్రనాథుగారినిసందర్శించి ముఖ్యములగు అనేకవిషయములనుగూర్చి సంభాషించిరి. శాంతినికేతనములో విశ్వభారతి మున్నగు సంస్థలకు సహాయము చేయుటనుగూర్చిగూడ వారు సంభాషించిరి. నవంబరు 2 వ తేదీలోగా శ్రీహుగారు మరియొకసారి మహాకవిని సందర్శించెదరు.

### రాజేంద్రప్రసాదుగారి అస్వస్థత

కలకత్తా రాజాలరు

రాజేంద్రప్రసాదుగారు వార్ధానుండి కలకత్తాకు బయలుదేరి నిన్నను జమషడుపూరు వచ్చిరి. ప్రసాదుగారికి కొద్దిగా జ్వరము వచ్చినది, దగ్గు అధికమైనది. కావున కలకత్తా సభలకు వెళ్లజాలరు. అని జమషడుపూరునుండి వార్త వచ్చినది. (అ. ప్రె) (యు. ప్రె.)

### 27 వ తేదీ సభ

నేడు ఉదయమున జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘసభలో బరద్వాను మిదునాపూరు కాంగ్రెసుసంఘములవారి విజ్ఞప్తులను గూర్చి ఆలోచించబడెను.

### ఆంధ్రనాయకులు ప్రకాశం సాంబమూర్తిగార్ల రాక

మదరాసు రెవిన్యూమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులుగారును, మదరాసు అసెంబ్లీ అధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారును నేడు ఉదయమున గాంధిమహాత్ముని సందర్శించిరి. అపుడు పండిత జవహర్‌లాలుగారు గూడ నచట నుండిరి. మదరాసు ప్రెసిడెన్సీలో సోషలిస్టుల కార్యములనుగూర్చి వీరు వివరించిరి. ఈవిషయము కార్యసంఘసభలో చర్చింపబడును.

### వందేమాతరంపాట

శ్రీమతి జోతిర్మయంగంగూలీకన్యగారు నేడు ఉదయమున గాంధిమహాత్ముని సందర్శించి వందేమాతరంపాటను గూర్చి సంభాషించిరి. నేను సాయంకాలము 4 గంటలకు శ్రద్ధానంద పార్కులో సభ జరుగును. అచట వందేమాతరం పాట పాడబడును. తరువాత అటనుండి వారు ఊరేగింపుతో వెల్లింగ్టనుచౌకకు వెళ్లెదరు.

(అ. ప్రె) (యు. ప్రె.)

### నాలుగుగంటలసేపు సభజరుగుట

నేను ఉదయమున 10 గంటలమొదలు రెండు గంటలవరకును సభ జరిగెను. ఫెడరేషను ఉపసంఘము నివేదికనుగూర్చి చర్చజరిగినది ఇతరవిషయములుగూడ చర్చింపబడెను. కొంతసేపైన పిమ్మట మహాత్ముడు వచ్చెను.

### మహాత్ముని ఆరోగ్యము

గాంధిమహాత్ముడు నిన్నరాత్రి బాగుగానిద్ర పట్టినది. ఏడుగంటలసేపు నిద్రించెను. రక్తపు పోటు తగ్గిపోయినది. ఆరోగ్యము చాలబాగుగా నున్నదని డా॥ రాయిగారు ప్రకటించిరి.

* * * *

## రాజకీయఖైదీల సమస్య

### గాంధిమహాత్ముని కృషి

కలకత్తా, అక్టోబరు 27:—

ఇటీవల అండమానులనుండి యిండియాకు తీసుకొనిరాబడిన రాజకీయఖైదీలు చాలమంది తమ కోరికలను తెలుపుచు వ్రాసిన లేఖలు మహాత్మునకు చేరినవి. వీటినిగూర్చి మహాత్ముడు విడుదల చేయబడిన రాజకీయఖైదీలతో సంభాషించును. పిమ్మట కార్యసంఘమువారికి తెలియజేయును.

### బెంగాలు మంత్రులు మహాత్మునితో సంభాషింపగోరుట

దీనినిగూర్చి బెంగాలు ప్రధానమంత్రి ఏ. కె. ఫజ్లులుహకు, హోమునిస్టరు ఖవాజా సర్ నజీముద్దీనుగార్లుగూడ మహాత్మునితో సంభాషించెదరు.

### బెంగాలు రాజకీయఖైదీల సహాయ సంఘ కార్యదర్శి ప్రకటన

రాజకీయఖైదీల సహాయ సంఘకార్యదర్శితో నేడు మహాత్ముడు సంభాషించును. రేపుసాయంకాలమ్మునాగాని ఎల్లుండిగాని మహాత్ముడు బెంగాలు మంత్రులతో సంభాషించును.

అండమానుదీవులలోను ఇండియాలో వేరువేరు చెరసాలలలోను నిర్బంధవాసములలోను నున్న ఖైదీలందరును నిరసనదీక్ష నవదలి అప్పుడే సెలరోజులైనది. కాంగ్రెసు నాయకులు కోరుటవలననే వారిటుల చేసిరి. "రాజకీయ ఖైదీలు నిరాహారదీక్షను వదలిపెంటనే వారిని అండమానులనుండి యిండియాకు తీసుకొని వచ్చెదము. వారి కెట్టియిబ్బందులను కలుగవు. ఖైదీలలో క్లాసులను తొలగించుటగూర్చిగూడ ఆలోచింపబడును." అని ఇండియా దొరతనము వారును బెంగాలు దొరతనమువారునుగూడ చాలసారులు ప్రకటించిరి.

అండమానులలోను అలిపూరు చెరసాలలోను యిదివరకు నిరాహారదీక్షనుబూనిన ఖైదీలను ఉద్యోగులు చాల బాధించుచున్నారని రూఢిగా తెలిసినది.

26-9-37 న అండమానునుండి 37 మంది రాజకీయ ఖైదీలను యిండియాకు తీసుకొనివచ్చిరి. వారిలో 30 మందిని కలకత్తా సెంట్రలు జయిలులోనుంచిరి. తక్కినవారిని వేరువేరు చెరసాలలకు పంపిరి. అండమానులలో నియ్యబడుచుండిన ఆహారముగూడ నిపుడు కలకత్తా చెరసాలలో వారికియ్యబడుటలేదు. అందువలన వారందరును డిసెంటరీవలన బాధపడుచున్నారు.

అలీపూరు జయిలులో పమ్మెక్కట్టిన ఖైదీలకు ఒకనాడు 24గంటలసేపు చేతులకు బేడీలనువేసిరి. వారికి సరిగా ఆహారములనియ్యలేదు. వారు 24 గంటలును నిలువబడియే యుండిరి. ఖైదీలకట్టియిబ్బందులును కలిగింపబడవని సెంట్రలుజయిలులో మంత్రి పల్లేంద్రచంద్రమైత్రిగారు ఖైదీలను ఉద్యోగులను వినుచుండగానే తెలిపియున్నను ఖైదీకులఖించిన 45 రోజులరిమినను ఉద్యోగులు రద్దుచేసిరి.

నిరశనదీక్షనుబూనిన ఖైదీలకు బాగుగా ఆరోగ్యము కలుగకపూర్వమే వారిని ఆసుపత్రి నుండి చెరసాలకు తీసుకొనిపోయిరి. ఖైదీలలో భగతసింగుగారు కడుపులో శూలవలనను అజితుముజందారుగారు రొమ్ములోను వెన్నెముకలోను నొప్పులవలనను చాలబాధపడుచున్నారు.

అండమాను చెరసాలలోగూడ నిపుడు ఖైదీలకు చాల యిబ్బందులను కలుగజేయుచున్నారు. ప్రాణకృష్ణచక్రవర్తిగారికి 32 యేళ్లు శిక్షవేయబడెను. అతడు యిపుడు అండమానులలోనున్నాడు. ఈనెల 4 వ తేదీని ఒకవార్డరు (సిఘాయి) అతనిని చాల అవమానపరచెను. అందువలన ఖైదీవార్డరును నాతోనెను. అందులకు చక్రవర్తిగారికి 16దెబ్బలు కొట్టబడెను. అందువలన 11మంది నిరశనదీక్షను బూనిరి. అందులకు వారు వేరువేరుకొట్లలో ఒకనెల మొదలు మూడు నెలలవరకును ఉండునట్లు శిక్షవేయబడెను.

కావున నేనీవిషయములను ప్రజలకును దొరతనమువారికినిగూడ జ్ఞాపకముచేయుచున్నాను" అని వంగరాష్ట్ర రాజకీయ ఖైదీల సహాయసంఘ కార్యదర్శి సౌమ్యేంద్రనాథ టాగోరుగారు ప్రకటించిరి. (యు. ప్రె.)

* * * *

## జయప్రకాశ్ గారి బహిరంగోపన్యాసము

### కార్మిక పాటక జనమునకును కాంగ్రెసుకును యెక్కువసంబంధ ముండవలెను

కలకత్తా, అక్టోబరు 27:—

నిన్నరాత్రి బెంగాలు కాంగ్రెసు సోషలిస్టు పార్టీవా లేర్పరచిన బహిరంగసభలో భారత సోషలిస్టుపార్టీ కార్యదర్శి జయప్రకాశ నారాయణగారు దేశములో ముందుజరుగవలసిన పనిని గూర్చి ఉపన్యసించిరి.

దేశమునందు కాయకష్టపడి జీవింపవలసిన పాటకజనములో కాంగ్రెసుకు ఎక్కువ సంబంధమును కలిగియుండవలెను. రైతు కార్మికఉద్యమమునకు కాంగ్రెసువారు అధికముగా తోడ్పడవలెను.

### గాంధిమహాత్ముని నాయకత్వము

నేను సామ్యవాదిని. మనము స్వరాజ్యముకొరకు పనిచేయుచున్నామని మనమందరమును చెప్పుచున్నాము. సామాన్యప్రజల స్వరాజ్యముకొరకే మనమందరమును పనిచేయవలెను. ఇపుడు కాంగ్రెసు అనగా గాంధిమహాత్ముడే. గాంధి మహాత్ముని నాయకత్వముక్రింద ఇట్టిస్వరాజ్య మేర్పడునా? నేడు కాంగ్రెసనగా మహాత్ముడు, రేపుకాంగ్రెసనగా మరియొక నాయకుడు. గాంధి మహాత్ముడుకూడ నిర్మాణవిధానమునే నిర్ణయించెను గాని యింకను చాలపనులు జరుగవలెను. కార్మిక కర్షక సంఘములను విస్తారముగా నేర్పరుచుటకు మనము ప్రయత్నించుచున్నాము." అని జయప్రకాశ నారాయణగారు నుడివిరి.

## బీటారైల్వేప్రమాదము

### విచారణ ప్రారంభము

అలహాబాదు, అక్టోబరు 25:—

నేటియుదయము అలహాబాదు హైకోర్టులో బీటారైల్వేప్రమాదమునుగూర్చి విచారణ ప్రారంభమాయెను. న్యాయస్థానమంతయు న్యాయవాదులతోను, ప్రజలతోను క్రిక్కిరిసిపోయెను. బాల్వేలుగారు విషాదవృత్తాంతమునంతను తెలియచేసిరి. ప్రమాదస్థలమును వివరించిరి. ఈప్రదేశము ఇసుకప్రదేశము గాదనిరి. ఇటీవలచేయబడిన రైల్వేమరమ్మతులనుగూర్చి బాల్వేలుగారు వివరించిరి. గంటకు 45 మైళ్లకంటె ఎక్కువవేగముగ రైళ్లుపోగూడదు. ఇండియను స్టేటురైల్వే ఇంజనులనుగూర్చి వివరించిరి. ఈఇంజనులు పనిచేయుటకుముందుగ తీవ్రపరిశీలనకు లోనగుననిరి. 120,000 మైళ్లుపోయిన పిదప ఆ ఇంజనులను కర్మాగారమునకు మరమ్మతుకు పంపెదరు. ఈ ప్రమాదములో ఉపయోగించబడిన రైలు ఇంజను చిరకాలానుభవముగల్గి వడిగాపోయెడిదే యనిరి. ఇ ఐ ఆర్ రైలు ఇంజనుల వేగమును తెలుపుయంత్రము లేవనిరి. పెలిగ్రాపుస్తంభముల లెక్కనుబట్టి వేగమును నిర్ణయించెదరు. సామాన్యముగ రైలుప్రమాదములో ఇంజనుకు దగ్గరగా నుండుపెట్టెకే ఎక్కువ దెబ్బతగులును కానీవిషయములో వ్యత్యాసమేతటస్థించెను.

ఈప్రమాదము తెలిసి ఇ ఐ. రైల్వే వారు భీతిల్లిరి. ఈ విషయములో వారేమియు దాపరికముచేయదలచుకొనలేదు. క్షతగాత్రులుబృత్తుల పట్ల వీరెంతయు సానుభూతిని జూపుచున్నారు. ఈఘోరప్రమాదమునకు నిజమగు కారణమును తెలుసుకొనుటకు వీరెట్టి యాటంకమును కలుగజేయరు. ప్రభుత్వ రైల్వేఇన్స్పెక్టరు నివేదికను రైల్వేఅధికారులు తెలిపినదానికిని వ్యత్యాసమున్నదికాని, రైల్వేఇన్స్పెక్టరు మాటయందుమాకు గౌరవముగలదు. కాని వ్యవధిలేకపోవుటచేతను, సంగతులన్నియు లభించకుండుటచేతను ఇన్స్పెక్టరు నివేదిక భిన్నముగనుండనోపు. రైల్వేప్రభుత్వఇన్స్పెక్టరు విచారణసల్పుటచే ఇ. ఐ. రైల్వే వారు మరల విచారణను చల్పలేదు. తొలుదొలుత ఈప్రమాదమునకు కారణము దుండగీడులైయుందురని రైల్వేఅధికారులు తలంచిరి. 200—300 మైళ్లమధ్య రైలుమార్గములను ఎవరో పాడుచేయ ప్రయత్నించుటచే ఎవరో దుష్టులీపనినికూడ చేసియుందురనుకొనుటకు అవకాశ మేర్పడెను.

రైల్వేతరఫున మొదటిసాక్షిని బాల్వేలుగారు పరీక్షించిరి. రైలుమార్గము విస్తారముగ పాడాయెనని తనకు జూలైలో తెలియదని మొదటిసాక్షి తెలిపెను. అడ్డుపనాలులో మునిగిపోయిన గట్టు మరల ఒకటిగయగుటకు రెండుమాడు సంవత్సరములు పట్టునని తెలిపెను. తేదీ నిర్ణయమునుగూర్చి ఎట్టి ఉత్తరువు నీయలేదని న్యాయమూర్తి సమక్షమున ఈసాక్షి ఒప్పుకొనెను. అంతటితో విచారణ ఆపుచేయబడెను. ఈసాక్ష్యము నింకను తీసుకొనెదరు. (అ. ప్రె)

### సాక్షుల పరిశీలన

అలహాబాదు, అక్టోబరు 26:—

భీడాస్టేషనులో రైలుప్రమాదమును గురించి జరుగుచున్న విచారణలో నేడు మొదటి సాక్షి కంచీప్రసాదుగారు మరల పరిశీలింపబడిరి.

### మొదటిసాక్షి సాక్ష్యము

ఇండియా ప్రభుత్వ వకీలును యస్. కె. డాక్‌గారడిగిన ప్రశ్నలకు మొదటి సాక్షి యిట్లు చెప్పెను.

### రైలుమార్గము సక్రమస్థితిలోనే యుండెను

భీడాస్టేషనుదగ్గర క్రొత్తగా గట్టు నిర్మించినది 1937 లో వఱదవచ్చిన ప్రదేశమైనను, గట్టు క్రుంగిపోవునదిగా లేదు, బలముగానే ఉండెను. దానిపై రైలుమార్గము పదిలముగానే యుండెను. ప్రమాదము జరిగిన పిదప, పాడైనవస్తువర్గము చుట్టుగూడ బడియుండుటచే 10 మయిళ్లకన్న ఎక్కువవేగముతో నడపరాదని నిబంధనచేయబడెను. ఆనిబంధన ఇంకను అమలులోనున్నదిగాని ప్రమాదము జరుగకముం దట్టి నియమములేదు. అనేకగట్లు వంతెనలు గలవు, ప్రతిగట్టుమీద వంతెనమీద మెల్లెగా నడవవలెనని రైళ్లకు కట్టడ చేయుచో, రైలుయానమే కొనసాగదు గనుక అట్టినియమము ప్రమాదమునకు పూర్వము విధింపబడియుండలేదు.

### రైలుపట్టాలతో ఎవ్వరు జోక్యము కలిగించుకొన్నట్లు ఋజువులేదు

రైలు పట్టాలను రైలు ప్రమాదానంతరము రైల్వే అధికారులు పరిశీలించగా రైలుపట్టాల యొక్క ఫిషప్లేట్లుగాని నీలం గడియలుగాని ఎవ్వరును తొలగించినగుర్తు కనబడలేదు.

రైల్వేవారడిగిన ప్రశ్నలకు కిట్లు సమాధానము చెప్పిరి:—మార్చి 29 వ తేదీన వరదల అనంతరము భీడాస్టేషను దగ్గరనున్న గట్టును స్వాధీనము రైలుయానమును కనువుగ బలపరచిరి. జూలై 16 వ తేదీ కుంభవర్షము కురిసెను. పిలిసినయనంతరము గట్టును పరిశీలించిరి. గట్టు నిర్మించినతరువాత అచ్చట రయిలు పట్టాలను కాపలా కాయుటకు ఇరువురు నియమింపబడిరి వానలేక పోవుటవలన ఇంతికన్న ఇతర రక్షణ చర్యలు గయికొన నవసరములేక పోయెను.

### రెండవసాక్షి సాక్ష్యము

వేన్ అండు వర్క్సు అసిస్టెంటు సూపరింటెండెంటుగా ప్రమాదసమయమున పని చేయుచున్న జి. ఎన్. డిక్సిట్‌గారు రెండవసాక్షి వారిట్లు చెప్పిరి:—"వరదలక్షీసమయమున గట్టు, మునిగిపోయెను. తర్వాత బాగుచేయబడెను. ఆసము మొదట గట్టును నిర్మించుటకు ప్రారంభించినది 1937 జనవరిలో, ముగిసినది 1937 మార్చిలో. 15 మైళ్లకన్న ఎక్కువ వేగముగా నడుపరాదని మొదట నిబంధన విధించితిని కాని తరువాత పూర్తయు పదిలముగా నున్నది గనుక ఆ నిషేధమవసరము లేదని తొలగించితిని. జూలై నెలలో వాన కురిసెను. కాని ప్రమాదము జరిగిన సమయమునకు ముందు కొన్ని గంటలవరకు వాన కురియలేదని స్థానికోద్యోగులు తెలిపిరి."

### ఇంజను బరువుకు క్రుంగి యుండెను.

క్రానుపరీక్షచేయగా సాక్షి ఇట్లు బదులు చెప్పెను. 88½ పౌండ్ల రైలు పట్టాలపై ఎల్. బి. ఇంజను నడుచుటవలన ఈ ప్రమాదము సంభవించెనని చెప్పుటకు వీలులేదు. ఎవరిసైన అచ్చటి రైలు మార్గమును కాపలా యుండుటకు నియమించితిరా అని అడుగగా నోటితో చెప్పితిని గాని, వ్రాతిపూర్వకముగా ఉత్తరువుల నొసగలేదు అని చెప్పిరి. ప్రమాదము కలుగుటకు ముందు ప్రమాదము కలుగు నని ఊహించుట కెట్టి ఆధారమును తమకు కనబడలేదనిరి.

### మూడవసాక్షి సాక్ష్యము

ఈ. ఐ. రైల్వేదినపూరు డివిజనల్ పర్మెంటుఎస్ అండువర్క్సు 

# మద్రాసు మంత్రివర్గము

## ఇప్పటివరకు చేసిన కార్యములు

మదరాసు, అక్టోబరు 26:—

మదరాసుమంత్రివర్గమువారు యిప్పటివరకు జేసిన కార్యములనుగూర్చి వివరములు దిగువ ప్రకటింపబడుచున్నవి.

అన్నిరాష్ట్రముల కాంగ్రెసుమంత్రివర్గముల కంటే మదరాసుమంత్రివర్గము లా అందు ఆర్డరు శాఖను పూర్తిగా స్వాధీనమునపరచుకొని తమ అధికారమును బాగుగా చలాయించుచున్నారు. మద్రాసు ప్రభుత్వమువారు మాప్లాలకు సంబంధించిన నిర్బంధచట్టములన్నిటిని రద్దుజేసి, వెనుకటి ప్రభుత్వముచేత్రిజాక్షేమమునకు హానిని కలిగించువారుగ నెంచబడిన మాప్లాఖైదీలను ఫితూరిఖైదీల నందరిని యీ ప్రభుత్వమువారు విడుదలజేసిరి. మాప్లాతిరుగుబాటులో పాల్గొనినవారిపై ఉండిన అన్నినిర్బంధములను తొలగింపబడెను.

ఇప్పటికి మద్రాసుప్రభుత్వమువారు రాజకీయఖైదీలనందరిని విడుదలజేసిరి, అండమానులో ఖైదీలుగ నుండినవారినికూడా యిటీవలనే వదలిరి. పబాట్టియను అనుఖైదీ ఒకడుమాత్రమే చెరసాలయందున్నాడు. అతని విడుదలకూడ త్వరలోనే జరుగవచ్చును. రాజద్రోహమునకుగాని, దౌర్జన్యమునకు సంబంధించిన నేరములకుగాని శిక్షింపబడినవా రందరిని యీప్రభుత్వమువారు విడుదల జేసియున్నారు.

## కడప డి॥ ము॥ కోర్టులో

S. C. 388/37

వాది:—P. కృష్ణమూర్తినాయుడు.

ప్రతివాది:—M. సుబ్రహ్మణ్యం.

ప్రోనోటు బాబతు 115-7-6

వాది దావాదాఖలు చేసివున్నాడు. సదరు దావా 28-10-37 వాయిదా వున్నది. ఈ వాయిదాకు ప్రతివాది హాజరుకానియెడల ఎక్సుపార్టి డిక్రీ చేయబడును.

(సం) సి. పి. రామచంద్రరావు,
వాది వక్కీలు.

## మదనపల్లి డి॥ ము॥ కోర్టు

ఓ. పి. నెం 33 రు ఆఫ్ 1937

పిటీషనరు:—రెడ్డిపల్లి రంగారావు.

రెస్పాండెంటు:—రెడ్డిపల్లినాగరాజరావు.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా చనిపోయిన తనతండ్రిగారగు రెడ్డిపల్లి శేషగిరిరావుగారి ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరన్సు లిమిటెడ్ 42131 నెంబరు పాలసీతాలూకు రు 974 లు చిల్లర తనకు రావలసియున్న విషయములో ఇండియన్ పస్పోర్ట్ ఆఫ్ట్రిందట తనకు పస్పోర్ట్ సర్టిఫికెటు మంజూరు చేయవలసినదని పిటీషనరు దరఖాస్తును దాఖలుచేయగా సదరు దరఖాస్తు విచారణకై 29-10-37 తేదీ వాయిదా వేయబడియున్నది. ఆరోజున ఆక్షేపణలను తెలియపరచుకొనవచ్చును.

మదనపల్లి 22-10-37 } జే. ఆర్. శ్రీనివాసమూర్తి, బి. ఏ., బి. యల్. పిటీషనరుతరపు ప్లీడరు.

## మద్యనిషేధము

మద్య పానమును నిషేధించుటయందునుగృహ పరిశ్రమలకు నేత పరిశ్రమలకు రక్షణ యొసగు కార్యమందును, మద్రాసు ప్రభుత్వమువారు ముందంజవేసియున్నారు. ఇందులకు సంబంధించిన చట్టములుకూడా ఆమోదింపబడెను. ఇతరరాష్ట్రములలో యీ కార్యముల ప్రారంభింపబడలేదు.

కాంగ్రెసు ప్రణాళికను అనుసరించు చూ, ప్రజాక్షేమకరమగు కార్యములను సాధ్యమైనంత వరకు మద్రాసుమంత్రివర్గముసాగించుచున్నారు.

కాంగ్రెసు మంత్రులు అధికారమునకు వచ్చిన తోడనే ఉప్పు చేసికొను హక్కులను ప్రజలకు తిరిగి నొసగిరి. నిషేధింపబడిన గ్రంథముల పైని నిషేధమును తొలగించిరి. ప్రభుత్వోద్యోగుల పైనుండిన ప్రత్యేకప్రతి బంధకములను తొలగించిరి.

విద్యావిధానమును సంస్కరించు ప్రయత్నము జరుగుచున్నది. జమీందారీ రైతుల కష్టములను తొలగించుటకు మార్గములను సూచింప పార్లమెంటరీ కమిటీ పనిజేయుచున్నది.

రైతుల ఋణబాధను తగ్గించుటకు ఋణ విరామమును ప్రభుత్వమువారు ప్రకటించిరి.

సెకండరీ పాఠశాలలందు హిందీ భాష నిర్బంధముగా జేయువిషయమునను, రాజద్రోహమునకు గాను జరుపబడు కేసు విషయమునను ప్రభుత్వము ప్రజల విమర్శకు గురియైనది. కాని అనేక బాధ్యతలను వహింపవలసిన ప్రభుత్వమున కిట్టి విమర్శలు తప్పవు. (యు. ప్రె.)

## మదరాసు పార్లమెంటరీ భవనములు

### ఐలెండు మైదానంలో కట్టుట కంగీకరింపబడుట

మదరాసు, అక్టోబరు 27:—

మదరాసు పార్లమెంటరీ భవన నిర్మాణమునకు ఐలెండు గ్రౌండ్సులో స్థలమొసంగుటకు ఇండియా డిఫెన్సు శాఖవా రంగీకరించినట్లును, యీ విషయమున మదరాసు,ఇండియా ప్రభుత్వముల ఉత్తర ప్రత్యుత్తరములు ముగిసినవి. మదరాసు ప్రభుత్వమువారి భవన నిర్మాణమునకు ప్లాను లు యింకను సిద్ధము కాలేదు. అవి సిద్ధమునపరికి స్థలము లభించుటకు యెట్టి అడ్డంకు లుండవని తెలియుచున్నది.

## మదరాసు కార్మికసంఘము:—

పై సంఘముయాజమాన్యమున రేపు 28 వ తేదీ సాయంకాలము 5 గంటలకు పెరంబూరు వాడియాపార్కులో బహిరంగ సభ జరుపబడును. అందు శ్రీ టి. వి. కళ్యాణసుందరమొదల్యారుగారు, తదితరులు ఉపన్యసింతురు.

## సత్యమూర్తిగారికి సన్మానము

కరాచి, అక్టోబరు 26:—

దీపావళి సెలవులలో జరుగు విద్యార్థులసభకు అధ్యక్షతవహింప నరుదెంచు శ్రీమాన్ యస్. సత్యమూర్తిగారికి సన్మాన మొసంగవలెనని నేడు సాయంత్రము జరిగిన కరాచి - కార్పొరేషను సభలో తీర్మానింపబడెను. (అ. ప్రె. స్పె)

## వాయువిమానము మధ్య నిలిచిపోవుట

కరాచి, అక్టోబరు 26:—

లాహోరునకు బయలుదేరిన ఇండియన్ నేషనల్ ఎయిరువేసువారి పెయిల్ప్లేను ఈసాయంత్రము వాతావరణము సరిగా లేనందున పదిదాన్ వద్ద నిలుపవలసివచ్చెను. రేపు ఉదయము లాహోరునకు బయలుదేరును. (అ. ప్రె. స్పె)

# మైసూరులో ప్రజాప్రబోధము

## కే. ఎఫ్. నారిమెన్‌గారి ప్రకటన

### బీదగ్రామస్థుల స్థితిని బాగుపరుపవలసిన ఆవశ్యకత

మద్రాసు, అక్టోబరు 26:—

నేడు ఉదయము బెంగుళూరు నుండి యిచ్చటికి వచ్చిన శ్రీయుత కే. ఎఫ్. నారిమెన్ గారు ఈక్రింది ప్రకటనము గావించుచున్నారు:—

నాపై 144 సెక్షను ప్రకటించి, దానిని నేను ఉల్లంఘింపగా ప్రజాభిప్రాయమునకు లొంగి నన్ను విడుదల చేయుట మైసూరు ప్రభుత్వము యొక్క గౌరవమునకుగాని, ప్రతిష్ఠకుగాని తగినదిగా లేదు.

ప్రజాభిప్రాయమునకు లొంగియే నన్ను సంస్థానమువారు షరతులేమియు లేకుండ విడుదల చేసిరి. ఆఖరు రోజున జరిగిన దురంతములకు మాత్రము అత్యంతము చింతింపవలసి యున్నది. ఆ దురంతములలో నష్టములను పొందినవారికి నాసానుభూతి తెలుపుచున్నాను. తమ ప్రధాన హక్కులకయి పోరాడినందులకు నేను బెంగుళూరు ప్రజలను కొనియాడదగియున్నది. సంస్థానములో కలిగిన ప్రజాప్రబోధము నాకు ఆశ్చర్యముకలిగించెను. తమ హక్కులను యితరులు ఆడంచుటకు తామెన్నడును అంగీకరింపమని వారు ప్రకటించిరి. దీనిని పరస్థానమువారు గ్రహించి, యికముందు యిటువంటి నిరర్థకమగు ఉత్తరువులను గానించుటకుముందు బాగుగా నాలోచించెదరుగాక యని గోరుచున్నాను.

ఈ సారి ప్రజల యభీష్టము సిద్ధించుటవలన ప్రజలకు ధైర్యము, ఉత్సాహము కలుగుగాక యనియు, తమ ప్రధానహక్కులకయి పోరాడు భావము వారిలో ప్రబలుగాక యనియు కోరదగియున్నది.

ఈ ప్రజాప్రబోధమును మంచి త్రోవలలో పెట్టుచో చాల మేలుకలిగి అచిరకాలములో బాధ్యతాయుత ప్రభుత్వముచేమారుటకుతోడ్పడును.

బ్రిటిష్ రాజనీతిజ్ఞుల పద్ధతులను నిష్ఫలమైన పద్ధతులను అవలంబించుట కొన్ని సంస్థానముల వారి పద్ధతియైనట్లు కనబడుచున్నది. వీరిమాటలు మార్దాలాడ్డు, హోరుమన్నగువారి తియ్యనిమాటలను జ్ఞప్తికిదెచ్చుచున్నవి. ఈమాటలు బ్రిటిషు ఇండియాలోగాని, సంస్థానములోగాని యెవ్వరిని మోసపుచ్చజాలవు.

## గ్రామప్రజల బీదతనము

మైసూరు నందలి 17 వేల గ్రామముల యందలి ప్రజలు ఆనాగరిక స్థితి యందు, తినుటకు కడుపునిండ అన్నములేక, కట్టుటకు గుడ్డలేక, జీవికకు కావలసిన ప్రధాన వస్తువులు లేక యున్నారనుట యెవ్వరు కాదనగలరు? వీరిట్లుండ సంస్థానము

నారిమన్

యొక్క ఆదాయములో చాలభాగము నగరముల శృంగారమును వృద్ధిచేయుటకు వినియోగింపబడుచున్నది. మొదట ప్రజలు బ్రదుకవలెను గదా! తరువాత విలాస వస్తువులకు, శృంగారములకు ఆలోచింపవచ్చును. కే. టి. భాష్యంగారు చెలుపలివారు కారుగదా! వారు చెప్పియుండిన మాటల వలన మైసూరు నందలి గ్రామ ప్రజల స్థితి యెంతదుర్భరముగా నున్నదో తెలియగలదు. మహర్షి యనియు, దేవతాస్వరూపమనియు చెప్పబడు మహారాజునకదీ తట్టకుండుట శోచనీయము. నగరములందు చాలినన్ని ఏనుగులు, విద్యుద్దీపములుకలవు. గ్రామములయందు ప్రజలకు చాలినంతఅన్నమునకై వారు ప్రయత్నింతురుగాక!

అధికారమత్తులగు సంస్థానాధికారులతో చర్చించి ప్రయోజనమేమికలదు? ప్రజలు తమ ప్రధానహక్కులను సాధించుకొనుటకై కష్టపడుటకును, త్యాగముచేయుటకును సంసిద్ధులైయుండవలెను. ప్రజలందరేకమై నియమనిగ్రహములతో దౌర్జన్యరహితముగా తీవ్రప్రయత్నము గావింపవలెను. ఈ పోరాటములో విద్యాధికులును, విజ్ఞానధనులును మాత్రమే గాక సామాన్యజనము పాల్గొనవలెను.

ఐకమత్యము ప్రధానము, స్వల్ప విభేదములు మరవబడవలెను. బెంగుళూరులో ఉత్సాహకారులు ప్రజలు కలరని ఆఖరురోజు వ్యతిరేకరములవలన వ్యక్తమయ్యెను. కాని వారిని కట్టుదిట్టము లందుంచువారు కావలెను.

ఇది మైసూరుకు మాత్రమే సంబంధించినది గాదనియు, అన్ని సంస్థానములకును సంబంధించిన పోరాటమనియు సంస్థానముల వారు గ్రహింపవలెను. భారత సంస్థాన ప్రజలందరికిని హక్కులు సంపాదించుటకు మైసూరు ప్రజలు పోరాడుచున్నారు. ఈ పోరాటమందు ఈ సంస్థాన ప్రజలు 7 కోట్ల మంది నైతిక, ద్రవ్యసహాయము చేయదగుదురు. మైసూరుకు స్వాతంత్ర్యము లభించుచో నన్ని సంస్థానములకు స్వాతంత్ర్యము లభించును. మైసూరువారు భారత జాతీయమహాసభయొక్క సహాయము నాశించుచున్నారు. ఫెడరల్ రాజ్యాంగ విధానము అమలులోనికి రానందుటచే బ్రిటిష్ ఇండియా ప్రజలును, సంస్థాన ప్రజలును కలిసి పోరాడవలసిన ఆవశ్యకత కలిగినది. ఈ పోరాటములో నందరు కలసిన జయమును, లేనిచో అపజయమును కల్గుట తథ్యము. ఈ పోరాటమున మైసూరు సంస్థాన ప్రజలకు విజయము కలుగుగాక యని కోరుచున్నాను.

(యు. ప్రె.)

# మైసూరు ప్రభుత్వ ప్రకటన

బెంగుళూరు, అక్టోబరు 26:—

ఈ నెల 24,25 తేదులలో బెంగుళూరునగరమునందు ప్రజలకును, పోలీసు వారికిని పోరాటములు జరిగినట్లు లేనిపోని వార్తలు యిటీవల పత్రికలలో ప్రకటింపబడి యున్నందున, నిజపరిస్థితులను ప్రజల కెరింగించుటకై మైసూరు ప్రభుత్వమువారు ప్రకటన గావించిరి.

ప్రభుత్వమువారికి చెందిన బానప్పగారి పార్కునందు ఈనెల 24-వ తేదిని బొంబాయి నగర వాస్తవ్యులను శ్రీయుత కే. యఫ్. నారిమన్ గారు కాంగ్రెసు పతాకోత్సవమును జరపనున్నారని బెంగుళూరు జిల్లా మేజిస్ట్రేటు గారికి తెలియవచ్చెను. ప్రభుత్వమువా రట్టిజాతీయ పతాకోత్సవమును హర్షింపనందున మైసూరు పోలీసు రెగ్యులేషను 39 సెక్షను ననుసరించి, ఉత్తరువు జారీజేయబడెను. జాతీయపతాకోత్సవ వ్యవస్థాపకులు అంతటితో మిన్నకుండిరి.

నాటిసాయంత్రము స్థానిక కాంగ్రెసు సంఘమువారు బానప్పగారిపార్కునందు బహిరంగ సభను గావింప ప్రయత్నములు జరిపిరి. నారిమనుగారు ఉపన్యసింతురని ప్రకటనగావింపబడినది. ఇదివరలో ఆయనగారిచే గావింపబడిన ఉపన్యాసములు.

ప్రభుత్వమువారికి ఆక్షేపణీయముగనుండుటచే మైసూరు పోలీసు రెగ్యులేషను 39 సెక్షననుసరించి ఆయనగారు ఉపన్యసించుటకు వలనుపడదని జిల్లామేజస్ట్రేటుగారు ఉత్తరువు గావించిరి. ఉత్తరువు నారిమన్ గారికి జారీచేయబడినది. సభకు హాజరుకానని యే ఆయనగారు వాగ్దానము చేసిరి. సభజరుగుచుండగా నారిమన్ గారు అచ్చటికి విచ్చేసిరి. 3000 మంది సమావేశమైన బహిరంగ సభలో ఆయనగారు ఉపన్యసింప నారంభించిరి. జిల్లామేజిస్ట్రేటుగారి ఉత్తరువును తిరస్కరించి నారిమన్ గారు ఉపన్యాసముగావించినందున ఆయనగారిని అరెస్టుచేయవలసి వచ్చినది. ఆయనగారిని అరెస్టుచేసినచో ఒకవేళ సంచలనము కలుగవచ్చునని యు, ఆప్పుడు శాంతిని కాపాడుటకై అచ్చటనున్న పోలీసువారు చాలరనియు తోచుటచే నారిమన్ గారు అరెస్టుచేయబడుటకు ముందుగ మరికొంతమంది పోలీసువారు రప్పించబడిరి నారిమన్ గారు అరెస్టు చేయబడిన వెంటనే ప్రజల ఆందోళన యొక్కటైనది. నారిమన్ గారు అల్లరిని పద్దుబాటుచేయ నారంభించిరి. కొంతమందిప్రజలు నారిమన్ గారిని గొనిపోబడు మోటారుబండిచుట్టు మూగిరి, పోలీసువారు సంపును చెదరగొట్టిరి. ఒక ఇన్‌స్పెక్టరు, యిద్దరు సబు ఇన్‌స్పెక్టర్లు, 8 మంది పోలీసులకు గాయములు తగిలెను.

అక్టోబరు 25 వ తేది ఉదయం చాలమంది ప్రజలు మైసూరు బ్యాంకువద్ద నూగిరి. అచ్చట నుండి వారు సెంట్రల్ హైస్కూలు, సెంట్రల్ కాలేజి భవనములకు వెళ్లి నారంభించిరి. పోలీసువారు సంపును చెదరగొట్టిరి. ప్రజలుకొంత మంది ఇంటర్మీడియట్ కాలేజి భవనములోనికి ప్రవేశించి కిటికీలను పగుల గొట్ట నారంభించిరి. పోలీసువారు సంపును చెదరగొట్టిరి. పోలీసు ఇన్‌స్పెక్టరుగారు 11మంది పోలీసులకు గాయములు తగిలెను. మరికొంతమంది పోలీసులు రప్పించబడినజంటనే అనేకమంది ఇంటర్మీడియట్ కాలేజిభవనములోనికి ప్రవేశించి అల్లరిచేయ నారంభించిరి. అప్పుడు పోలీసువారు అచ్చట మూగినప్రజలందరిని వైటకు వెడలగొట్టిరి. యెవరు విద్యార్థులో యెవరుకారో తెలిసికొనుట కష్టమైనది. కెంపేగౌడా సర్కిలు వద్ద వేవియుండి పరిషత్తులను గమనించుచున్న జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు,సిటీమేజిస్ట్రేటుగార్లపై కబ్బంపేటవారు కొంతమంది రాళ్లను ఋవ్విరి. జిల్లా మేజిస్ట్రేటు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు అచ్చటనే ఉండిరి. పోలీసువారు సంపులను చెదరగొట్టిరి. జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసుకూడ అచ్చటనే ఉండెను. కాని కొంతమంది యూనైటెడ్ మిషన్ హైస్కూలులోనికి ప్రవేశింపనున్నారని దెలియవచ్చుటచే ఆయనగారు జోక్యము కలుగజేసికొనవలసి వచ్చెను. జిల్లాఆఫీసు ఆవరణయందు డ్యూటీలోనున్న ప్రభుత్వోద్యోగులను ప్రజలు యెదుర్కొనిరి. పోలీసులపై ప్రజలు రాళ్ల వర్షమును కురిసించిరి. ఒక పోలీసును హత్యగావింపవలె ననికూడ ఒకరు ప్రయత్నించినట్లు దెలియవచ్చెను. తుపాకిసుండు కూడ ప్రేల్చబడెననియు, అతడు పారిపోయెననియు దెలియుచున్నది. పోలీసువారు గాలిలో తుపాకులను ప్రేల్చవలసి వచ్చెను. సంపులను పోలీసువారు చెదరగొట్టినను కొంత మంది సంఘములలో చాగిరి. కొంత సేపు ఆయన పిమ్మటకొంతమంది ప్రజలుతిరిగి సంపుగూడిరి. వారు కొద్దిమంది పోలీసులను తిరిగి యెదుర్కొనిరి. వారిని చెదరగొట్టుటకై పోలీసువారు తుపాకులను ప్రేల్చవలసివచ్చెను. ఆరు పర్యాయములు పోలీసువారు తుపాకి సుండ్లను ప్రేల్చిరి. అయినప్పటికి ప్రజలు పోలీసువారిని వెంబడించిరి. యింతలో పుగ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు అచ్చటికి వచ్చియుండెను. షుమారు 4000 మంది ప్రజలు అచ్చట గుంపుగూడిరి. ఫోర్టు హైస్కూలు విద్యార్థులుకూడ చాలమంది సంపులో చేరిరి. వారు స్కూలునకు వెళ్లుట మానుకొని సంపులో చేరిరి. పోలీసువారు జోక్యము కలుగజేసి కొనియుండెడివారే కాని తద్వ్యతిరేకపోరాటం ప్రవర్తించుచున్న విద్యార్థులు మరణించుట కూడ తటస్థింపవచ్చునని పోలీసువారు ఉహించిరి. అల్లరిచేయువారు పట్టుబడువరకు చర్య తీసికొనకుండా పోలీసువారు చేయియుండిరి. కొంతమంది లాయర్ల జోక్యము కలుగజేసికొనుటచే అల్లరి పద్దుబాటు అయినది. సాయంత్రం గం 3-30 లకు పరిస్థితులుశాంతియుతముగ నుండెను.

ప్రజలు బానప్పగారి పార్కునందు చేరిరి. అచ్చటలాయర్లు కొంతసుంది ఉపన్యసించిరి. సాయంత్రము 6 గంటలువరకు అచ్చట సభజరిగెను. సభ ముగిసిన పిమ్మట షుమారు 4000 మంది ప్రజలు తిరిగి కెంపాగౌడా సర్కిలువద్దచేరి డ్యూటీలోనున్న పోలీసువారిని యెదుర్కొనిరి. దారిపోవుచున్న మోటారుబస్సులనుకూడ ప్రజలు ఆటంకపరచి అందు పోలీసువారు ప్రయాణము చేయుచున్నారేమోయని వెతకనారంభించిరి. డ్యూటీలోనున్న పోలీసువారిని ప్రజలు కొంతమంది వెంబడించిరి.

చీకటిపడినతరువాత కెంగేరీగేటు పోలీసుస్టేషనువద్ద, కాలాసిపల్యం పోలీసుస్టేషనువద్ద ప్రజలు అనేకమందిమూగిరి. పోలీసువారు తుపాకి సుండ్లను గాలిలోప్రేల్చి సంపును చెదరగొట్టిరి. కొంతమంది చేలపేటరోడ్డుమీదుగపోయి ఒప్పారు పేట అవుట్ పోస్టు వద్దనున్న పోలీసులను ఆటంకపరచిరి. కొంతమంది టెలిఫోను మార్గమునుకూడ చెడగొట్టిరి. ప్రభుత్వి భవనముపై రాళ్లవర్షమును కురిపించిరి. మరి కొంతమంది పోలీసులు రప్పించబడిన పిమ్మట అచ్చట నున్న పోలీసువారికి ధైర్యము యేర్పడినది.

మొత్తముమీద యెనిమిదిమందిని పోలీసువారు అరెస్టు చేసిరి. పోలీసువారు లాఠీ ప్రయోగము చేసిరి. కాంగ్రెసు ఆఫీసు నందు అనేకమంది సంపుగూడిరి. ధారంపూడి చెరువుగట్టు పైపునున్న రోడ్డుమీద సంపుగూడిన వారిని పోలీసువారు చెదరగొట్టిరి. రాత్రి 11-30 గంటలకు నగరమునందు శాంతి పరిస్థితు లేర్పడెను:—

విక్టోరియా ఆస్పత్రికి పోయి తెలిసికొనగా యెనిమిదిమందికి గాయములు తగిలెననియు, ఒకడు మరణించెననియు వినవచ్చెను. యిద్దరికి తీవ్రమైనగాయములు తగిలినట్లు దెలియవచ్చెను.

మొత్తముమీద 73 మంది ఆస్పత్రిలో చికిత్సింపబడిరనియు, అందు 35 మంది పోలీసువారు కలరనియు దెలియుచున్నది.

పోలీసువారు చివరవరకు చాల ఓపికపట్టిరని యే చెప్పవలసి యున్నది. కేవలము ఆత్మసంరక్షణకొరకు పోలీసువారు తుపాకిసుండ్లను ప్రేల్చవలసివచ్చెను తప్పని సరి అయినప్పుడే సైనిక దళమురప్పించబడినది అప్పుడైనను వారు కాపలాకయుకు మాత్రమే నియమింపబడిరి.

## జీతముల కోత:— ప్రభుత్వోద్యోగుల

జీతముల కోత విషయమున ఉద్యోగుల నుండి ఎక్కువగా ప్రాతికూల్య మున్నూ ప్రభుత్వమువారీవిషయమున ఒక విధమైన నిర్ణయమునకు వచ్చియున్నారు. దానిని త్వరలో అమలునందు పెట్టుటకు తగు ప్రయత్నములు ఆయాశాఖలందు జరుగుచున్నవి.

## సెంట్రల్ గవర్నమెంటు శాఖలయందు మార్పులు

న్యూఢిల్లీ, అక్టోబరు 26:—

సెంట్రల్ గవర్నమెంటు ప్రస్తుతశాఖలయందు మార్పులు, నూతనముగా లేబరు కమ్యూనికేషన్సుకు రెండు ప్రత్యేకశాఖలు. నవంబరు 8వ తేదినుండి అమలులోనికి వచ్చునట్లు సెక్రటరీ ఆఫ్ స్టేట్సువలన అంగీకరింపబడెను.

సర్ మహమ్మదు జాఫరుల్లాగారు నవంబరు 7వ తేదిని ఇండియాకు రాగానే కామర్సు॥ అందు లేబరుశాఖల చార్జీ గైకొనెదరు. సర్ థామస్ స్టీవార్టుగారు రైల్వేలు, కమ్యూనికేషన్సు శాఖల చార్జీ వహింతురు. రైల్వేశాఖ, కామర్సు శాఖల అక్టింగు మెంబరుగానున్న సర్ సుల్తాను అహమ్మద్ గారు నవంబరు 4వ తేదిని ఢిల్లీ బయలుదేరి మరునాటికి పాట్నాచేరెదరు. ఇదివరకు దెలిపినట్లు లేబరుశాఖలో లేబరు సమస్యలు, పబ్లికువర్క్సు ఇరిగేషన్, మైన్సు, మినరల్సు, జియాలజిబాయిలర్సు. ఎలెక్ట్రిసిటీ, ఎక్సప్లాయిట్సు పెట్రోలియం, ప్రింటింగు, స్టేషనరీ, ఆఫీషియల్ పబ్లికేషన్సు, టెకినికల్, ఎడ్యుకేషన్ వగైరాలు చేరియుండును. కమ్యూనికేషన్సుశాఖలో పోస్టు, టెలిగ్రాఫు సివిల్ ఏవియేషన్, బ్రాడ్‌కాస్టింగు, మిటియోరాలజీ, రోడ్లు ప్రస్తుతము కామర్సు శాఖక్రిందయున్న పోర్టు, ఇన్‌లాండు నావిగేషన్ కూడా చేరియుండును.

(అ. ప్రె. స్పె.)

## కలకత్తా హైకోర్టు నూతనజడ్జీ

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—

నవంబరు 7 వ తేదినుండి విశ్రాంతిగొనుచున్న న్యా॥ కట్‌లిస్సు కే. టి. గారిస్థానే సుధులాల్ ఖందాకరు, బారిస్టరుగారిని జడ్జిగా చక్రవర్తి గారు నియమించిరి. (అ. ప్రె. స్పె.)

## ఇంపీరియల్ వాయు విమానము

కరాచి, అక్టోబరు 26:—

ఇంపీరియల్ వాయువిమానము 2 గం. 30 ని॥ లకు బ్రిస్టలోర్డు చేరెను. ఈమధ్యాహ్నం 4 గం. 30 ని॥ లకు కలకత్తాకు బయలుదేరుచున్నది. (అ. ప్రె. స్పె.)

# స్థానికవార్తలు

## చెన్నపురియందు

### దీపాలు వెలిగించువేళ

రేపు 28 వ తేదీ సాయం. 6-14 గం.

## మదరాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 28 వ తేది సాయంకాలము 4 గంటల నుండి 4-30 గంటలవరకు సంగీతము (బడిపిల్లలకుగాను.)

సాయంకాలము 5-30 గంటలకు మధుర శ్రీ యస్. సుబ్రహ్మణ్యఅయ్యరుగారు - దక్షిణ దేశపు సంగీతము (ఫిడేలు.)

29 వ తేదీ సాయంకాలము 4 గంటల నుండి 4-30 గంటలవరకు సుహృదిజన్మకథ (బడిపిల్లలకుగాను.)

సాయంకాలము 5-30 గంటలకు మైసూరు మిస్ గౌరిగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

## దక్షిణ ఇండియా విద్యావారము:—

పైవారము సందర్భమున రేపు 28 వ తేదీ సాయంకాలము 5 గంటలకు తిరువల్లిక్కేణి హిందూ హైస్కూలులో పాఠశాల విద్యార్థుల సంగీత ప్రదర్శనము జరుగును. సాయంకాలము 4-30 గంటలనుండి 6-30 గంటలవరకు లేడీ విల్లింగ్టను ట్రెయినింగు కాలేజిలో బాలికలు సంగీత ప్రదర్శనము జరిపెదరు. కార్పొరేషను బాలికా పాఠశాల బాలికలకు సంగీత పోటీ సాయంకాలము 4 గంటలకు రాయపేట కార్పొరేషను బాలికా పాఠశాలలో జరుగును.

## గౌ॥ మంత్రి రాజనుగారు

మదరాసు, అక్టోబరు 27:—

గౌ॥ మంత్రి డా॥ టి. ఎస్. ఎస్. రాజనుగారు నేడురాత్రి తిరుమల తిరుపతికిబోయి, రేపు దయం దేవాలయమునకు బోయెదరు. ఎల్లుండి చంద్రగిరిలో ఫణిక్యులరు రైల్వేస్థలమును పరిశీలించి, దేవస్థాన కార్యాలయము, నీటిసరఫరా స్కీము తనిఖీచేసి ఎల్లుండిరాత్రి మదరాసు చేరుకొందురు.

నవంబరు 5-వ తేదీన గౌ॥ మంత్రి రాజనుగారు మదరాసు విడచి మలబారులో కాలికటు, ట్రివాండ్రం, కేపు కామరిను మున్నగు స్థలములకు బోయి 10-వ తేదీ టిన్నెవెల్లి చేరి, అటుపిమ్మట మధుర, తిరుచనాపల్లి జిల్లాలు సంచారము చేసి 17-వ తేదీ ఉదయం మదరాసు చేరుకొందురు.

## ఉద్యోగుల మార్పులు

మదరాసు, అక్టోబరు 27:—

హైకోర్టు జడ్జి గౌ. న్యా. వాన్సివర్తు గారు క్రిష్ణాసు సెలవులనుండి ఎండుకాలము సెలవుల వరకు సెలవొసంగబడిరి.

డొనేషను లింకుకేసు విచారించుటకు వి. వి. సుబ్బారావుజిల్లాజడ్జిగారు మైసూరు ప్రభుత్వపని యందు నవంబరు 8వ తేదివరకు నుండుదురు. తరువాత ఉత్తర ఆర్కాడు జిల్లా జడ్జిగా నుందురు.

డిప్యూటీ వెంకటరామయ్య పంతులు, డిప్యూటీ కలక్టరుగారు డిశంబరు 23 వ తేదీవరకు సెలవొసంగబడిరి.

ఆర్. ఎఫ్. స్టాడం విద్యాశాఖడైరక్టరుగారు అక్టోబరు 7వ తేదీనుండి యింకొక సెలవరకు సెలవొసంగబడిరి.

## రాకపోకలు

మదరాసు, అక్టోబరు 27:—

శ్రీయుతులు కే. యఫ్. నారిమెన్, యస్॥ సత్యమూర్తి, ఏ. కాశ్యేశ్వరరావు, గౌ॥ డా. యు. రామారావుగార్లు నిన్న రాత్రి కలకత్తాకు వెళ్లిరి.

డా॥ యం. జే. సంతాన కృష్ణపిళ్లగారు యూరోపు నుండి నిన్న సాయంకాలము చెన్నపురికి తిరిగి వచ్చిరి.

హెచ్. జే. క్రేగ్‌గారు యస్. ఐ. రైల్వే చీఫ్ కమర్షియలు సూపరింటెండెంటు సిమ్లా నుండి నిన్న సాయంకాలము చెన్నపురికి తిరిగి వచ్చి వెంటనే తిరువిన్నాపల్లికి వెళ్లిరి.

ఏ. ఆర్. లంబిగారు యస్. ఐ. రైల్వే డి. టి. యస్. సెలవు ముగియుటచే నిన్న చెన్నపురికి తిరిగి వచ్చిరి. నేటి దినము ఉద్యోగము భార్జి పుచ్చుకొనిరి.

## హిందీ ప్రచార వారము:—

రేపు 28 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు వైయం. సి. ఏ. ఆడిటోరియము నందు "ఇండియాకు ఒక సామాన్య లిపిండవలెను" విషయము గూర్చి చర్చ జరుగును. శ్రీ కే. ఆర్. కరంత్, యం. యల్. ఎ. గారు అధ్యక్షత వహించెదరు. శ్రీ పి. పి యస్. శాస్త్రి, యస్. జి. పోర్బన్స్, జనాబ్ బషీరు అహ్మదుసయ్యదు, శ్రీ వి. గోవిందరాజాచారి, సుల్తాను పయ్యాను షుహిదీమ బహామాని సాహెబుగార్లు ఉపన్యసింతురు.

మైలాపూరు స్త్రీల క్లబ్బులో సాయంకాలము 5 గంటలకు శ్రీమతి యస్. ముత్తులక్ష్మిరెడ్డిగారి అధ్యక్షతను సభ జరుగును. శ్రీమతి అంబుజమ్మాళ్, శ్రీమతి విశాలాక్షి శాస్త్రిగార్లు ఉపన్యసింతురు.


# అదృష్టవంతులు.

నవీన హిందూదేశమునందు నెహ్రూల కుటుంబము వంటి అదృష్టవంతులు లేరు. ఏల అనగా లోకోత్తర రాజకీయ వేత్త అగు మోతీలాలు లోకోత్తరుడగు కుమారుని కనెను.

"పండితి పుత్రుడు" అని సామాన్యముగా గొప్పవారి బిడ్డలను అనుచుందుము. కాని, ఆ సామెత పండిత జవాహర్లాలు విషయములో వ్యర్థమైనది.

నలుబదియవ సంవత్సరము వచ్చునప్పటికే జవాహర్లాలు తండ్రి చేతులనుండి కాంగ్రెసు అధ్యక్షుపదవిని స్వీకరించిన ధన్యుడు. అట్టి అదృష్టము దేవతలకు కూడ స్తుతిపాత్రమే.

ఆ అదృష్టము స్వయంకృషి ఫలితమా? ఆకసము నుండి ఊడిపడిన దేవతాప్రసాదమా? దేవతలు కూడ కష్టపడనివారికి సాయము చేయరు. జవాహర్లాలు గొప్పతనమునకు రెండే కారణములు. తండ్రిగారి శిక్షణము, స్వయంశక్తి.

మన దేశములో తలితండ్రులు బిడ్డలకు లేగిన శిక్షణము ఈయరు గొప్పవారు కావలయునని మాత్రము కోరుదురు. విత్తు విత్తకయే చెట్లు మొలుచుటెట్లు? ఫలించుటెట్లు?

బాలురకు మహాపురుషుల జీవితముల మీద కలరుచి జనింపైనను ఉండదు. అందుచే వారు "నీవు దుర్యోధనుడవు నేను భీముడను" "నీవు రావణుడవు నేను రాముడను" అని భారత రామాయణములను సంతోషముతో ప్రదర్శించుచుందుట మీరు చూచుటలేదా?

మఱి నేడు కోట్లకొలదిమంది బాలురు "నేను గాంధిని" "నేను జవాహర్లాలను" అని ప్రతిదినము ఆడుకొనుచు వారి కథలు చెప్పుకొనుచుందురు కదా? అట్టిచో తలితండ్రులు వారి కథలను బాలురకు బోధింపవలదా? వారిచే నడిపింపవలదా? కాని ఒక కష్టము కలదు. బాలురకు అర్థము అగు గాంధిజీ నెహ్రూల చరిత్రములు ఎక్కడకలవు?

నిజముగా బాలురకు అర్థము అగునట్లు వ్రాయుట కష్టమే. కాని ఆబాధ తీరినది. బెజవాడ భ

# గ్రామపునరుజ్జీవనమునకు విద్యావ్యాప్తి మిక్కిలి అవసరము

## ఉపాధ్యాయుల పరిస్థితిని బాగుచేయవలసిన ఆవశ్యకత

—(*)—

మదరాసు సప్తమవిద్యావార సమావేశమున శ్రీ సత్యమూర్తి, న్యాయమూర్తి సర్ అబ్దుల్‌రహిమాన్‌గార్ల సూచనలు

మదరాసు, అక్టోబరు 26:—

"పాఠశాలలయందు బోధనము జరుగుకాలమును మార్చవలెను. ఉదయకాలమున నాలుగు గంటలకాలము బోధనము జరిగినచో చాలును. పాఠశాలలయందు జరుగు విద్యార్థులను అప్పుడప్పుడు వైద్యులచేత పరీక్ష చేయించుచుండవలయును. బీద విద్యార్థులకు పాఠశాలలయందు ఒకపూట భోజనమును ఉచితముగా పాఠశాలలయందు పెట్టించవలయును," అని నిన్న సాయంత్రము పరుశువాకము సర్ ఎం. సి. టి. ముత్తయ్య చెట్టియారు హైస్కూలు నందు జరిగిన ఏడవ మదరాసు విద్యావార సమావేశమునందు ఉపన్యసించుచు ఎస్. సత్యమూర్తి గారు పలికిరి. సభకు హైకోర్టు న్యాయమూర్తి సర్ అబ్దుల్ రహిమాన్‌గారు అధ్యక్షత వహించిరి.

సమావేశాధ్యక్షులను ఎం. ఎస్. సభికులు గారు ప్రతినిధులను ఆహ్వానించుచు, యిట్లు పలికిరి:—

"ఇంతవరకును విద్యావిషయమున అత్యంత ప్రాముఖ్యస్థానమునుపొందిన మదరాసురాష్ట్రము, ప్రస్తుతము దాని స్థానమును గోల్పోవుచున్నది. అందులకు రెండు కారణము లగపడుచున్నవి. మొదటిది విద్యావిధానమున నవీనపద్ధతుల విషయమై ప్రజలకు సరియగు విషయపరిజ్ఞానము లేకపోవుట. రెండవది, సౌత్ ఇండియన్ టీచర్స్ అసోసియేషన్ వంటి అనధికారసంస్థల సూచనలకు విద్యాశాఖవారు తగినంత ప్రాధాన్యమును యివ్వకపోవుట.

పాఠశాలల పరిపాలనయందు జరుగుచున్న కొన్ని లోపములను సవరించుటకును, ఎలిమెంటరీ స్కూళ్లలోను, సెకండరీ స్కూళ్లలోను పని చేయుచున్న టీచర్ల ఉద్యోగములకు గ్యారంటి నిచ్చుటకును కాంగ్రెసుప్రభుత్వమువారు శ్రద్ధతీసుకొనవలయును. అనధికారవిద్యాసంస్థల వారితో సంప్రతించి వారి సూచనలకు గూడ కొంతవిలువ నిచ్చుటకు మంత్రివర్గమువారుపూనుకొనవలయును.

శ్రీ సభికస్ గారి ఉపన్యాసము వెనుక సర్ అబ్దుర్ రహిమాన్ గారు సమావేశమును ప్రారంభించుచు నిట్లుపన్యసించిరి.

### టీచర్ల బీదతనము

ఇతరదేశములలోవలె గాక మనదేశమునందు టీచర్ల పరిస్థితులు ఆర్థికముగ చాల దుస్థితియందున్నవి. మనదేశమునందు ఉపాధ్యాయపదవికి, శాస్త్రవిజ్ఞానమును బడసి భావిజీవితమును విద్యార్థులకు బోధింపగల వారిని గాక, సరిగా విద్యాభ్యాసమే లేనివారిని నియోగించుచున్నారు. వారికిని సరియగు జీతములిచ్చి, ఆవృత్తియందు శ్రద్ధ ఉత్సాహములు ఉండునట్లు కూడ చేయుటలేదు. అందువలన ఉపాధ్యాయులను నియమించునపుడు తక్కువ జీతమునకువచ్చు తక్కువ విద్యావంతులను గాక, ఎక్కువజీతే మడిగినను చక్కని విద్యావంతులనే నియమించిన యెడల విద్యాబోధనము చక్కగా జరుగును.

మనదేశప్రస్తుతపు పరిస్థితులను గమనించినచో, వృత్తివిద్యాబోధనము చాల అవసరమని తెలియును. మన దేశమునందున్న స్వాభావికసౌకర్యములను సరిగా ఉపయోగించినచో, వృత్తి విద్యలను ఎక్కువగా బోధించి, మనదేశమును గొప్ప పారిశ్రామికదేశముగ చేయుటకు అనేక అవకాశములున్నవి. విద్యాబోధనమునకు మాతృభాషయే చాల మంచిది. ఇంగ్లీషును నేర్చుకొనవచ్చును గాని, శాస్త్రవిజ్ఞానవిషయములన్నియు మాతృభాషలో జరుగుటవలన విద్యార్థికి వాటిని గ్రహించుట సులువగును. ఈవిషయమున మన రాష్ట్రప్రధానమంత్రి తగు శ్రద్ధను తీసుకొనునని కోరుచున్నాను.

సర్ అబ్దుర్ రహిమాన్‌గారి ఉపన్యాసానంతరము, శ్రీ సత్యమూర్తిగారు యిట్లుపన్యసించిరి:—

### ఘోరమగు నిర్విద్య

మనదేశమునకు స్వరాజ్యమును సంపాదించుట యెంత అవసరమో, దేశమునంతను విద్యామయముగ చేయుట అంత అవసరము. ప్రజారాజ్యము నెలకొని, సక్రమముగా కొనసాగవలయుననిన ప్రజలందరును విద్యావంతులుగా నుండవలయును. ఘోరమగు విద్యావిహీనత దేశమంతయును ప్రబలియున్నది. విద్యావిహీనతను పోగొట్టినగాని మనదేశము సర్వతోముఖాభివృద్ధిని పొందజాలదు. మనదేశపు నాగరికత, విజ్ఞానసంపద పాశ్చాత్యులకు యీనాడుకూడ ఆశ్చర్యమును కలుగజేయుచున్నది. అట్టియెడ మనదేశమంతయును విద్యామయమైన యెడల మనదేశము యింకను ఎంతగొప్పదై ఎంత ప్రాముఖ్యమును పొందునో ఆలోచింపుడు.

గ్రామములయందున్న వయోజనులకు ఉపన్యాసములద్వారా, భూగోళశాస్త్రమును, దేశచరిత్రను, రాజకీయములను బోధింపవలయును. రేడియో యంత్రములను, టాకీసినిమాలను యిందులకు ఎక్కువగా ఉపయోగించవలయును. వయోజనవిద్యను ఎక్కువ జేయుటకు పురుషులేగాక, స్త్రీలుకూడ కార్యరంగమున దిగి యెక్కువపని చేయవలెను.

తమ బిడ్డల విద్య విషయమై తల్లిదండ్రులు యెక్కువశ్రద్ధచూపవలయును. ప్రతి ఉపాధ్యాయుడును విద్యార్థులయందు వ్యక్తిగతాభిమానమును తీసుకొని విద్యావ్యాప్తికి పాడుపడవలయును.

### టెక్స్టు బుక్కులు

విద్యార్థులు బోధనమున కుపయోగించు టెక్స్టు బుక్కులను, అనుభవశాలులగు ఉపాధ్యాయుల చేత వ్రాయించవలయునుగాని, ఎవరో వ్యక్తులు వ్రాయగా ఏదో కంపెనీవారు ప్రచురించినవానిని ఉపయోగించరాదు.

### విద్యావ్యాప్తికి ప్రభుత్వసహాయము

ఏదేశమందైనను విద్యావ్యాప్తి యెక్కువగా జరుగవలయుననిన ప్రభుత్వమువారు శ్రద్ధచూపవలయును. వార్ధాయందు, విద్యావ్యాప్తివిషయమై కాంగ్రెసు మంత్రివర్గమువారు అవలంబించవలసిన విధానమునుగూర్చి గాంధిమహాత్ముని నాయకత్వము క్రింద చర్చలు జరుగుచున్నవి. గాంధిమహాత్ముడు సూచించు విధానము దేశమున కంతకును అత్యంతోపయోగకారి అనుటకు యేమాత్రమును సందేహములేదు.

ప్రతి విద్యార్థికిని వృత్తిపనులుగూడ బోధింపవలయును. ఈవిషయమున ప్రభుత్వమువారు ధనవ్యయముచేసి వృత్తివిద్యలను, మామూలు అవసరవిద్యను బోధింపజేయవలయును.

సెకండరీ స్కూళ్లలో బాలురకు వృత్తిపనులు, చేతిపరిశ్రమలు నేర్పుటకు ఒకటియును, బాలికలకు సంగీతము, గృహనిర్వహణము మొదలగునవి బోధించుటకు మరియొకటియును పాఠశాలలు ఉండవలయును.

హిందూస్థానీ బోధనము పాఠశాలలయందు నిర్బంధముగా పెట్టించవలయును. సంస్కృతము అరబ్బీ, పర్షియను భాషలను అవసరమైనవారికి బోధించుటకు ప్రతి పాఠశాలయందును ఉపాధ్యాయులు వుండవలయును.

జిల్లాబోర్డులవారి పరిపాలనయందున్న పాఠశాలలను రాష్ట్రీయ ప్రభుత్వ పరిపాలనలోనికి తీసుకు రావలయును.

### ట్రేడు యూనియను లక్కరలేదు

టీచర్లు, ట్రేడుయూనియనులందు చేరుట మంచిదికాదు. టీచర్ల సంస్థలను అభివృద్ధి చేసుకొని, టీచర్లు వాటియందే సభ్యులుగా నుండవలయును. టీచర్లకు మినిమముజీతము, పర్విసు గ్యారంటీలను ప్రభుత్వమువారు యేర్పాటు చేయవలయును.

మదరాసునందలి పాఠశాలలకు వ్యాయామ స్థలములు ఎక్కువగా నుండవలయును. ఎలిమెంటరీ విద్యాబోధనమునకు ప్రభుత్వమువారు ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టవలయును. అట్లని, యూనివర్సిటీ బోధనమును నిర్లక్ష్యముజేయవలయునని నా అభిమతము కాదు."

శ్రీ సత్యమూర్తిగారి ఉపన్యాసానంతరము ఆర్. సూర్యనారాయణరావుగారుపన్యసించుచు గ్రామపునరుజ్జీవనము సరిగా సాగవలయుననినచో, విద్యావ్యాప్తి ఎక్కువ గావలయుననియు, నిర్బంధవిద్యాబోధనవిధానమును ప్రవేశపెట్టవలయుననియు, గ్రామస్థులు విద్యావ్యాప్తికై తాము తోడ్పడవలసినబాధ్యతలను గుర్తింపవలయుననియు, చెప్పిరి.

టి. ఎస్. శ్రీనివాసవరదన్‌గారు కృతజ్ఞతాభందనములను తెలుపుటతో సభ ముగిసెను.

## సివిలుకోర్టు ప్రాసెసు సెర్వరులసంఘము

### ఈనెల 23 వ తేదీని కార్యసంఘసభ జరుగుట

సేలం, అక్టోబరు 23:—

ఈనెల 23 వ తేదీని తిరుచునాపల్లి డిస్ట్రిక్టు కోర్టు ఆవరణలో సివిలుసంఘము కార్యనిర్వాహక సంఘసభ జరిగినది. 7 గురుసభ్యులువచ్చిరి. రావలసినమంది కోరము రానందున సభ సాయంకాలము చాలించబడెను. 9మంది వచ్చిననేగాని సభను జరుపపిలువలేదు అని కార్యదర్శి వ్రాసెను.

## అయోధ్య చీఫ్‌కోర్టుకు నూతన జడ్జి

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—

న్యాయమూర్తి విశ్వేశ్వరనాథ శ్రీవత్సవ గారు ప్రధానజడ్జిగ నియమింపబడినందున ఆ స్థానే చార్జిపుచ్చుకొనే లేదిలగాయితు, అయోధ్య చీఫ్‌కోర్టుజడ్జిగా ఏ. హెచ్. హెచ్. హామిలిటన్ ఐ. సి. యస్ గారు చక్రవర్తిగారిచే నియమింపబడిరి. (ఎ. ప్రె. స్పె.)

## కడపజిల్లాబోర్డు

### ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంవలదని తీర్మానించుట

### ఋణవిరామచట్టము-మద్యనిషేధము

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

జమ్మలమడుగు, అక్టోబరు 24:—

బద్వేలు తాలూకా కలసపాడు గ్రామమునకు 8 మైళ్లదూరముననుండు నల్లమల కొండల పరిసరమునుండు దట్టమగు అడవులలో, తడుకుఫారెస్టు బంగళాలో నిన్నసాయంకాలము సి. ఎల్. నరసింహారెడ్డిగారి అధ్యక్షతక్రింద కడపజిల్లాబోర్డు సాధారణసమావేశముజరిగెను. 45 మందుల సభ్యులలో 40 మంది సభ్యులు హాజరైరి.

మామూలువిషయములపై కొంతచర్చ జరిగిన పిదప యస్. రంగారెడ్డి ఎల్. ఎం. ఎల్. ఏ., గారు, ఈజిల్లాబోర్డువారు రాబోవు ఏప్రెలు నెల 1 తేదినుండి ఈ జిల్లాలో మద్యపాననిషేధమును ప్రవేశపెట్టవలయు నని ప్రభుత్వమువారిని కోరుచున్నారు. అనుతీర్మానమును ఉపాదించిరి.

శ్రీయుత పట్టాభిరామిరెడ్డిగారు ఆతీర్మానమును బలపఱచుచూ నేలమజిల్లాలో మద్యపాననిషేధము పత్రికలయందు చూచుచున్నామనియు, కడపజిల్లాలోకూడ ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన యిచ్చటకూడ జయప్రదముగా కొనసాగునను నమ్మకము తనకుగలదనియు, ఈ యుద్యమములో జిల్లాబోర్డు సభ్యులెల్లరు ప్రభుత్వమువారికి తోడుపడుటకు సిద్ధముగ నున్నారనియు దెలిపిరి.

కె. వెంకటసుబ్బారెడ్డిగారు (చిన్నయండెం) తీర్మానము నెదుర్చుచూ మద్యపాననిషేధమున ప్రవేశపెట్టుటకు జిల్లా తగియుండలే దనియు, మద్యపాన నిషేధమును ప్రవేశపెట్టుటకు ముందు దాని చెడుగులనుగూర్చి ప్రజలకు దెలుపవలయుననియు, దెలిపిరి.

డి. రామసుబ్బారెడ్డిగారు మాటలాడుచూ, ప్రభుత్వమునుండి నిర్బంధము లేనిదే ప్రపంచమునందెచ్చటనైనను మద్యపానమును నిషేధించుట కష్టమనియు, కడపజిల్లాలో మద్యపాననిషేధము ప్రవేశపెట్టుటకు చాల అనుకూలవాతావరణము గలదనియు, చెప్పిరి.

సి. ఎల్. నరసింగారెడ్డి, (అధ్యక్షులు) గారు తీర్మానమును బలపఱచుచూ నేలములో ప్రథమముగా మద్యపాననిషేధము ప్రవేశపెట్టినందులకు ప్రధానమంత్రిగారికి అభివందనములు పంపుట జిల్లాబోర్డువారి విధియై యున్నదనియు. చెన్నరాష్ట్రములో కడపజిల్లా మద్యపాననిషేధములో రెండవస్థాన మాక్రమింపవలయు ననియు, ప్రభుత్వమువారు రాబోవు సంవత్సరము నుండి కడపజిల్లాలో మద్యపాననిషేధము ప్రవేశపెట్టవలయు నని కోరుచూ తీర్మానమును ఓటుకుపెట్టిరి. తీర్మానము సభ్యులెల్లరచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

### ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము అక్కరలేదు

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై ఈజిల్లాబోర్డు వారు ముందు దెలిపిన అభిప్రాయమునే వెలిబుచ్చుచూ, ఆర్థికముగా ఎంతమాత్రము ఉపకరించదనియు, ఈరాష్ట్రప్రజలపురోభివృద్ధికి తోడుపడ దనియు, దత్తమండలవాసులెల్లరు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ప్రతికూలురు అని ఈజిల్లాబోర్డువారు దెలుపుచున్నారను" తీర్మానమును ఆధ్యక్షులగు శ్రీయుత పి. ఎల్. నరసింహారెడ్డిగారు ఉపపాదించుచూ కొంతకాలము క్రిందట ఆంధ్రుల ప్రత్యేక విజ్ఞానాభివృద్ధికై ప్రత్యేక విశ్వవిద్యాలయము కావలయు నను ఆందోళన యుండెను. అనేక వేల ద్రవ్యముతో తెలుగు జిల్లాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం స్థాపింపబడెను. అయితే ఆంధ్రుల విజ్ఞానాభివృద్ధిలో ఏలాటిమార్పు కనబడలేదు. అని చెన్నరాష్ట్ర విశ్వవిద్యాలయమునకు నకలుగాఉన్నది. అదేవిధానముపై పనిచేయుచున్నది. ఒకగొప్ప వేతనమును పుచ్చుకొను ఒక ఉపాధ్యాయుడు, ఒక రిజిస్ట్రారు, ఇతర సిబ్బంది మాత్రము ఎక్కువగా కలరు. చెన్నపురి విశ్వవిద్యాలయము చేయుచుండిన పనికే ప్రభుత్వమువారు పన్నులు చెల్లించువారి ద్రవ్యమునుండి ప్రతి సంవత్సరము ఎక్కువ గ్రాంటును ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు ఒసగుచున్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము నిర్మింపబడినచో ప్రభుత్వ పరిపాలనా ఖర్చులు ఎక్కువ యగును. ప్రత్యేక గవర్నరునకును, ప్రత్యేక ప్రధాన న్యాయస్థానమునకును, ఇతర డిపార్టుమెంటులకును ప్రత్యేకముగా జీతముల క్రింద ద్రవ్యము వెచ్చింపవలసియుండును. పన్నులు చెల్లించువారు ఇప్పుడే పన్నుల భారముతో క్రుంగిపోవుచున్నారు. ఇంక ఎంతమాత్రము ఎక్కువ పన్నును భరింపజాలరు. కొందరు దత్తమండలములకు ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకముగా కావలయు నని అభిప్రాయము దెలుపుచున్నారు. కాని ఆ అభిప్రాయములెల్ల వ్యక్తిగతములకు అభిప్రాయములు గాన సభ్యులెల్లరు పై తీర్మానమును బలపఱపవలయునని దెలిపిరి.

పిదప శ్రీయుత డి. రామసుబ్బారెడ్డిగారు తీర్మానమును బలపఱచుచూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమువలన ఒకరైతు యొక్క జీవితముగాని లేక బజారులో పోవు ఒక సామాన్యవ్యక్తి యొక్క జీవితవిధానముగాని అభివృద్ధి కాజాలదనిరి. భాషాప్రయుక్త రాష్ట్రము లుండవలయు ననుసూచనన సహేతుకరముగ కనబడినను ప్రత్యేక పరిపాలకయ్యెడు ఖర్చుముందర ప్రత్యేక భాషాప్రయుక్త రాష్ట్రము అంత మేలుగా యుండ దని నాఅభిప్రాయము. ఒక గవర్నరునకును, ఇతర ప్రత్యేక డిపార్టుమెంటులకును జీతములక్రింద వెచ్చింపవలసిన ద్రవ్యమును, పన్నులను చెల్లించు దారులకు సహాయముగా ముజరా యొసగుట వల్లగాని లేక విద్యాభివృద్ధికి గాని, వెచ్చింపవచ్చును. ఎల్లరు తీర్మానమును ఆమోదింపవలయు నని కోరిరి. ఓటుకు పెట్టగా తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

### ఋణవిరామ చట్టము

పిదప డాక్టరు యం. వి. గంగాధర శివగారు "ప్రభుత్వము వారు వెంటనే మారిటోరియం బిల్లును చిర్రించి, చట్టముగా చేయవలయుననియు, కోఆపరేటివ్ సొసైటీలనుండి తీసుకొనిన ఋణములకు కూడ ఈ చట్టము వర్తించునటుల మార్పులు గావించి, చిత్తు బిల్లు ప్రకటించిన తేదినుండి చట్టము అమలునకు వచ్చునటుల చేయవలయునని ఈబోర్డువారు కోరుచున్నారు" అను తీర్మానమును ఉపపాదించుచూ ఋణబాధతో కర్షకులు తలఎత్తజాలక క్రుంగిపోవుచున్నారనియు, ఎంతమాత్రము తడవు చేయక ప్రభుత్వమువారు బిల్లును చట్టముగా చేసినచో బీదలకు వరము ప్రసాదించిన వారయ్యెదరనియు, కొందరు బాకీలనొసగినద్రవ్యవంతులను ఈ బిల్లు బాధింపవచ్చునేమో గాని, అనేకమార్లు ఋణస్థులకు ఊపిరి పోనుకొనుటకు అవధియొసగనియు చెప్పిరి.

శ్రీయుతులు డి. రామసుబ్బారెడ్డిగారు, తీర్మానమును బలపఱచుచూ యిటువంటి ముఖ్యమగు బిల్లుపై జిల్లాబోర్డువారు తమ అభిప్రాయమును వెలిబుచ్చుట ఎంతయు సమంజసముగా యున్నది. తత్కాలికముగా ఋణదాతలనుండి ఋణస్థులకు కొంత తొందరను తగ్గించుటకు మాత్రమే ఈ బిల్లు ఉపకరించును, ప్రభుత్వమువారు వెంటనే బిల్లును చట్టముగా చేయుటకు తగు ప్రయత్నమొనర్చెదరు గాక అని నుడివిరి.

కొంత చర్చ జరిగిన పిదప తీర్మానము ఆమోదింపబడెను.

### హోమోపతి వైద్యశాలలు

పిదప డాక్టరు గంగాధర శివగారు (రాయిచోటి) జిల్లాబోర్డువారు హోమోపతీ, ఆయుర్వేద, వైద్యవిధానములను ప్రోత్సహించుచూ సాధ్యమయినంతవఱకు పల్లెలలో వైద్యశాలల నేర్పాటు చేయవలయునను తీర్మానమును ఉపపాదించుచూ హోమోపతీవిధానము చాల చౌకయై నిరపాయకరమగు వైద్యవిధానమనియు నుడివిరి. పిదప తీర్మానము ఆమోదింపబడెను.

లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టరుగారు ఎన్నికల సర్కిళ్లలలో కొన్ని మార్పులుగావించి, ఆమార్పులవిషయమై జిల్లాబోర్డువారి అభిప్రాయము దెలుపవలయునని కోరియుండగా, అవిషయము బోర్డుసమావేశములో చర్చకు వచ్చినపుడు ఎల్లరు ప్రభుత్వమువారి మార్పులను అంగీకరించిరి.

రాజంపేటలో ఉన్నతపాఠశాల భవనమును నిర్మించుటకు రు 46100/- ఎస్టిమేటును అంగీకరించిన పిదప జిల్లాబోర్డుసమావేశము ముగిసెను.

## సంయుక్తరాష్ట్రముల అసెంబ్లీకై ఎలక్షను

ఎస్. ఏ. షాఫీమహమదుగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 25:—

సంయుక్తరాష్ట్రముల అసెంబ్లీకై ఎలెక్షనుకు హఫీజుఇబ్రహీంగారు కాంగ్రెసు అభ్యర్థిగా నిలచిరిగాన అచటి ముస్లిము వోటరులందరును తమ వోటు హఫీజుఇబ్రహీంగారికే యివ్వవలెను. జిన్నాగారి దుర్బోధనలను వినగూడదు. కాంగ్రెసు సాలిపురుగువంటిదని జిన్నాగారనిరి. బ్రిటిషుదొరతనమేసాలిపురుగుగాని కాంగ్రెసుకాదు. రెండు శతాబ్దములనుండి వారు మనదేశమునందు స్థిరపడిరి. స్వరాజ్యము కొరకు కాంగ్రెసులో చేరిన ముస్లిములుమాత్రమే చాల కష్టములకు పాల్పడి త్యాగము నొనరించిరిగాని తక్కిన ముస్లిము లెవరును, త్యాగము నొనరించలేదు. స్వరాజ్యము కొరకును స్వమతము కొరకునుగూడ కాంగ్రెసు ముస్లిములు పనిచేయుచున్నారు. దేశమునందలి ముస్లిములందరును పాలస్తీనగతిని జ్ఞాపకముంచుకొనవలెను, కాంగ్రెసులో చేరవలెను అని నుదరాసు ముస్లిములు కోరుచున్నారని ఎస్. ఏ. షాఫీమహమదుగారు వ్రాసిరి.




ఉచితము

1938 సంవత్సరం పెద్ద పంచాంగం క్యాలెండర్ల వైభాగమందు 500 లేక వేయి క్యాలెండర్లు కొనువారలవేమ, వ్యాపారము, గ్రామము, ఉచితముగ అచ్చువేసి యీయగలము. వేరు కావలసినవారు అడ్వాన్సు పంపవలెను. వేయి క్యాలెండర్లు రు 20-0-0. 500 రు 10-4-0. మీ స్టేషనుకు ఫ్రీ డెలివరి యీయగలము.

ఈశ్వర ఫార్మసీ - పాలకొల్లు.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

చార్టర్డు బ్యాంక్ బిల్డింగ్సు, పో. బా. 182, మద్రాసు.

—(*)—

ప్రెసిడెంటు:—ఆనరబుల్ వి. రామదాస్‌పంతులుగారు, బి. ఏ., బి. ఎల్.

ఇండియా గవర్నమెంటువారివద్ద రెండులక్షల రూపాయలు డిపాజిటు చేయబడెను.

మొదటి వ్యాల్యుయేషనులోనే మంచి బోనసు డిక్లేరు చేయబడినది.

ఇది కేవలము పాలిసీహోల్డర్ల సంస్థ—గవర్నమెంటువారిచే పరిశీలింపబడి, ఆడిటు చేయబడును. మితవ్యయముతో సామర్థ్యముగా నిర్వహింపబడుచున్న పరిపాలనము.

జీవితభీమాకు ఆకర్షణీయమైన స్కీములు గలవు.

వి. వెంకటచలంగారు,
యం. ఏ. బి. యల్., శెక్రటరి.

క్రూప్
నూనెతీయు యంత్రములు
గింజల నలుగగొట్టి నూనెతీసి
పరిశుభ్రపరచి ... దుర్వాయువుల తొలగించును.



క్రూప్ యంత్రములు నాణ్యమైన యంత్రము నూనెగింజల నాడి నూనెతీసి, దానిని శుభ్రపరచుటకు అనేకసంవత్సరనుభవమువలన తయారుచేయబడిన యంత్రములు. క్రూప్ యంత్రములవలన ఉపయోగములలో కొన్ని క్రింద చెప్పబడియున్నవి. యంత్రములయందలి మరలన్నియు తనిఖీచేసుకొనవచ్చును. ప్రతివాడును సులభముగా ఉపయోగింపదగినవి. ప్రశస్తమైన క్రూప్ సామానులు, ప్రశస్తమైన పనితనము. చక్కగా నూనెను తయారుచేయునవి. గింజలలో కొంచెముగూడ నూనె లేకుండ తీయును. యంత్రములు నడుపుటకు కొలదిశక్తి చాలును. యంత్రములను నడుపు ఖర్చులును చాల తక్కువ. క్రిందివారిచేత తయారుచేయబడినది:—

ఫ్రయడ్ క్రూప్ గ్రనన్‌వర్కు వి. జి. మాగ్‌డీబర్గ్.
హోర్‌బర్గర్ ఈసెన్-యు. బ్రాంజేవర్కు ఏ. జి. హోర్‌బర్గ్.

పూర్తివివరములకు:—

క్రూప్ ఇండియన్ ట్రేడింగ్ కంపెనీ, లిమిటెడ్.
(జర్మనీలో స్థాపింపబడినది)
హెడ్ ఆఫీసు: బొంబాయి, పో. బా. 660, తకార్సే హౌస్, బలార్డుఎస్టేటు.
బ్రాంచిఆఫీసు: కలకత్తా పోస్టుబాక్సు 2163, 22, క్యానింగ్ వీధి.
ఆంధ్ర జిల్లాలకు ఏజెంట్లు:—జేకు. శాల్‌దాస్ అండ్ కో., బెజవాడ.


## శ్రీఆదిశైవ వేదాగమపాఠశాల అంతర్వేది

### ప్రారంభోత్సవము

శ్రీ 1008 శ్రీ శ్రీ జగద్గురు శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీపాదులవారు వ్యవస్థాపకులు.

స్థాపన ది 15-10-1937. మహారాజశ్రీ బొల్లాప్రగడ వెంకట్రావుగారి ఆధిపత్యమున, ప్రారంభోత్సవము గావింపబడి ఆర్గురు విద్యార్థులతో పాఠశాల నెలకొల్పబడినది. ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ వడ్లమాని మహాదేవాధ్వరులుగారు. అయిలూరి రామశాస్త్రులు.

## క్రాస్‌రేట్లు

—:o:—

### స్టెర్లింగు డాలర్

లండన్, అక్టోబరు 26:—

లండను-న్యూయార్కు క్రాస్‌రేటు మొదట 4-96-04 వరకు ఉండెను. యించుమించుగ రేటు నిలుకడగా నుండెను. ముగింపుసమయమున 4-95-12 వరకు ఉండెను.

### స్టెర్లింగు-ఫ్రాంకు

ఫ్రాంకు మారకపురేటు మొదట 147.10 వరకు ఉండెను. పోనుపోను 147.60 వరకు నీరసించెను. ముగింపుసమయమున క్రాసురేటు 148.50 వరకు ఉండెను.



# మద్రాసుస్టీమరువార్తలు

27—10—1937

### హార్బరులో నున్న స్టీమరులు

| స్టీమరుపేరు | వెళ్లనున్న స్థలము | బయలుదేరు తేది |
|---|---|---|
| | | అక్టోబరు |
| క్లాన్‌మక్రో | (లండన్, గ్లాస్గో) | 28-29 |
| యోతియోపియా | (రంగూన్) | 29 |

### హార్బరుకు రానున్న స్టీమరులు

| స్టీమరుపేరు | వెళ్లనున్న స్థలము | రానున్న తేది |
|---|---|---|
| | | అక్టోబరు |
| నిర్పుర | (కలకత్తా) | 27 |
| అంటాయినెట్టాకాస్టా | ((కలకత్తా) | 27 |
| సురాడా | (బొంబాయి, కరాచీ) | 28 |
| షోహిమారు | (బర్మీయన్‌గల్ఫ్) | 29 |
| క్లాన్ ఓగిల్వీ | (కలకత్తా,చిటగాంగ్) | 29 |
| రాజుల | (స్ట్రెయిట్సు) | 30 |
| | | నవంరబరు |
| పాటర్ | (అమెరికా) | 1 |
| యోరిన్‌పుర | (రంగూన్) | 1 |
| మాగ్గపూర్ | (కలకత్తా) | 1 |
| డోమాల | (మార్సేల్సు, లండన్) | 2 |
| ఇంకోమటి | (రంగూన్, కలకత్తామీదుగ) | 2 |
| గోల్‌పార | (కలకత్తా) | 3 |
| సిటీ ఆఫ్ కైరో | (కలకత్తా) | 4 |
| మాడిసా | (కలకత్తా) | 7 |
| క్లాన్‌మెక్‌ఫార్లేన్ | (లండన్, గ్లాస్గో) | 7 |
| యోతియోపియా | (రంగూన్) | 8 |
| ఇంచంగ | (ఆఫ్రికా) | 8 |
| రావన్‌ఫెల్సు | (కలకత్తా) | 10 |
| క్లాన్‌మెక్నీల్ | (లండన్, గ్లాస్గో) | 19 |

## బొంబాయి ధాన్యపు మార్కెటు

బొంబాయి, అక్టోబరు 26:—

గోధుమలు - తెలుపు, పి సి 70% (తయారు) 5-5-9

డిటో తెలుపు ఢిల్లీ - కాన్పూరు (వాయిదా) సెప్టెంబరు

డిటో తెలుపు ఢిల్లీ - కాన్పూరు (వాయిదా) జనవరి 5-2-6

అనిసె - గుండురకము (తయారు) 8-3-6

బొంబాయి ప్రత్తి ముగింపుధరలు

బ్రోచ్ ఏప్రిల్-మే (1938) మొదట రు. 162-8-0 వరకు ఉండెను.

బ్రోచ్ ఏప్రిల్-మే 161-8-0 ముగింపు.

| | |
|---|---|
| ఉమ్రా డిసెంబరు-జనవరి | 141-4-0 |
| మార్చి | 142-8-0 |
| బెంగాల్ డిసెంబరు-జనవరి | 127-0-0 |
| మార్చి | 127-8-0 |
| హాచ్చుగర ఏప్రిల్-మే | 163-2-0 |
| తగ్గుధర | 161-4-0 |

ధాన్యపు మార్కెటునందు తయారుబేరము జరుగలేదు.

## మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 27:—

| | |
|---|---|
| సవరను 1-కి (టోకుధర) | 22-4-6 |
| సవరను 1-కి (చిల్లరధర) | 22-5 0 |
| మింటుబార్ గోల్డు తులము 1-కి(రెడి) | 34-10. 6 |
| ,, (బొంబాయి డిలివరి) | 34-12-3 |
| గోల్డుమోసా తులము 1-కి | 34-4 6 |
| సీమవెండి తులము 100-కి రెడి | 51 8-0 |
| వెండి (మొదటి వాయిదా) బొంబాయి డిలివరి | 50-15-0 |
| వెండి తులము 1-కి | 0-8-9 |

## చెన్నపురి ధరలు

మదరాసు, అక్టోబరు 27:—

మారకము

| | |
|---|---|
| బి. సి. రేటు తంతి | పె 18 1/16 డి |
| బి. సి. రేటు దర్శనము | 18 1/16 డి |
| బ్యాంకు తంతిమారకము | 18 3/32 డి |
| అమ్మకము (లండనుకు) | 18 3/32 డి |
| బ్యాంకు దర్శనము, కొనుగోలు | 18 3/16 డి |
| బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా | పె. 18-1/4 డి |
| ,, 6 నెలల వాయిదా | పె. 18-9/32 డి |

ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము 1030 ఫ్రాంకులకు రు 100 కి

జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 91 మార్కులకు రు 100 కు

అమెరికా డాలర్సు బ్యాంకులు(అమ్మకము దర్శనం రు 269¾ లను 100 డాలరులకు

అమెరికా డాలర్సు బ్యాంకు (కొనుగోలు)దర్శనము రు 264 లను 100 డాలరులకు

సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-0-0 లు 100 డాలరులకు

సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 152 లు 100 డాలరులకు

హాంకాంగ్ (అమ్మకము) 84½

షాంగాయ్ ,, 33

జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 యెన్ 77¾

జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి 65 రు 100 లకు

జావా బ్యాంకు (కొనుగోలు) తంతి జాబితము

ప్యారిస్ లండన్ క్రాస్ 1.47.01 ఫ్రాడికలు పౌను స్టర్లింగులకు

లండన్-న్యూయార్కుకు లండన్ 4.95.11 పౌను స్టర్లింగులకు

వడ్డీరేటు

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు 3%

బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు 1½% ( నుండి

బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు 4% (26-10-1937) నుండి

గవర్నమెంటు పత్రములు

| | |
|---|---|
| 2¾% 1948/52 పత్రములు | 100-3-0 నుండి |
| 3% మదరాసు ఋణము 1941 | 103-10-0 |
| 3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు | రు 101-13-0 నుండి |
| 3½% ఇండియా గవర్నమెంటు తూటాలు కాని తము | రు 98 4-0 నుండి |
| 3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు | రు 106-6-0 నుండి |
| 4% ఋణము 1943 | 108-4-0 నుండి |
| 4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణము ములు | రు 113-10-0 నుండి |
| 4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు | రు 119-2-0 నుండి |
| 5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణ ములు | రు 105-4-0 నుండి |
| 5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణ ములు | రు 108-5-0 నుండి |
| 5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణ ములు | రు 120-6-0 నుండి |
| 5½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు | రు 103-4-0 నుండి |
| 13% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61 | 100-10-0 నుండి |
| 3½% మైసూరు స్టేటు ఋణములు 1951-58 | రు 105-3-0 నుండి |
| 4% మైసూరు స్టేటు 1953-63 ఋణములు | రు 111-14-0 నుండి |
| 5 మైసూరు ఎంస్టానపు 1955 ఋణపత్రములు | రు 123-2-0 నుండి |
| 5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము | రు 103-0-0 నుండి |
| 6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము | రు. 108-0-0 నుండి |
| 6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము | 113-14-0 నుండి |
| 5% కొచ్చిను గవర్నమెంటు 1943-53 ఋణము | 111-0-0 నుండి |
| 3½% తిరువాంకూరు ఋణము 1956-61 | నుండి 102-2-0 |
| 3½% కొచ్చిను గవర్నమెంటు 1956 | 103-2-0 నుండి |
| 3% మద్రాసు గవర్నమెంటు 1952 ఋణము | 99-5-0 |

# ఆర్థిక, వ్యాపారవిషయములు

## లండను స్టాక్ మార్కెట్టు

(యు. ప్రెస్. కేబిల్)

గిల్టు యెడ్జి సెక్యూరిటీలకు గిరాకి కలిగెను

ఫ్రాంకు నీరసముగా నుండెను

లండన్, అక్టోబరు 26:—

లండను స్టాకుమారకమునందు నిన్నను పెరుగుదలలో నున్న వాల్‌స్ట్రీటు వాటాలు ఈ నాడు యింకను పెరుగుదలలో నుండెను. వ్యాపారము మాత్రము కొలది మాత్రమే జరిగెను. గిల్టుయెడ్జి సెక్యూరిటీలకు కొంచెము గిరాకి కలిగెను. చైనా పత్రములు కొంచెము కోలు కొనెను.

ముడివస్తువులలో గోధుమలు పెరుగుదలలో నుండెను.

విదేశ నాణెములకు మారకము నందు ఫ్రాంకు నీరసముగా నుండెను. ఫ్రాన్సు నందు కార్మికుల బెదరింపు తీవ్రముగ నుండుట చేతను, అంతర్జాతీయ పరిస్థితులు కుదుటపడక పోవుట చేతను ఫ్రాంకు మూల్యము నీరసముగా నుండెను. వాల్‌స్ట్రీటు ధరలు నిలుకడగా లేవు. 3½% ఇండియను స్టెర్లింగు ఋణము పౌను 92½ లు వరకు ఉండెను. అనగా కడపటి ధర కంటె 5 షిల్లింగులు వరకు యెక్కువగ నుండెను.

## బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, అక్టోబరు 26:—

| | |
|---|---|
| వెండి 100 తులములకు తయారు | 50-13-0 |
| మొదటి వాయిదా (డ్యూటీతో) | 50-13-0 |
| రెండవ వాయిదా ,, | 50-15-0 |
| టంకాల బంగారు తయారు తు 1-కి | 84-12-3 |
| మొదటి వాయిదా (డ్యూటీతో) | 84-12-6 |
| రెండవ వాయిదా | 84-12-9 |
| సవరము ఒకటికి | 22-3-9 |

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ ½%

(రూటరు) లండను, అక్టోబరు 26:—

| | కడపటి ధర | నేటిధర |
|---|---|---|
| వెండిహాజరు | 19-15/16 | 19-15/16 |
| వాయిదా | 19-7/8 | 19-7/8 |
| కొన్సుబార్ బంగారు పౌ. | 7-0-7½ | 7-0-7 |

## వేరుసెనగలు

చెన్నపురి, అక్టోబరు 27:—

| | | |
|---|---|---|
| కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి | 28-8-0 | 29-0-0 |
| వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్ ప్రొద్దుటూరు | రెడి | 61 8-0 |
| ఎక్సుపెల్లర్ రెడి 30 దినముల వాయిద | | |
| నవంబరు | రు. 60, | |
| డిసంబరు | 59, | |
| జనవరి | రు. | |
| బెంజిలీ ఆయిల్ (వరంగల్) టిన్ | 6-1-0 | |
| వెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది చెల | | |
| కోకోనట్ | 76-12-0 | |

నువ్వులనూనె (39½ పౌనులు తూకము గల డబ్బా) వరంగల్ రకము స్టాకులేదు

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 76-0-0

(రూటరు) లండన్, అక్టోబరు 26:—

| కోరమాండల్ తీరపు | కడపటి | నేటిధర |
|---|---|---|
| వేరుసెనగ టన్ను 1-కి | | |
| ,, | 12-18-9 నవంబరు | 12-15-0 |
| | విక్రేతలు | విక్రేతలు |
| ,, | 12-15-0 డిసంబరు | 12-11-3 |
| | విక్రేతలు | విక్రేతలు |

## చక్కెర ధరలు

చెన్నపురి, అక్టోబరు 27:—

| | | |
|---|---|---|
| చెక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1 కి) | | |
| స్వదేశీ కృష్టల్ పంచదార | 20-12-0 | 21-8-0 |
| జావా రెడి | | 26-0-9 |
| ప్యారిస్ "యస్" షుగర్ బస్తా | | 20-12.0 |
| పంబారాం ఇండియన్ షుగర్ | | 21-8-0 |

(రూటరు) లండను, అక్టోబరు 25:—

| | కడపటి ధర | నేటిధర |
|---|---|---|
| హండ్రెడ్ వెయిట్ పౌ | | |
| జావా చక్కెర, పంచి | | |
| తెలుపు డచ్ స్టాండర్డు నె 25 రు కలకత్తా చేర్పుదల. | + | + Net Quoted |
| అగస్టు-సెప్టెం | ‡ | ‡ |
| బొంబాయి చేర్పుదల అగస్టు-సెప్టె | ‡ | ‡ |
| కరాచీ చేర్పుదల అగస్టు-సెప్టెం | ‡ | ‡ |

‡ జాబితము

మార్కెటు నిలుకడగా నుండెను.

## విదేశ దరలు

(రూటర్ ప్రత్యేక సర్వీస్)

### లండను స్టాకుమారకము

లండను, అక్టోబరు 26:—

| | కడపటి ధర | నేటిధర |
|---|---|---|
| జాపాయపత్రములు 3½% | పౌ 73/- | 73/- |
| కాన్‌సోల్సు 2½% | పౌ 74 1/8 | 74 3/8 |
| కన్వర్షలోను 3½% 1961 | 100 3/8 | 100-1/2 |
| యుద్ధపత్రములు 3½ 1952 | పౌ 101 5/8 | 100 5/8 |
| ఫండింగులోన్ 4% 1960/90 | 110 3/8 | 110-1/2 |
| విక్టరీ బాండ్లు 4% | పౌ 109 3/8 | 109 1/2 |
| చార్టర్డు బ్యాంకు ఐ. ఎ. అండ్ సి. | 13/- | 13/- |
| ఈస్టరన్ బ్యాంకు | పౌ 6-5/8 | 6-5/8 |
| హాంగ్‌కాంగ్ షాంగాయ్ బ్యాంకు | పౌ 96/- | 96/- |
| నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా | పౌ 41 5/8 | 42/- |

‡ Ex diidend

### లండను మారకము

లండను, అక్టోబరు 26:—

| తంతిమీద | కడపటిధర | నేటిధర |
|---|---|---|
| లండను - న్యూయార్కు | 4.95.10 | 4.95.12 |
| లండను-పారిసుకు | 147.01 | 148.50 |
| ,, బెర్లినుకు | 12.32¾ | 12.32¾ |
| ,, మాడ్రిడ్ | 79.00 | 79.00 |
| ,, మాంట్రియల్ | 4.95/- | 4.95-1/16 |
| ,, ఆమ్స్టర్‌డమ్ | 8.95-15/32 | 8.95-9/16 |
| ,, బ్రుస్సెల్సుకు | 29.35¼ | 29.35¼ |
| ,, మిలాన్ | 94.12 | 94.10 |
| ,, జరకాకు | 21.47-3/4 | 21.48-5/16 |
| ,, బొంబాయికు | 1/6-1/8 | 1/6-1/8 |
| ,, పాంగాయి (కొ) | ⅛-1/8 | ⅛-1/16 |
| ,, పాంగాయికు (అ) | ⅛-3/8 | 1/2-3/8 |

### ఇండియా దూది

లివర్‌పూల్, అక్టోబరు 26:—

| | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|
| బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం) | 3.82 | 3.82 |
| ,, అతిశ్రేష్ఠము ,, | 3 97 | 3.97 |
| ,, మేలురకము ,, | 4 12 | 4.12 |
| ఉమ్రా శ్రేష్ఠము(సిం, 1 మం రకి) | 3.97 | 3.97 |
| ,, అతిశ్రేష్ఠము | 4.12 | 4.12 |
| ,, మేలురకము | 4.27 | 4.27 |
| బెంగాలు శ్రేష్ఠము | 3.38 | 3.38 |
| ,, అతిశ్రేష్ఠము | 3.48 | 3.48 |
| ,, మేలురకము | 3.63 | 3.63 |
| సింధు అతిశ్రేష్ఠము | | |
| ,, అతిమేలు | | |

### లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, అక్టోబరు 26:—

| | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|
| అక్టోబరు ,, | 4.55 | 4.60 |
| నవంబరు ,, | 4.58 | 4.64 |
| డిసంబరు ,, | 4.62 | 4.67 |
| జనవరి 1937 | 4.63 | 4.68 |
| ఫిబ్రవరి ,, | 4.65 | 4.70 |
| మార్చి ,, | 4.68 | 4.73 |
| ఏప్రిలు ,, | 4.70 | 4.75 |
| మే ,, | 4.71 | 4.76 |
| జూన్ ,, | 4.73 | 4.77 |
| జూలై 1937 | 4.75 | 4.79 |
| అగస్టు ,, | 4.76 | 4.80 |
| సెప్టెంబరు ,, | 4.77 | 4.82 |
| అక్టోబరు ,, | 4.79 | 4.84 |
| డిసంబరు ,, | 4.82 | 4.87 |
| జనవరి ,, | 4.85 | 4.89 |
| మార్చి ,, | 4.87 | 4.91 |
| మధ్యరకము హాజరు | 4.75 | 4.77 |

ముగింపుసమయమున ధర నిలుకడగా నుండెను.

### ఈజిప్టు దూది

లివర్‌పూల్, అక్టోబరు 26:—

| | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|
| గాకెల్లారిడిస్ ఎఫ్. జి. ఎఫ్. హాజరు | 8.21 | 8.29 |

ఎగుమతిదేశం సరకు

| | | |
|---|---|---|
| అక్టోబరు ,, | 5.88 | 5.93 |
| నవంబరు ,, | 5.78 | 5.83 |
| జనవరి ,, | 5.76 | 5.79 |
| మార్చి ,, | 5.79 | 5.82 |
| మే ,, | 5 83 | 5.85 |
| జూలై ,, | 5 87 | 5.90 |
| సెప్టెంబరు ,, | 5.87 | 5.90 |
| ఇతరవివరములు | 6.23 | 6.26 |

మార్కెటు నిలుకడగా నుండెను.

### న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 26:—

| | కడపటిధర | నేటిధర |
|---|---|---|
| డిసంబరు | 8.14 | 8.13 |
| జనవరి | 8.09 | 8.12 |
| మార్చి | 8.09 | 8.09 |
| మధ్యరకము హాజరు | 8.34 | 8.33 |

### అవిసెనూనె

లండన్, అక్టోబరు 26:—

| | కడపటిధర | నేటిధర |
|---|---|---|
| బొట్టుతీసినది లండన్-హండ్రెడ్ వైటు | | |
| ,, 29/- | నవంబరు | 29/3 |

## బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, అక్టోబరు 26:—

స్టాకుమారకమున ధరలు మొదట నిలుకడగా నుండెను. గిల్టుయెడ్జి సెక్యూరిటీలు పెరుగుదలలో నుండెను.

మారకము

| | |
|---|---|
| తంతిద్వారా (తయారు) | పి 1-6-3/32 |
| | పి 1-6-7/64 |
| డిమాండు బ్యాంకి బిల్లు | పి 1-6-3/32 |
| నూదునెలల దర్శనము (అప్పు) | పి 1-6-7/64 |
| | పి 1-6-7/32 |
| న్యూయార్కు టి. టి. | 268¼ |

గవర్నమెంటు సెక్యూరిటీలు

| | | |
|---|---|---|
| 3% ఋణము | 1941 | 103-9-0 |
| 3% ,, | 1951/54 | 101-14-0 |
| 3½ ,, | | 98-6-6 |
| 3½% ఋణము | 1947/50 | 106-7-0 |
| 4% ,, | 1948 | 108-3-0 |
| 4% ,, | 1960/70 | 113-11-0 |
| 4½% ,, | 1955/60 | 119-0-0 |
| 5% ,, | 1939/43 | 105-5-0 |
| 5% ,, | 1940/43 | 108-7-0 |
| 5½% ,, | 1939/- | 108-6-0 |
| 5% ,, | 1945/55 | 120-6-0 |
| 2¾% ,, | 1948/52 | 100-4-0 |
| 6½% బొంబాయి అభివృద్ధి ఋణము | 1935 | |

ఎలక్ట్రిక్సు అంతరర్ కింగ్సు అజ్మీర్

బొంబాయి సుబర్బన్

మిల్లుల వాటాలు

| | |
|---|---|
| అహమ్మదాబాదు అడ్వాన్సు | 390-0-0 |
| బొంబాయి కలంకారి | 1030-0-0 |
| సెంట్రల్ ఇండియా | 300-0-0 |
| సెంచరీ | 258-12-0 |
| కొలబా | 250-0-0 |
| గోకాక్ | 221-4-0 |
| ఇండియన్ బ్లీచింగ్ | 152-8-0 |
| కోహినూర్ | 358-12-0 |
| ఫోనిక్స్ | 340-0-0 |
| పోలాపూరు | 2350-0-0 |
| సింప్లక్సు | 104-6-0 |
| స్వదేశీ | 293-12-0 |
| విష్ణు | 1480-0-0 |

మిశ్రమములు

| | |
|---|---|
| ఆల్‌కాక్ | 325-0-0 |
| బెలాపూర్ షుగర్ | 185-10-0 |
| బొంబాయి, బర్మా పాతది | 742-8-0 |
| బొంబాయి క్రొత్తది | 250-0-0 |
| బొంబాయి స్టీం | 222-8-0 |
| బొంబాయి టెలిఫోన్ | 101-0-0 |
| బొంబాయి ట్రామ్ | 130-10-0 |
| బ్రిటిష్ బర్మా పెట్రోల్ | 5-3-0 |
| సింధియా స్టీంనావిగేషన్ కంపెని | 27-4-0 |
| వీవ్‌రాజ్ | 71 8-0 |
| న్యూ ఇండియా | 42-8-0 |
| ఆంధ్రవల్లి | 1585-0-0 |
| తాతా స్టీల్ మిల్సు (డిఫర్డు) | 1475-0-0 |
| తాతా (ఆర్డినరి) | 836-0-0 |
| తాతా కన్‌స్ట్రక్షన్ | 91-8-0 |
| తాతా హైడ్రో | 158-2-0 |
| తాతా పవర్ | 1450-0-0 |
| ఇండియన్ బరన్ అండ్ స్టీల్ | 47-1-0 |
| బర్మా కార్పొరేషన్ | 10-1-0 |
| ఇండియన్ కాపర్ | 2-15 6 |

సిమెంటు

| | |
|---|---|
| అసోసియేటెడ్ సిమెంటు కంపెని | 152-8-0 |
| తాతాస్టీల్ 6% 1 వ ఋణము | 202-4.0 |
| 7½% 2 వ ఋణము | 166-12-0 |

బ్యాంకు

| | |
|---|---|
| సెంట్రల్ | 80-6-0 |
| ఇంపీరియల్ చెల్లించినది | 1558-12-0 |
| ,, విడిగా చెల్లించినది | 386-4 0 |
| రిజర్వు బ్యాంకు | 125-0-0 |

| | చెల్లించినది-విక్రేతలు | విక్రేతలు |
|---|---|---|
| ,, | 28/10½ జనవరి-ఏప్రిల్ | 29/- |
| | చెల్లించినవి | చెల్లించినవి-విలువ |

మార్కెటు నిలుకడగ నున్నది.

### లండను ధాన్యాదులు

(రూటరు) లండను, అక్టోబరు 26:—

| | కడపటి | నేటిధర |
|---|---|---|
| రెడ్ సీడ్, విటోరియా | | |
| టన్ను పౌ | 14-7-6 అక్టోబరు-నవం | 14-7.6 |
| | విక్రేతలు | విక్రేతలు |
| ఆముదపుగింజలు బొంబాయి టన్ను | | |
| | 14-10-0 అక్టో-నవంబరు | 14-10-0 |
| | విక్రేతలు | విక్రేతలు |
| బొంబాయి ప్రత్తిగింజలు లేరంలేదు. | | |
| ఈజిప్టు పల్లని | 6 0-0 అక్టోబరు | 6-0-0 |
| | విక్రేతలు | విక్రేతలు |
| ,, పాకిస్థానీకి | | |



# రైళ్లరాకపోకలు

### మద్రాసు సెంట్రలుస్టేషను

| బండ్లపేరు | బయలుదేరువేళ | | వచ్చువేళ | |
|---|---|---|---|---|
| కలకత్తా మెయిలు | రా. | 8 30 | ఉ. | 8 10 |
| పూరీ పాసింజరు | రా. | 8 40 | ఉ. | 10 35 |
| కాపలి పాసింజరు | మ. | 12 40 | మ. | 2 35 |
| బొంబాయిమెయిలు | రా. | 9 0 | ఉ. | 5 55 |
| బొంబాయి ఎక్స్‌ప్రెస్ | ఉ. | 8 40 | సా. | 5 0 |
| కాయచూరు పాసింజరు | ఉ. | 9 30 | సా. | 3 4 |
| రేణిగుంట పాసింజరు | * | — | ఉ. | 9 40 |
| రేణిగుంట పాసింజరు | | — | రా. | 9 10 |
| బెంగళూరు మెయిలు | రా. | 9 30 | ఉ. | 6 10 |
| బెంగళూరు ఎక్స్‌ప్రెస్ | మ. | 1 0 | మ. | 2 10 |
| బెంగళూరు పాసింజరు | ఉ. | 6 30 | రా. | 7 0 |
| బెంగళూరు పాసింజరు | రా. | 9 40 | ఉ. | 5 30 |
| కోలార్పేట పాసింజరు | మ. | 1 5 | మ. | 1 10 |
| కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ | రా. | 7 25 | ఉ. | 8 20 |
| మలబార్ ఎక్స్‌ప్రెస్ | రా. | 8 20 | ఉ. | 7 25 |
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. | 9 15 | ఉ. | 6 25 |
| గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్ | ఉ. | 7 45 | సా. | 5 20 |
| ఆర్కోణం పాసింజరు | సా. | 5 30 | — | † |
| ఆర్కోణం పాసింజరు | సా. | 6 30 | — | |

* కాట్పాడినుండి నేరుగా వచ్చేదు కొన్ని పెట్టెలు, ఆర్కోణమునుండి యీ బండితో కలుపబడును.

† కాట్పాడికి పోవలసిన కొన్ని పెట్టెలు యీ బండికి కలుపబడును.

### యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

| | | | | |
|---|---|---|---|---|
| ఇండోసిలోను ఎక్స్‌ప్రెస్ | రా. | 9 0 | ఉ. | 6 35 |
| ధనుష్కోటి ఫాసెంజరు | ఉ. | 11 35 | మ. | 2 45 |
| తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్ | రా. | 8 5 | ఉ. | 7 15 |
| కొయంబుత్తూరు పాసింజరు | ఉ. | 7 25 | రా. | 7 5 |
| తిరువేంద్రం ఫాసెంజరు | రా. | 9 30 | ఉ. | 6 5 |
| కడలూరు పాసింజరు | సా. | 3 35 | ఉ. | 11 5 |
| తిరుచినాపల్లి పోర్సులు | రా. | 10 20 | ఉ. | 5 15 |

▲ కాస్టులైను.

## మద్రాసు మార్కెటు రిపోర్టు

(27-10-1937)

### స్వదేశీ మిల్లునూలు ధరలు

| | రు. | అ. | పై |
|---|---|---|---|
| 80 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) మధుర మిల్లులు | రు. | 6-15-0 | |
| 60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు | | 5-7-6 | |
| 50 నెం॥ నూలు (5 పౌనులకట్ట మధుర మిల్సు) | | 4-13-0 | |
| 40 ,, (5 పౌనులకట్ట) కోయం బత్తూరు మిల్సు | | 3-5-0 | |
| 32 నెం॥ ఇండియన్ నూలు (5 పౌనులకట్ట) మధురమిల్సు | | స్టాకులేదు | |
| 30 నెం నూలు (5 పౌనులకట్ట) ,, మధుర మిల్సు | | 3-0-0 | |
| 20½ నెం నూలు (9¾ పౌనులకట్ట) మధురమిల్సు | | స్టాకులేదు | |
| 20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్సు | | 4-12-0 | |
| ,, గోకాక్ మిల్సు | | 4-10-0 | |

### ఇత్తడి రాగిరేకుల ధరలు

| | |
|---|---|
| ఎల్లో మెటల్ షీట్స్ "డిటర్మాన్" | 180-0-0 |
| ఎ. సి. సి. | 178-0-0 |
| రాగిరేకులు(బారువ) 1-కి రు | 210-0-0 |

లోహములు:—పౌనులధర నిలుకడతో నున్నను స్థానికమార్కెట్టు సరపమై యున్నది. మద్రాసులో యీచౌకవైఖరికలుగుటకు కారణ మేమనగా బొంబాయినుండి తక్కువధరతో బంగారము దిగుమతియగునని నిరీక్షింపబడుచున్నది.

### సిమెంటు ధరలు

| | |
|---|---|
| గిల్లంహాం ("చెయ్యి"బ్రాండు) పీపా 1-కి | 9-2-0 |
| ,, 94 పౌను బస్తా 1-కి | 2-4-0 2-6-0 |
| చార్ మినార్ బ్రాండ్ పాహామాద్ సిమెంటు 112 పౌను బస్తా 1-కి రు | 2-2-0 |
| "నీలగిరి" బ్రాండ్ కోయంబత్తూరు సిమెంటు మూట 112 పౌనులు | 2-2-8 |

### పదునుచేసిన తొల్లి ధరలు

| | |
|---|---|
| ఆవుతోలు (8-8-½) అవ్ కంట్రీ | రు 0-9-0 టు 0-9-9 |
| పదునుచేసిన ఆవుతోలు అవ్ కంట్రీ | |

## బొంబాయి మార్కెటు

బొంబాయి, అక్టోబరు 26:—

లివర్‌పూల్ గోధుమల ధర మొదట పెరుగుదలలో నుండెను. డిసెంబరు ధర 104½ వరకున్ను, మార్చి ధర 99-5/8 వరకున్ను ఉండెను. కొన్డోబాలో కొంతవరకు నష్టము కలిగినట్లు దెలియవచ్చుటచే యిచ్చట ధర కొంచెము పెరుగుదలలో నుండెను.

లండన్ మారకమునందు స్టెర్లింగు-డాలరు మొదట 4.95.04 వరకు ఉండెను.

ఫ్రాంకు మారకపు రేటు 147.10 వరకు ఉండెను. పోను పోను 147.60 వరకు నీరసించెను.

వెండిధర మొదట నిలుకడగా నుండెను. ధర 50/12, 50/13, 50/15 వరకు ఉండెను. విదేశములనుండి గిరాకి కలుగకపోవుటచే యిచ్చట అంతగా ధరకు గిరాకి కలుగలేదు. లండన్ వెండిధరకు కూడ అంతగా చలనము కలుగలేదు. ధర ముగింపుసమయమున 50/12, 50/12, 50/15 లు వరకు ఉండెను.

బంగారు ధర మొదట నిలుకడగా నుండెను. ధర మొదట 34-12, 34-12-3, 34-12-3 లు వరకు ఉండెను. గిరాకి అంతగా లేకపోవుటచే ధర అంతగా పెరుగలేదు. లండను బంగారము 7-0-7 వరకు ఉండెను. ముగింపు సమయమున 34-12-3, 34-12-6, 34-12-6 లు వరకు ఉండెను.

గోధుమలధర మొదట నిలుకడగా నుండెను. ధర మొదట 5-5-3, 5-2-9 లు వరకు ఉండెను. పోను పోను ధర కొంచెము తగ్గుదలలో నుండెను. ముగింపు సమయమున ధర 5-6-3, 5-3-3 లు వరకు ఉండెను.

అవిసెగింజల ధర మొదట నిలుకడగా నుండెను. ధర మొదట 8-8-9 లు వరకు ఉండెను. పోను పోను ధరలు కొంచెము కోలుకొనెను. ముగింపుసమయమున ధర 8.4.6 లు వరకు ఉన్నది.

స్థానిక మార్కెటులో ప్రత్తినర మొదట 162-10-0 లు వరకు ఉండెను. పోను పోను ధర రు 162-4-0 లు వరకు తగ్గినది. ముగింపు సమయమున ధర రు 162-4-0 లు వరకు ఉన్నది.

న్యూయార్కు ప్రత్తి డిసెంబరుధర మొదట 8.19 వరకు ఉండెను. అనగా కడపటి ధర కంటె 5 పాయింట్లు వరకు హెచ్చుగ నుండెను. పోను పోను 8.24 లు వరకు పెరిగెను.

లండను స్టాకుమారకమునందు వ్యాపారము మితముగ జరిగెను. గిల్టు యెడ్జి సెక్యూరిటీలకు కొంచెము గిరాకి కలిగెను. 3½% పత్రములు పోను 92-½ వరకు ఉండెను. అనగా కడపటి దర కంటె 5 షిల్లింగులు వరకు పెరుగుదలలో నుండెను.

లండన్ మారకపు రేట్లు:—

| | |
|---|---|
| లండను-న్యూయార్కు ముగింపు | 495.12 |
| లండను-ప్యారిస్ ముగింపు | 148.50 |

## శ్రీ కృష్ణా రాజేంద్రమిలు నూలుధరలు

మదరాసు, అక్టోబరు 27:—

| | | | |
|---|---|---|---|
| నం 12½ | రు 10 రతులు | పె 1 కి రు. | 4.1-0 |
| 20 | 10 రతులు | ,, | 4-12-0 |
| 30 | 10 రతులు | ,, | 5-12-0 |
| 40 | 10 రతులు | ,, | 6-12-0 |
| (7-7½) | ,, | రు 0-10-0 టు | 0-10-3 |
| ,, (5½-5¾) | ,, | 0-11-0 టు | 0-11-6 |
| ,, (8-8½) | రు 0-9-9 | | 0-10-3 |
| కడుగుచేసిన (5½-5¾) | | రు 0-12-0 టు | 0-12-6 |
| బెజవాడ (7½) | | రు 0-10-0 టు | 0-11-0 |
| గేదతోలు (10 పా 12) | | రు 0-7-3 టు | 0-7-6 |
| (రకం) | | టు 0-11-0 తేలిక | 0-11-3 |
| గేదదూడతోలు | | రు 0-11-0 టు | 0 11-0 |
| ఆవుదూడతోలు | | రు 1-3-0 టు | 1-2-6 |

పదునుచేసిన మేకచర్మములు

| | | |
|---|---|---|
| 5½/6 ప్రైమాస్ | రు 2-2-0నుండి | రు2-3-0 |
| ప్రైమ్స్ మేలురకము | రు 2-1-0లునుండి | రు 2-2-0 |
| 7/8 ప్రైమ్స్ | రు 2-0-0లనుండి | రు2-1-0 |
| 7/8 ప్రైమ్సుమేలు | రు 1-15-0 లు నుండి | రు 1-15-6 |
| 9/10 ప్రైమ్స్ | రు 1-15-0లనుండి | రు 2-0-0 |
| రిజక్సున్సు | రు 1-3-0లనుండి | 1-5-0లవరకు |

పదునుచేసిన గొర్రెచర్మములు

మార్కెటు ధరలు నీరసముగా నుండెను.

| | | |
|---|---|---|
| సూపర్ ప్రైమ్స్ | రు 2-9-0 నుండి | 2-10-0 |
| ప్రైమ్ మేలురకము | రు 0-0-0 లు నుండి | రు 0-0-0 |
| డిండిగల్ మీడియం | రు 0-0-0 లు నుండి | రు 0-0-0 |
| రిజక్సున్సు | రు 1-0-0 లు నుండి | రు 0-0-0 |
| | | 0-0-0 |

## కలకత్తా షేర్ మార్కెటు

కలకత్తా, అక్టోబరు 26:—

నారమరల వాటాలు నిలుకడగా నుండెను. మంచి వ్యాపారము జరిగెను. బొగ్గుగనుల వాటాలు కొంచెము కోలుకొనెను. తేయాకు వాటాలు నిలుకడగా నుండెను. మిశ్రమములలో ఇండియను బిరన్సు, బర్మా కార్పొరేషను వాటాలకు మంచిగిరాకి కలిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడగా నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

| | |
|---|---|
| 3½% గవర్నమెంటు పత్రములు | 98-15-0 |
| 3½% 1947/50 ఋణము | 106-10-0 |
| 5% 1945/55 ఋణము | 120-8-0 |
| 3% 1952 పంజాబు ఋణము | 95-5-0 |

బ్యాంకివాటాలు

| | |
|---|---|
| రిజర్వుబ్యాంకు | 124-0-0 |
| ఇంపీరియల్ (కాంటీ) | 377-0-0 |
| సెంట్రల్ | 30-8-0 |

దూదివాటాలు

| | |
|---|---|
| కేసోరాం | 7-4-0 |
| న్యూ విక్టోరియా (అర్డినరి) | 1 9-0 |
| బెంగాల్ నాగపూర్ (అ) | 16-4-0 |

బొగ్గుగనులవాటాలు

| | |
|---|---|
| ఆర్దిహి | 4-8-0 |
| అమ్జోర్గ మేపెడ్ | 29 2 0 |
| భల్గోరా | 6-9-0 |
| బురాడీమో | 5-4-0 |
| బురాకూర్తు | 18-8-0 |
| ఈస్టు ఇండియా | 29-4-0 |
| ఈక్విటబుల్ | 43-0-0 |
| ఘూనిక్ అండ్ సుప్లియా | 5 9-0 |
| హరిలదిహి | 20-8-0 |
| కటాస్ జారియా | 27-4-0 |
| మంటల్ పూర్ | 11-8-0 |
| న్యూ ఫిర్యూం | 24-4-0 |
| సాల్దుదముద | 8-0-0 |
| పారకీ | 2-5-0 |
| స్టాండర్డు | 36-4-0 |
| యూనియన్ | 25 2-0 |
| వెస్టు జమూరియా | 32-5-0 |

నారమరలవాటాలు

| | | |
|---|---|---|
| అంగర్‌పార | (అ) | 22-8-0 |
| హుకుంచంద్ | | 9-7-0 |
| ,, | (ప్రిఫర్డు) | 107-0-0 |
| లాన్సుడౌన్ | | 164-0-0 |
| లారెన్సు | | 370-0-0 |

మిశ్రమములు

| | |
|---|---|
| బర్మా కార్పొరేషను | 10-6-0 |
| కలకాలిజేటెడ్ టిన్ | 7-18-0 |
| ఇండియన్ కాపర్ | 3-0-0 |
| రోడేషియల్ కాపర్ | 2-10-0 |
| డాల్మియా సిమెంటు (ప్రిఫర్డు) | 100-8-0 |
| బెంగాల్ పెలిఫోన్ (అ) | 21-0-0 |
| బరన్ అండ్ కంపెనీ (అ) | 310-0-0 |
| హుకుంచందు ఎలెక్ట్రిక్ అండు స్టీల్ | 13-2 0 |
| ,, ,, (డిఫర్డు) | 8-9-0 |
| ఇండియన్ ఇనుము ఉక్కు | 47-0-0 |
| ఇండియన్ మాలియబుల్ కాస్టింగు (డి) | 8-0-0 |
| స్టీల్ కార్పొరేషను (అ) | 8-2 0 |
| ,, ,, (ప్రి) | 86-8-0 |
| బి. ఐ. కార్పొరేషను (అ) | 4-6-0 |
| డన్‌లప్ రబ్బర్ (అ) | 18-8-0 |
| ఇండియను ఉడ్ ప్రాడక్ట్సు | 28-0-0 |
| బ్రిటిషు బర్మా పెట్రోలు (అ) | 5-4-0 |
| బ్రిటిషు సింహళము కార్పొరేషను | 6-11-0 |
| ఇండియా జనరల్ నావిగేషన్ (అ) | 121-0-0 |
| రావల్పిండి విద్యుచ్ఛక్తి | 25-11-0 |
| ఇండియా గాల్వనైజింగు | 20-8-0 |
| బరాకీ కోక్ | 20 0-0 |
| బ్రిటానియా బిస్కట్సు | 7-0-0 |
| డన్‌లప్ రబ్బర్స్ (2-వ ప్రిఫరెన్సు) | 102-0-0 |
| స్పెన్సర్స్ హోటల్ | 3-6-0 |
| బెంగాల్ పేపరు (అ) | 105-8-0 |
| హనుమయూన్ ప్రాపర్టీ (అ) | 12-12-0 |
| కెంపాస్ | 2.30 పెంట్లు |
| టపా | 2.10 పెంట్లు |
| కలకత్తా లాండింగు షిప్పింగు | 21-4-0 |
| ఇండియన్ జనరల్ నావిగేషన్ (ప్రి) | 141-0-0 |

పంచదార వాటాలు

| | |
|---|---|
| బులాండ్ | 11-8-0 |
| కారూ కంపెనీ | 16-0-0 |
| డయర్ మోకిన్ ప్రీవరీ | 40-12-0 |
| సమస్తిపూరు | 6-14-0 |

బొబ్బిలి, సిరిపురము, కింతలి, వగైరా యెస్టేట్ల జమీందారీ
గ్రామోద్యోగీయుల సభ

మంజిన గ్రామములో 31-10-37 వ తేది ఉదయము 9 గంటలకు శ్రీయుత పసుమర్తి వీరభద్రస్వామి, బి. యె., యమ్. యల్. సి. చెర్మెన్ విజయనగరము మ్యునిసిపల్ కవున్సిల్ వారి ఆధిపత్యమున చిరకాలము నుండి గ్రామోద్యోగీయుల పన్ను వారసత్వపు హక్కులను రద్దు చేయుటకు గాని లేక వారికి యిచ్చుట గురించి గాని అభిప్రాయములు ప్రభుత్వమువారు కోరినారు గనుక పదవ అంశము చర్చించుటకు సభ జరుపబడును గనుక గ్రామోద్యోగీయులు గ్రామ వొర్కర్లు సహా తప్పక దయ చేయ కోరుచున్నాను.

కె. వి. భాస్కరరావు,
కార్యదర్శి.

## అండమాను ఖైదీల విడుదల

బెంగాలుప్రభుత్వ మిరువురిని విడుదలచేయుట

కలకత్తా, అక్టోబరు 26:—

చిటగాంగు ఆయుధశాల దోపిడికేసులో యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధింపబడిన ఖైదీరు చంద్రసేన్ రణధీర దేశస్థగార్ల మిగత శిక్షాకాలమును రద్దుచేసి, బెంగాలుప్రభుత్వము విడుదల చేసెను.

ఇండియన్ పీనల్‌కోడు రైల్వేచట్టము పేలిగ్రాఫ్, చట్టము, ఆయుధములచట్టము, ప్రేలుడు వస్తువులచట్టము, ప్రకారము అనేక నేరములు వీరిపై మోపబడియుండెను.

ఇటీవలనే వారిని అండమానునుండి ఇండియాకు కొనివచ్చి ఆలిపూర్ జైలులో నుంచిరి. వారి తల్లితండ్రు లర్జీలద్వారా మొరబెట్టుకొనగా వారిని విడుదలచేసినారు. (అ. ప్రె.)

## గుంటూరుజిల్లాలో గౌ॥ యామూబ్ హుస్సేన్ గారి పర్యటనము

విజ్ఞప్తులను గావించుకొనువారికి సూచన

తెనాలినుండి కల్లూరి చంద్రమౌళిగారిటుల వ్రాయుచున్నారు:—

గౌ॥ పబ్లిక్ వర్క్సుమంత్రిగారు నవంబరు 1, 2 తేదీలలో మనమండలమున ముఖ్యముగ డెల్టా ప్రాంతములలో రైతులకు నీటిసాగు, మరుగు పసుపులు, పసుపు, చెరకు మున్నగు తోటపైరుల ఆయకట్టులు, తూములమార్పులు, కాల్వలమరమ్మత్తులు మున్నగు విషయములకు సంబంధించిన విషయములను స్వయముగ చూచి తెలిసికొని వానిని సక్రమపద్ధతులలో నుంచి, రైతుయిబ్బందులను సాధ్యమైనంతవరకు తొలగించుటకు రానున్నారు. రైతుసోదరు లెల్ల రీవిషయమున కడుశ్రద్ధను తీసికొని తమకుగల యిబ్బందులను లిఖితపూర్వకముగ తయారుజేసి వారి తొసగుటయేగాక తమకు పి. డబ్ల్యు. డిపార్టుమెంటులోగల కష్టములను, చిక్కులను స్పష్టముగ వివరింప బ్రార్థన. తగినంత ఆందోళన లేనిది మనపనులు నెరవేరజాలవుగాన, రైతుసోదరు లీఅవకాశమును పురస్కరించుకొని అప్పికట్ల, నిడుబ్రోలు, వినయాశ్రమము, రేపల్లె, మాచిపూడి, నందివెలుగు, దుగ్గిరాల, పెదపాలెము మున్నగు ప్రాంతముల కేతెంచి, వారిని కలసికొనవచ్చును. మరియు మంత్రిగారు, వారికార్యదర్శి యగు కారంతుగారు, అప్పికట్లప్రాంతముల ముదుగుయిబ్బందులను, చెరుకుపల్లిప్రాంతముల పంటకాల్వల యిబ్బందులను, భట్టిప్రోలు, పల్లికోన, చినపులివర్రు, పెనుమర్రు మురుగుయిబ్బందులను, మాచిపూడిప్రాంతములు పంటకాల్వలు తూముల యిబ్బందులను, పెదపాలెము మురుగుయిబ్బందులను, నందివెలుగుప్రాంతముల, నెల్లటూరు, తూర్పుపాలెం, ఓలేరు, పెదపులివర్రు పసుపుఆయకట్టు యిబ్బందులను స్వయముగచూచెదరు. రేపల్లె గుంటూరు, తెనాలి పట్టణములలో సభలలో నుపన్యసించెదరు. పెదపాలెములో ఆర్యబాల సమాజభవనమునపై జాతీయ జెండాను మంత్రిగారు ఎగురవేసెదరు. పూర్తివివరములతో కార్యక్రమము ప్రకటింపబడును.

శ్రీ మంత్రిగారికి తమకు గల యిబ్బందులను తెలుపుకొనుపేటిషనులు యీ నెల 29 తేదీ సాయంత్రములోగా తెనాలి కాంగ్రెసు ఆఫీసువద్ద నాపరంగా యివ్వవలెను.

మీ బిడ్డ
లివర్ అండ్ స్ప్లీన్
వ్యాధిచే బాధపడుచున్న యెడల వెంటనే
బాలసంజీవిని
యీయండి.
ఇతర మందు లన్నింటికన్న యిది ప్రశస్తమని అప్పుడు మీకే తెలియగలదు.
ఈ మందు విజయనగరాస్థాన వైద్యులు ప్రసిద్ధ పిల్లా కుటుంబమువారిచే కనిపెట్టబడి 80 ఏండ్లుగా వాడుకయందున్నది.
నేడీమందు ఒకే ఒక స్థలములో దొరకును.
డాక్టర్ పిల్లా పి. పాత్రుడు అండ్ బ్రదర్సు
98-99, బ్రాడీస్‌రోడ్, మైలాపూర్, మదరాసు.
ఏజంట్లు:
సీతారాము జనరల్ స్టోర్సు, బెజవాడ.

## కాన్పూరుసమ్మెతీర్పుగుట

సమ్మెదారులసంఖ్య 7 వే లగుట: పికెటింగు జరుగుచుండుట

కాన్పూరు, అక్టోబరు 26:—

కాన్పూరు ప్రత్తిమిల్లుసమ్మెలో, మరి 3 వేల మంది కార్మికులుచేరుటవలన సమ్మెదారులసంఖ్య 7 వేలైనది. తమలోనే రాత్రిపూట పనిచేయవలసినవారు కొందరు పనిలోచేర నుద్యోగించుచుండుటచే వారి నాటంకపరుచుటకు, సమ్మెదారులు పికెటింగు చేయుచున్నారు. (అ. ప్రె.)

కొనండి!!!
సీమలాటరీ టిక్కెటులను కొని లక్ష్మీకటాక్షమును పొందండి.
టిక్కెటుల వెలయు, వివరమును:—
క్రిస్టుమస్ స్పెషల్ డ్రా ఫ్రెంచి టికెటు రూ 6-12-0.
1 కోటిరూపాయలు 13693 మందికి బహుమానముగా పంచిపెట్టబడును.
ప్రపంచములో యీలాటరీ తప్ప పెద్ద లాటరీ ఎచ్చటను లేదని యెరుగుదు. ప్రైజు యేకారణమువల్లను తక్కువచేయబడదు. సీమరశీదులు గ్యారంటీ చేయబడును. రాబోవు విమానశతపాలో పంపబడు ఆఖరు తేది 1-11-37. అధికారము పొందినవారికి వ్రాయండి.
ఇతర లాటరీ టిక్కెట్లపట అడ్రెస్సు పంపుచు వ్రాసి తెలిసికొనుడు.
BROY & CO.,
1, తంబుశెట్టివీధి, మద్రాసు.

సాధన ఔషధాలయ — డక్కా
(సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధశాల)
కంట్రోలింగ్ ఫిజిషియన్, డాక్టర్ జోగేస్ చంద్రఘోష్, ఆయుర్వేద శాస్త్రి, యం. ఏ., యఫ్. సి. యస్, (లండన్)
యం. సి. యస్. (అమెరికా) లోగడ భగల్పూర్ కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసర్.
ప్రపంచమంతటను బ్రాంచీలు యేజన్సీలు కలవు.
మద్రాసు సెంటరు : 17-18 బ్రాడ్వే, మద్రాసు.

మా ప్రత్యేకౌషధములలో రెండు

శుభ్రమైన చ్యవనప్రాశ శేరు (64 తులములు) రు 3/-లు.
ఆయుర్వేద శాస్త్రములో నిది శ్రేష్ఠమైన ఔషధమేకాక మంచి బలప్రవర్ధకాహారము. ఔషధముగా ఉబ్బసము, క్షయ, రొమ్ముపడిశము మొదలైన పిపిరితిత్తుల వ్యాధులను పోగొట్టును. ఆహారముగా, ఏ. బి. సి. డి. విటమినులు కలిగియుండి మానవశరీరములో సాధారణముగా లోపించు పదరు విటమినులను పూర్తిగా నొసంగును.

సుక్రసంజీవక శేరు (64 తులములు) రు 16/- లు.
ఇది ఆయుర్వేద శాస్త్రములోని మారుమూలనుండి కనిపెట్టబడి తయారు చేయబడినది. పుంస్త్వ హీనత, బలక్షీణము, జీవశక్తి తగ్గుట మొదలైన వ్యాధులకు అద్భుతముగా గుణమిచ్చును. ఇంద్రియమును గట్టిపరచును. ఇతర చికిత్సలు యేవియు పనిచేయనప్పటికి, సుక్ర సంజీవక, ఆరోగ్యము, బలము, జీవశక్తినొసంగి జీవితిసౌఖ్యము అనుభవించునట్లుచేయును

ఆర్డరులు, ఉత్తరప్రత్యుత్తరములు వెంటనే అమలు జరుపబడును. సలహాలు క్యాటలాగు ఉచితము.

కీటకముల పాలిటి మృత్యువగు ఫ్లిట్ వాడుము
మీ ఆహారమునకు చీమలుపట్టి చెడగొట్టనీయకుడు!
చౌకరకము నూనెలు వాటిని చంప లేవు.


ఫ్లిట్ కీటకములపాలిటి మృత్యువేరత. దీనిలో పురుగులను చంపు గుణము కలదు. ఫ్లిట్ మరకలు కాదు. మానవులకు జంతువులకు హానికరమైనది కాదు. ఫ్లిట్‌కుబదులు అమ్మబడుచౌక నూనెలు కొనవద్దు. పచ్చని డబ్బా-ఫ్లిట్ సిపాయి-నల్లని బ్యాండు గుర్తుగల ఫ్లిట్ నే వాడుడు. 37 FS-11

మూలవ్యాధి, రక్తసంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘనివారిణి.
ప్రపంచమందలి అన్నివైద్యశాలలలో వాడబడుచున్నది.
HADENSA
హాడెన్సా

నమ్మకమైన కొందరి వైద్యప్రముఖుల అభిప్రాయములు.
1. జర్మన్ డాక్టర్, పోర్టర్టు ఒర్జర్:—11 నుండి రోగులకు మీ హాడెన్సా వాడిగా మంచి గుణమిచ్చినదని నాస్వానుభవము మీద తెలుపుచున్నాను.
2. డాక్టర్ హెచ్. రోజెన్‌బుమ్, సునిక్:—రక్తసంబంధమైన జబ్బులకు మీహాడెన్సా బాగుగా పనిచేసినది. ఇంతి అమోఘముగా గుణమివ్వగల చికిత్స మరియొకటి నాకు కనబడలేదు.
3. డాక్టర్ గుంథల్బ్, పోలండ్:—మీ హాడెన్సా యిప్పటి మందు లన్నిటిలోనికి శ్రేష్ఠమయినది. దాని శీఘ్రగుణమునకు అత్యద్భుత మొందితిని.

నెత్తురుపడుట ఆపును. మూలవ్యాధిని కుదుర్చును.
పెక్కు వైద్యశాలలలో వాడబడుచున్నది. ప్రటనోటను దొరకును.
ఇండియా, బర్మా, సీలోన్, ఏడెన్, ఫ్రెంచి అండ్ పోర్చుగీస్ యిండియాలకు సోల్ యేజంటు.
వి. యం. జాని, పో. బా. 2168, బొంబాయి.

ఇండియాలో ప్రీతికరమైన గడియారములు

నిపుణులచే తయారుచేయబడినవి...14 క్యారటు రోల్డు గోల్డు ప్లేట్...క్రిమెంట్సు కాలర్ గుండీలను ఎంతకాలమైనను వాడవచ్చును. వర్షాకాలములో గూడ కాంతి మాయవు. అనేకరకములు గలవు. యావజ్జీవము పని చేయునట్లు గ్యారంటీ యివ్వబడును.
KREMENTZ
నాణ్యమైన భూషణము
ఎల్లకాలమునకు గ్యారంటీ యివ్వబడును.

## అనంతపుర కళాశాల ప్రాతవిద్యార్థి సంఘము

### ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు ప్రతికూలము

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, అక్టోబరు 25:—

అనంతపురము కళాశాల ప్రాతవిద్యార్థి సంఘము నిన్నటిదినం సాయంకాలమున కళాశాలాభవనమున సమావేశ మయ్యెను. సంఘపు ఉపాధ్యక్షులయిన శ్రీ యన్. కె. వెంకటేశను గౌరవధ్యక్షతి వహించిరి.

ప్రారంభములో కళాశాల ప్రిన్సిపాలును, ప్రాతవిద్యార్థి సంఘమున కధ్యక్షులుగను ఉండిన కీ॥శే॥ టి. వి. కృష్ణస్వామి మొదలియారుగారి మరణమునకు చింతిల్లుచు, వారి యాత్మశాంతికి గాను భగవంతుని ప్రార్థించుచు, సభవారు తమ దుఃఖమును వెలిబుచ్చుచు ఒక తీర్మానమును చేసిరి.

కొంతికాల మునుపిదట ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు రాయలసీమ చేరవలెనా వద్దా? అను సమస్య చర్చింపబడెను. మొదట సభకు ప్రత్యేకాహ్వానమీద వచ్చిన శ్రీయుతులు దామర్ల వేంకటరావు, చిలుకూరు నారాయణ రావుగార్లు పన్యసించిరి. మొదటివారు విశ్వవిద్యాలయపు సమస్య, రాష్ట్రమునకు మొదటి పెట్టు. కాన దాని సంతగా యోచనచేయక, విశాలదృష్టితో చూచుచు, భాషాప్రయుక్తరాష్ట్రము యేర్పడినప్పుడు జనులకు దానివలన కలుగు సౌకర్యములు, మేళ్లు మొదలగువానిని యోచించవలసి యున్నది. మన రాజధానిలో నెన్నియోభాషలు మాటలాడువారున్నారు. కాన ఒకరి సమాచారములింకొకరికి తెలుపుట కష్టము. అట్లుకాక మన కొకరామ్రాయున్న మన కష్టసుఖముల సులభముగా తెలుపగలము. కోస్తాలవారికి రాయలసీమవారికి కలతలున్నవన్న, అవి స్థిరముగా నుండునవి కావు. అన్నదమ్ముల్లా పోట్లాట వంటివి. ఈ సీమవా రాసీమవారితో చేరి, లోపలనుండి కొట్లాడి, తమకు గావలసినవానిని సంపాదించుకొనవలెనే కాని, దూరముగా నున్నదానివలన నేదియు రాదు. విశాలదృష్టితో నీ సమస్యను ఆలోచించిన, తప్పకసీమవారాసీమవారితో చేరవలసినదేయనిరి. శ్రీనారాయణరావుగారు మాటలాడుచు మద్రాసు విశ్వవిద్యాలయములో నున్నచో మన మాటలు వినువారు లేరు. పలుకుబడి లేదు. అట్లుకాక ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరిన మనకు హక్కులనేకములనవచ్చును. అన్ని స్థానములలోను మనవారుండవచ్చు ఇష్టమున్న హాట్లాడనచ్చును. ఆంధ్రవిశ్వ విద్యాలయములో నున్నప్పుడే కళాశాల అగ్రస్థానము వహించియుండెడి. బహుమానము లన్నియు తీసుకొని పోవుచుండినది. ఇప్పుడా పలుకుబడి లేదు. దీనిని చూచియైనను ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరవచ్చును. మన మాతృభాషను దానివలన వృద్ధిచేయ వచ్చును అనిరి.

అధ్యక్షులవారు మాటలాడుచు కమిటి నివేదిక చూచిన, వారు మనకివ్వబోవు కళాశాల లేవియు పనికిరావు. ఒక ఉపాధ్యాయుబోధనాభ్యాసపు కళాశాల మాత్రముండవలసినదే దానికి తోడు బెక్కలాజికలు కళాశాలను పెట్టిన మనకు మేలు కలుగును. పై యుపన్యాసకులు చెప్పినట్లు మనము విశాలదృష్టితో నీ సమస్య నెదుర్కొనవలెను. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణపరము కాన మన విప్పుడు ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరిన బాగుండు ననిరి.

తిర్వాత పి, యస్. ఆచార్యగారు ఈక్రింది తీర్మానము నుపపాదించిరి:—

"ఈ సభవారు రాయలసీమ ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరుటకు తమ అసమ్మతిని తెలుపుచు, ఆంధ్రవిశ్వవిద్యాలయముచే నేర్పాటు చేయబడిన కమిటీ సభ్యుల నివేదిక చక్కగా లేదు. దానిని నిరసించుచున్నారు" ఆచార్యుల వారు తీర్మానము నుపపాదించుచు యిట్లుమాటలాడిరి:—నివేదికలో తక్షణము స్త్రీలకళాశాల ఆనర్సు కళాశాల, సంస్కృత తదితరభాషా కళాశాల, వాచనాలయ మైనను అను నాలుగింటిని స్థాపించవలెనని యున్నది. ఆ దరులో మొదటి రెండును విశ్వవిద్యాలయ కేంద్రస్థానమున నుండవలెనన్నారు. తక్కిన రెండింటి విషయము చెప్పలేదు. ఆ రెండును అంతప్రయోజనము లైనవి కావు. ఆంధ్రవిశ్వవిద్యాలయపు ప్రస్తుత ఆర్థికస్థితి అంత చెప్పుకొనునంత చక్కగాలేదు. వైద్యవిద్యాపట్టముల నిత్తర విశ్వవిద్యాలయమువా రొప్పుకొనలేరు. వారితర కళాశాలల నేమి అభివృద్ధిచేయగలరు. ఇట్టి స్థితిలోనున్నదా విశ్వవిశ్వవిద్యాలయము. దానికేంద్రము మన కెంతో దూరమున్నది. ఆర్థికముగా మనకన్న మనకటకు పోవుటకు చాలకష్టము. అందుచే మదరాసులో చేరియుండడమే మనకు మంచిది. అని నుడివిరి. హనుమంతరావుగారు తీర్మానమును బలపరిచిరి.

శ్రీయుతులు రామనాథ రావు, లోలూరి పద్మనాభదాసుగారు పన్యసించుచు, విశ్వవిద్యాలయములో చేరుటవలన మనకైక్యమునకు సాయపడుననుమాట కల్లయనిరి.

శ్రీయుతులు బ్రహ్మానందులు, యూగంటి గారు తీర్మానము నెదుర్కొనుచు, ఆంధ్రవిశ్వవిద్యాలయములో మనవారు చేరవలెను. అయితే వారికీపూర వ్యవసాయకళాశాలను పెట్టాలజికళాశాలను పెట్టవలెను. అనుమాటమీద చేరవచ్చునని చెప్పిరి.

ఓటుకు పెట్టగా 12మంది ఆంధ్రవిశ్వవిద్యాలయముతో రాయలసీమ చేరమంద దనుతీర్మానమునకును, నిర్గుణ వ్యతిరేకముగను ఓటు ఇచ్చుటచే, అసలు తీర్మానము నెగ్గెను.

సభ అంతటితో ముగిసెను.

## తిరుపతి

(స్వకీయవిలేఖరి)

### తిరుమలకొండ పుష్కరణిలో సంకల్పము చెప్పుటను గురించి పౌరోహితులలో తగాదాలు

తిరుపతి, అక్టోబరు 24:—

తిరుమల కొండలోని శ్రీవారి పుష్కరణిలో (కంటలో) యాత్రీకులు స్నానముచేయుటకు పూర్వము వారివారి కులాచారములననుసరించి సంకల్పములు వగైరాలు చెప్పుకొనిన వెంటనే స్నానముచేయను ప్రారంభించుట ఆచారముగ యుండుచున్నది. తిరుమలకొండలోని క్షేత్రపౌరోహితులను హోదాలో మ-రా-శ్రీ వెంపాటి శ్రీహరిశాస్త్రులు వగైరాలు, చంద్రగిరి డివిజినల్ మేజస్ట్రేటు కోర్టులో పౌరోహితులగు మ-రా-శ్రీ పి. వి. నారాయణస్వామి వగైరాలపై క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 144 వ సెక్షను క్రింద ఒక పిటీషనును 1-10-37 తేదీన దాఖలు చేసిరి. పదరు పిటీషనులో తామే క్షేత్ర పౌరోహితులు మనియు, కవుంటరు మన్యదార్లు క్షేత్ర పౌరోహితులు కారనియు కౌంటరు మన్యదార్లు తిరుమలకొండ పుష్కరణిలో యాత్రీకులకు సంకల్పములు వగైరాలు చెప్పుటవలన కలహము లుజరుగునని తెలుపుకొన్నందున, సబ్ డివిజినల్ మేజస్ట్రేటుగారు 15-10-37 తేదీవరకు కౌంటరు మన్యదార్లపై ఉత్తర్వును 144 వ సెక్షను క్రింద జారీ చేసిరి. కవుంటరు మన్యదార్లు, ఎప్పుపార్టీ ఆర్డరును రద్దు చేయుకోరి వెంటనే మన్యదాఖలుచేసిరి. తిరుమలకొండ మఠంలో యిటీవల రెండురోజులు విచారణ జరిగినది. ఉభయపార్టీలు సాక్షి, సాధకములనుకొని వారివారికి కలిగిన విషయములను బుజువు చేయించిరి. ఉభయపార్టీలవారి రికార్డులను మొదలగువాటిని పరిశీలించి సబ్‌డివిజినల్ మేజస్ట్రేటు మ-రా-శ్రీ యం. వరదరాజులు నాయుడుగారు, గడచిన వారమున చంద్రగిరి మఠంలో, తీర్పు చెప్పిరి. మొదట ప్యాస్ చేసిన, యెప్పుపార్టీ ఆర్డరును భాయపరచిరి. మన్యదార్లు తరపున చిత్తూరు న్యాయవాది మ-రా-శ్రీ టి. యస్. విజయరాఘవాచార్యులు బి. ఏ. బి. యల్. గారును, కవుంటరు మన్యదారుల తరపున తిరుపతిలోని న్యాయవాదియగు మ-రా-శ్రీ సి. కే. శ్రీనివాసాచార్లు బి. ఏ, యల్. టి, గారును హాజరై వాదించిరి.

తిరుమలకొండలోని క్షేత్రపౌరోహితులనబడువారు శ్రీ స్మార్తకక్షకు చేరినవారు తిరుపతిలోని క్షేత్రపౌరోహితు లనబడువారును శ్రీ స్మార్తకక్షకు చేరినవారు ఈ 144 ఆర్డరు అమలునందుండిన కాలములో శ్రీ వైష్ణవకక్షకు (శాఖకు) చెందిన పౌరోహితులను తిరుపతిలోని క్షేత్రపౌరోహితులను, తిరుమలకొండ క్షేత్రపౌరోహితులను తదితర శాఖలకు చేరినవారందరు, నిరాఘాటముగ, తిరుమల కొండలోని శ్రీవారి పుష్కరణిలో సంకల్పములు చెప్పుచుండిరి. కవుంటరు మన్యదార్లు మాత్రం ఆర్డరును లక్ష్యపెట్టిరి. విరోధభావమును చూపకనడచుకొనిరి. కవుంటరు మన్యదార్లు సివిల్ కోర్టులో దావావేయ తలచియున్నారు.

### తిరుపతి దేవస్థానం ఎలక్ట్రికుశాఖకు చేరిన సస్పెండుజేయబడిన సిబ్బందీలు

తిరుపతి దేవస్థానం కమిషనరు మ-రా-శ్రీ. ఎ. రంగనాథ మొదలియారుగారిచే తిరుపతి దేవస్థానం ఎలెక్ట్రిక్ శాఖకు చెందినట్టివారను 17 గురిని సస్పెండు చేయబడిన విషయములను, మద్రాసు గవర్నమెంటు మంత్రులతోటిన్నీ, నాయకులతోటిన్నీ కలసుకొని తమకు కలిగిన అన్యాయమును తెలుపుకొనుటకు సస్పెండు చేయబడినవారు నిన్నటిరోజున మదరాసుకు వెడలిరి. సిబ్బందీల సంఘాధ్యక్షులును, తిరుపతిలోని న్యాయవాదులలో ప్రముఖులగు మ. రా. శ్రీ. కూడిభూపతి వెంకటకృష్ణమాచార్యులు గారున్నూ సస్పెండు చేయబడిన సిబ్బందీల తరపున మంత్రుల ఎదుట వారల కష్ట నిష్ఠూరములను గురించి తెలుపుటకుగాను వారున్నూ, సిబ్బందీలతో నిన్న మద్రాసుకు ప్రయాణమైరి. సస్పెండు చేయబడినవారి స్థానే నియమింపబడిన నూతన సిబ్బందీలు పని చేయుచున్నారు. బలెక్ట్రిక్ దీపములు రెండు రాత్రిళ్లు బాగుగానే మండినవి. దేవస్థానం అధికారులు తలంచిన భయము తీరినది. శ్రీరంగనాథ మొదలియార్ గారు కమిషనరుగా నియమింపబడిన కొన్ని మాసములకు తిరుచానూరులోని శ్రీపద్మావతీతాయార్ల సన్నిధికొలను వద్దకు వెలుగుచుండిన ఎలెక్ట్రిక్ దీపములను బొత్తిగా నిలిపివైచిరి. మొదలియార్ గారు కమిషనరుగ వచ్చిన వెనుక ఎలెక్ట్రిక్ ఇంజనీర్లు ఇద్దరు రజాలో వెడలిపోయిరి. ఆట్టింగుగ నియమింపబడిన మరొకరు పనిలో చేరిన రెండుమాసాలకే వెడలిపోయిరి. ఇప్పటి ఇంజనీరు నూతన సిబ్బందీలు తిరుచానాపల్లి (ట్రిచీ) శేషశాయి బదర్స కంపెనీకి చేరినవారు దేవస్థానము కమిషనరు గారు సిబ్బందీలకు కలిగించిన అన్యాయములను గురించి పోరులు కొనసాగించుచున్నారు. మదరాసుకు వెళ్లిన (సస్పెండు చేయబడిన) సిబ్బందీలు తిరిగి వచ్చిన వెనుక విషయములు ఎట్లు జరుగునో చూడవలసి యున్నది.

---

వార్ధా, విద్యాసమావేశమునకు హాజరైన రాష్ట్రీయమంత్రుల ఛాయాపటము. (ఎడమనుండి కుడివైపుకు) గౌ॥ రవిశంకర్ సుక్ల (సి. పి.) గౌ॥ బి. జి. ఖేర్ (బొంబాయి) గౌ॥ డా॥ సయ్యద్ మహ్మద్ (సం॥ రా॥) గౌ॥ డా॥ సుబ్బరాయన్ (మద్రాసు) గౌ॥ ప్యారిలాలు శర్మ (యు. పి.) గౌ॥ బి. విశ్వనాథదాస్ (ఒరిస్సా) గౌ॥ రామనాథన్ (మద్రాసు)గార్లు.

(C. B.)

బెంగుళూరులో అరెస్టుగావింపబడి విడుదలైన బొంబాయినాయకుడు శ్రీ కే. యఫ్. నారిమన్‌గారు నిన్న మద్రాసుకువచ్చి, తిరిగి రాత్రి కలకత్తాకువెళ్లిరి. వారితో శ్రీ సత్యమూర్తి, గౌ॥ డా॥ యు. రామరావుగార్లుకూడా వెళ్లిరి. స్టేషనునందు పురజనులు నాయకులకు వీడ్కోలొసగిరి.

(I. P. P. S.)

## మహమ్మదీయుల హక్కుల రక్షణము

### పాట్నాలో జిన్నాగారి ప్రచారము

### కాంగ్రెసును నిందించుట

పాట్నా, అక్టోబరు 16:—

నేటి సాయంకాలము మహమ్మదీయుల మహాసభలో నుపన్యసించుచు కాంగ్రెసు ముస్లిమ్ మంత్రులుగా వ్యవహరించుచున్నవారు దొంగనాణెములవంటివా రనియు, వారిలో మహమ్మదీయులకు నమ్మకము లేదనియు జిన్నాగారు చెప్పిరి. మరియు ఆయన యిట్లు చెప్పెను:—

"హిందువులకంటె యెక్కువగా కూడ మనము స్వాతంత్ర్యమునకై పరితపించుచున్నాము కాని 9 కోట్లమంది మహమ్మదీయుల హక్కులను రక్షింపవలె నని మనము కోరుచున్నాము. స్వేచ్ఛగా నుండునట్లు ఇస్లామీయతను మనకు నేర్పెదనుటకు సందేహము లేదు. కాని హిందువులకు బానిసలుగా నుండు స్వాతంత్ర్యము నది మన కొసంగలేదు"

రాజీకై తాను సర్వదా ప్రయత్నించియుండెను గాని విఫలమవోరగు డయ్యెనని జిన్నాగా రనిరి. బ్రిటిష్ ప్రభుత్వము వారు సాంఘిక నిర్ణయమును గావించిరి. దానిని తా మంగీకరించిరి. ఇప్పుడు హిందూ సభవారును, కాంగ్రెసువారు పైకము దాని స్థానే సరియైన నిర్ణయము లేకుండ దానిని నాశముచేయదలచుచున్నారు. మైనారటీ సమస్యయే లేదని కాంగ్రెసువా రనుచున్నారు. సాంఘికనిర్ణయముకంటె ఉత్తమమైనపరిష్కారము సూచింపబడుచో తాను దానికంగీకరింతునని జిన్నాగా రనిరి. ప్రస్తుత రాజకీయస్థితిగతులలో శాసనసభలందలి ప్రాతినిధ్యము చాల ముఖ్యమని ఆయన చెప్పెను. సాంఘిక నిర్ణయమువలన లభించిన అత్యధిక ప్రాతినిధ్యము 100-కి 51 వంతని ఆయన చెప్పెను. ఇప్పుడు మహమ్మదీయులు లసభ్యంగము కలగుచో ఒడంబడికలు చేసికొనుట యెంతమాత్రమును బలుకాదని ఆయన చెప్పెను.

(అ. ప్రె.)

* * *

### పాట్నా మహమ్మదీయుల ఆహ్వానమునకు ప్రత్యుత్తరము

పాట్నా, అక్టోబరు 26:—

"మనహక్కులు మనకు కావలెను. బానిసలుగా నుండుట మన కిష్టములేదు" అని నేడు ఉదయము పాట్నా మహమ్మదీయులచే సమర్పింపబడిన ఆహ్వాన పత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు మహమ్మదాలీ జిన్నాగారు చెప్పిరి. మరియు ఆయన యిట్లు చెప్పెను:—

"హిందువులకంటె యెక్కువగా కూడ మనము స్వాతంత్ర్యమునకై పరితపించుచున్నాము కాని 9 కోట్లమంది మహమ్మదీయుల హక్కులను రక్షింపవలె నని మనము కోరుచున్నాము. స్వేచ్ఛగా నుండునట్లు ఇస్లామీయతను మనకు నేర్పెదనుటకు సందేహము లేదు. కాని హిందువులకు బానిసలుగా నుండు స్వాతంత్ర్యము నది మన కొసంగలేదు"

రాజీకై తాను సర్వదా ప్రయత్నించియుండెను గాని విఫలమవోరగు డయ్యెనని జిన్నాగా రనిరి. బ్రిటిష్ ప్రభుత్వము వారు సాంఘిక నిర్ణయమును గావించిరి. దానిని తా మంగీకరించిరి. ఇప్పుడు హిందూ సభవారును, కాంగ్రెసువారు పైకము దాని స్థానే సరియైన నిర్ణయము లేకుండ దానిని నాశముచేయదలచుచున్నారు. మైనారటీ సమస్యయే లేదని కాంగ్రెసువా రనుచున్నారు. సాంఘికనిర్ణయముకంటె ఉత్తమమైనపరిష్కారము సూచింపబడుచో తాను దానికంగీకరింతునని జిన్నాగా రనిరి. ప్రస్తుత రాజకీయస్థితిగతులలో శాసనసభలందలి ప్రాతినిధ్యము చాల ముఖ్యమని ఆయన చెప్పెను. సాంఘిక నిర్ణయమువలన లభించిన అత్యధిక ప్రాతినిధ్యము 100-కి 51 వంతని ఆయన చెప్పెను. ఇప్పుడు మహమ్మదీయులు తమ హక్కులకొరకు పోరాడకపోయినచో యెల్లప్పుడు తాము యితరులకు లొంగియుండవలసినవా రగుదురు. మైనారటీల హక్కులను రక్షింతురని హిందువులు వాగ్దానము చేసినను ఆ వాగ్దానములను అమలు చేతురా యనునది విచారణీయ మనియు, మహమ్మదీయులు బలీయమగు సంస్థలో చేరి, ఐకమత్యముగా నున్నగాని అట్లు జరగ దనియు, మహమ్మదీయుల నందరిని ఏకము చేయుటకు తీవ్రవాదు ప్రయత్నించుచుండిరనియు ఆయన చెప్పెను 'సందేశాతరంగీతము పాడియు, హిందీ జాతీయభావము చేయ బ్రయత్నించియు కాంగ్రెసుమంత్రివర్గములు మహమ్మదీయుల భావములకు ప్రతికూలముగా చేయుచుండిరని ఆయన చెప్పెను. బీదలస్థితి బాగుపరచుటకు బెంగాల్ మంత్రివర్గమువారు కృషి చేయుచుండిరని ఆయన చెప్పెను.

### విద్యార్థుల ఆహ్వానమునకు ప్రత్యుత్తరము

విద్యార్థుల ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు తమకును కాంగ్రెసుకును భేదమేమనగా, తాను లీగుపక్షమున చెప్పినదానిని అమలు చేయుట తన యుద్దేశమై యుండగా కాంగ్రెసుకు అట్టి ఉద్దేశ్యము లేదని ఆయన చెప్పెను. కాంగ్రెసులో చేరియున్నవారు పొరపాటులు చేయుచున్నను వారియందే కాంగ్రెసుకు నమ్మక మండెనని జిన్నాగారు చెప్పిరి. ఈ రాజకీయ చదరంగపు ఎత్తులను బయటబడుటకుగాను సభాసదులు చాల ఓర్పును, చాతుర్యమును ప్రదర్శింపవలె నని ఆయన చెప్పెను.

(అ. ప్రె.)

---

కరాచి, అక్టోబరు 25:—

సెంటుజాన్ అంబులెన్సు ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ ఇ. డబ్లియు. సి. బ్రాడ్‌ఫీల్డు గారు ఉద్యోగపు పదవిమీద ఇచటకు గడచిన రాత్రి వచ్చిరి. (అ. ప్రె. స్పె.)

## బిజ్నోర్ బై ఎలక్షను

### ఇరుపక్షములవారి తీవ్రప్రచారము

### 144 సెక్షను క్రింద ఉత్తరవు

బిజ్నోర్, అక్టోబరు 26.—

రేపు పోలింగు స్టేషనులకు 200 గజములలోగా లాఠీలు, బల్లెములు మున్నగు ఆయుధములు పట్టుకొని ఊరేగింపులు చేయరాదనియు, సభలు చేయరాదనియు జిల్లా మేజిస్ట్రేటుక్రిమినల్ ప్రొసీజరుకోడ్డు 144 సెక్షను ననుసరించి ఉత్తరువు గావించెను.

రేపు బిజ్నోరులో జరుగు బై ఎలెక్షను భారతదేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించియున్నది. మొదటి ముస్లిమ్‌లీగుపక్షమున పోటీ లేకుండ నెన్నుకొనబడి, తరువాత సంయుక్తరాష్ట్రీయ కాంగ్రెస్ మంత్రివర్గమునందు రాకపోకల శాఖా మంత్రిపని నంగీకరించిన గౌ. హఫీజ్ మహమదు ఇబ్రహీంగారు లీగువారి పదవులు నంగీకరించి మంత్రిపదవికి రాజీనామానిచ్చి తిరిగి కాంగ్రెసుపక్షమున శాసనసభికు పోటీచేయుచున్నారు. లీగుపక్షమున అబ్దుల్ సమీగారు పోటీచేయుచున్నారు. కాంగ్రెసువారును లీగువారును బలాబలములు చూచుకొనుచున్నారు. ఎన్నికలపయింత ప్రాముఖ్య మెప్పుడును కలిగియుండలేదు. బిజ్నోరులో పండిత జవహర్‌లాల్ నెహ్రూ, మహమ్మదాలీ, జిన్నాలున్నను వారు చాలమంది ప్రచారము చేయుచున్నారు. ఇంతి తీవ్రప్రచారము మిదివరకు భారతదేశమున సంభవించుటను జరిగి యుండలేదు. నిన్న ఖాన్ అబ్దుల్ గఫూరుఖానుగారు నియోజకవర్గమునందు నిన్న పర్యటనము గావించి కలకత్తాకు వెళ్లుటలో పుంగా వాలను మహాపథిలయందు మాట్లాడినారు. డా॥ సయ్యద్ మహమ్మదు, అతుల్లా షా, బుఖారీ, అసఫాతి, హబిబుర్ రహీమ్, లూఢియానాయందున్నవారుగూడ వచ్చి ఉపన్యసించుచున్నారు.

డా॥ సయ్యదుమహమ్మదుగారు పెద్దచెట్టుక్రింద నిలుచుండి నగరమధ్యమున మహమ్మదీయులనుద్బోధించుచు నిట్లుచెప్పెను:—

దేశస్వాతంత్ర్యపోరాటమున మహమ్మదీయులు పాల్గొనలేదను అపవాదు రాకుండుటకై మహమ్మదీయులు కాంగ్రెసులోనున్నారు. ఇందువలన వారు కాంగ్రెసును ముఖస్తుతి చేయుటలేదు. ముఖస్తుతిచేయదలచుచో వారు బ్రిటిష్ ప్రభుత్వమునే ముఖస్తుతిచేసి యింకకొన్ని సౌకర్యములు పొందియుండవచ్చును కాంగ్రెస్ మంత్రులు మహమ్మదీయులకు వ్యతిరేకముగా నేమియు చేసియుండలేదు. హిందుమహమ్మదీయుల అభివృద్ధికొని వారు సమానముగా పాటుపడుచున్నారు. ముస్లిములుగాని, తాత్కాలికమంత్రులుగాని మహమ్మదీయులకేమి చేసిరి?

### లీగుపై ఖరిపట్ల అసమ్మతి

ముస్లిమ్‌లీగు పాలసీని ఖండించుచు ఆయన యిట్లు చెప్పెను:—

ఇదివర కెప్పుడైనను లీగు మన్యాపానిషేధము కావలెనని కోరియుండెనా? ఇది మహమ్మదీయ మంత్రుల ప్రథమ కర్తవ్యము కాదా? మహమ్మదీయుల హృదయముల కత్యంతప్రియమైన పనిని కాంగ్రెసువారు చేపట్టియుండలేదా?

### పాలస్తీనావ్యవహారము

మరియు సయ్యదుమహమ్మదుగారిట్లుచెప్పిరి:—

"పాలస్తీనాసమస్య మహమ్మదీయులకు చాల ఆందోళన కలిగించుచున్నది. ఇదివరకు కిలాఫతు ఉద్యమమునందు ఆందోళన చేసినట్లు యిప్పుడు గూడ జిన్నాగారు ఆందోళన ప్రారంభింపనిండు. అప్పుడు మనమందరము మంత్రిపదవులను వీడి ఆయననాయకత్వమునక్రింద పనిచేసెదము. జిన్నాగారి నిష్కాపట్యమప్పుడు బుజువు కాగలదు. ఇందువిషయమై జిన్నాగారికంటె కాంగ్రెసువారే నిష్కపటముగా పనిచేయుచున్నారు". (అ. ప్రె. స్పె)

## సింహళమునకు కూలీలను పంపుసమస్య

### సింహళప్రభుత్వప్రత్యుత్తరము

కొలంబో, అక్టోబరు 26:—

భారతదేశపుపనివారిని సింహళమునకు పంపువిషయమై ఇండియాప్రభుత్వమువారు వ్రాసియుండిన ఉత్తరమునకు సింహళప్రభుత్వమువారు ప్రత్యుత్తర మొసంగియున్నారు.

సింహళమధ్యభాగమునను, పల్లపుదేశమునందలి ఎస్టేట్లలోను కూలిని యథాపూర్వముగా నొసంగవలెనను నూతనపు ప్రత్యుత్తర మొసంగుటవలన జీవితవ్యయములు మారినందువలన కూలిని తగ్గించుటయను ఆలోచింపవలెనని 'బేజస్ బోర్డు' వారు కోరబడుదురని చెప్పుచున్నారు.

గ్రామకమిటీలయందలి ఎన్నికాధికారము విషయమై ప్రస్తావించుచు ఈవిషయము స్టేటుకౌన్సిలు స్థాయిసంఘమువారిచే విచారింపబడుచున్నదనియు స్థాయిసంఘముచేయు సిఫారసును స్టేటుకౌన్సిలువారు విచారించి నిర్ణయములు గావింతురనియు ప్రత్యుత్తరములో కలదు ఈ విషయము కడుజాగ్రత్తగా విచారింపబడునని తెలుపబడుచున్నది. ఈస్థితిగతులలో, రిక్రూటింగుపై సెన్సులను ఇండియాఏజంటు స్థిరపరుపవలెనని భారతప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేయవలెనని కోరబడుచున్నది. (అ. ప్రె. స్పె.)

Printed & Published by K. Nageswara Rao At Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty, Street Madras. Editor K. NAGESWARA RAO